


# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు


## మిషన్ కర్మయోగిపై ప్రాంతీయ సదస్సు


29, 30 తేదీల్లో దక్షిణాది రాష్ట్రాల రెండు రోజుల వర్క్‌షాప్

సదస్సుకు హాజరుకానున్న కేంద్రమంత్రి జితేంద్ర సింగ్

29న సదస్సును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు

- వివరాలు 2లో..

# 'ఉత్తరాంధ్ర' పరిస్థితిపై సీఎం సమీక్ష



- వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం
- రిజర్వాయర్లను నింపడం... వనరులకు నీళ్లు మళ్లించడంపై దృష్టి
- రిజర్వాయర్లలో పెరిగిన నీటి మట్టాలు.. కొత్త బ్యారేజీలపై దిశానిర్దేశం
- సీఎం చంద్రబాబు నాయుడు ఆదేశాలు

2



## ఉమ్మడి ఈసీ ప్రకటన విశ్వసనీయతను స్పష్టం చేసింది

- ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు నాయుడు ట్వీట్
- 'సర్'పై ఏకగ్రీవ ప్రకటన అపోహలకు ముగింపేనని వ్యాఖ్య

అమరావతి (చైతన్య రథం): ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్, ఎన్నికల కమిషనర్లు ఎస్ఎస్ సంధూ, వివేక్ జోషి కలిసి ఏకగ్రీవంగా ఇచ్చిన వివరణ మన రాజ్యాంగ సంస్థల సమగ్రతను, విశ్వసనీయతను మరోసారి స్పష్టం చేసిందని సీఎం చంద్రబాబు వ్యాఖ్యానించారు. ఈమేరకు ఎక్స్ వేదికపై ట్వీట్ చేస్తూ.. "ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ అంశంపై నెలకొన్న అపోహలకు తెరదించింది. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణకు సంబంధించిన నిర్ణయాలు సమష్టిగా, సంస్థాగత విధివిధానాలను కచ్చితంగా పాటిస్తూ తీసుకుంటారు. స్వల్పకాలిక రాజకీయ ప్రయోజనాల కోసం భారత ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియలపై ఉన్న విశ్వాసాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు దురదృష్టకరం. ఎన్నికల ఫలితాలు ప్రజల తీర్పును ప్రతిబింబిస్తాయి. బలమైన ప్రజాస్వామ్యంలో గెలుపును, ఓటమిని సమానంగా, హుందాతనంతో స్వీకరించడం కూడా నాయకత్వ లక్షణమే. మన రాజ్యాంగ సంస్థలను గౌరవించడం అత్యంత ముఖ్యం. భారత ప్రజాస్వామ్య ప్రక్రియపై ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టడం పార్టీలకు అతీతంగా నాయకులందరి ఉమ్మడి బాధ్యత" అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.



విశాఖలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం'లో శాశ్వత పట్టాలు అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

## విజయవాడలో 24,057 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు

- సెప్టెంబర్ 30న పేదలకు 'పట్టా'భిషేకం కార్యక్రమం
- సీఎం చంద్రబాబు చేతులమీదుగా పంపిణీ
- రూ.9,800 కోట్ల విలువైన భూమి క్రమబద్ధీకరణ
- ప్రతి కుటుంబానికి రూ.40-45 లక్షల విలువైన ఆస్తులు

3

ఏఐ ఆధారిత జీఎస్టీ అమలులో

## ఏపీ మోడల్ అద్భుతం

- మేం కూడా యథాతథంగా మా రాష్ట్రంలో అమలు చేస్తాం
- ఆసక్తి ప్రదర్శించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం
- ఏపీ వాణిజ్య పన్నుల శాఖను ప్రశంసలు
- ఛత్తీస్‌గఢ్‌కు సాంకేతిక సహకారం అందించాలని విజ్ఞప్తి

4




రాయలసీమకు ఉద్యాన సిరులు..

## రైతన్నకు ఆదాయ భరోసా



- రూ.లక్ష కోట్ల సమగ్ర పెట్టుబడుల ప్రణాళికతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'
- 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు.. 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం లక్ష్యం
- వచ్చే 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా ఐహెచ్‌డీపీ ప్రారంభం
- అక్టోబర్ 5 వరకు విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమాలు
- స్వయంగా పర్యవేక్షించి ప్రజలను భాగస్వాములను చేయాలి
- కలెక్టర్లకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం

5

## విధ్వంసమే వైసీపీ లక్ష్యం



- గురువులపై గొడ్డలిపార్టీ గూండాల దాడి దారుణం
- డీఎస్సీపై రోజుకో ఆరోపణతో దుష్ప్రచారం
- ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని భ్రమింపజేసే ఎత్తుగడ
- రాజకీయ ముసుగులో రౌడీయిజాన్ని ఉపేక్షించేది లేదు
- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి

6

నేడు రాజమహేంద్రిలో ప్రపంచ

## పర్యాటక దినోత్సవ వేడుకలు

- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ నిర్వహణ
- ఏఐ టెక్నాలజీతో ఏపీ టూరిజంలో కొత్త శకం
- 2027 గోదావరి పుష్కరాలే లక్ష్యంగా 'ది గోదావరి కాల్స్' ప్రచారం
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, క్రియేటర్లతో.. ఏపీ టూరిజంపై ప్రత్యేక ప్రచారం
- పారిశ్రామిక హోదాతో పర్యాటక రంగానికి మరింత ఊతం
- రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

7



## ఏవియేషన్ హబ్‌గా ఏపీ

- కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటన
- కర్నూలులో ఫ్లైయింగ్ ట్రైనింగ్ సెంటర్ ప్రారంభం

8



## పారదర్శకంగా ఎక్సైజ్ పాలసీ

- పెండింగులో ఉన్న షాపులకు అక్టోబర్ 5 లాటరీ
- బెల్టు షాపులు, ఎమ్మార్పీ ఉల్లంఘనలకు ఆస్కారం లేకుండా చర్యలు
- ఉత్తరాంధ్ర మూడు జిల్లాల ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర


8



# ‘ఉత్తరాంధ్ర’ పరిస్థితిపై సీఎం సమీక్ష

- **వేటకు వెళ్లలేని మత్స్యకార కుటుంబాలకు 50 కేజీల బియ్యం**
- **రిజర్వాయర్లను నింపడం... వనరులకు నీళ్లు మళ్లించడంపై దృష్టి**
- **రిజర్వాయర్లలో పెరిగిన నీటి మట్టాలు.. కొత్త బ్యారేజీలపై దిశానిర్దేశం**
- **ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు**

అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు, ముఖ్యంగా ఉత్తరాంధ్రలో నదులు, రిజర్వాయర్లలో పెరిగిన ప్రవాహాలు, ముంపు పరిస్థితులపై శనివారం ముఖ్యమంత్రి చంద్రబాబు టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల్లో నివాస ప్రాంతాలు జలమయం కావడం, పంటలు ముంపునకు గురైన పరిస్థితి, తీసుకుంటున్న సహాయక, పునరావాస చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత ఐదు రోజులుగా సముద్రంలోకి వేటకు వెళ్లలేక ఇబ్బందులు పడుతున్న మత్స్యకార కుటుంబాలకు ఉచితంగా 50 కేజీల బియ్యం అందించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ముంపు ప్రాంతాల్లో ప్రజలకు సహాయాన్ని అందించేందుకు అన్ని రకాలుగా సిద్ధంగా ఉండాలని, పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. కృష్ణా పరివాహక ప్రాంతంలో ఎగువనున్న రాష్ట్రాల నుంచి ప్రస్తుతం పెద్దగా ప్రవాహాలు లేవని, స్థానికంగా వస్తున్న వరద నీటి కారణంగానే ప్రకాశం బ్యారేజీ వద్ద నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్థానికంగా వచ్చే వరద నీటిని పూర్తి స్థాయిలో నిల్వ చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. అలాగే పులిచింతల-ప్రకాశం బ్యారేజీ మధ్యన ఓ కొత్త బ్యారేజీ నిర్మాణం అవసరం ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు అభిప్రాయపడ్డారు. దీంతోపాటు ప్రకాశం బ్యారేజీ దిగువన కూడా ఇంకో బ్యారేజీ నిర్మించాల్సిన అవసరాన్ని గతంలోనే ఆలోచన చేసిన విషయాన్ని సీఎం గుర్తు చేసుకున్నారు. ఈ రెండు బ్యారేజీల నిర్మాణానికి గతంలో రూపొందించిన ప్రతిపాదనలను ముందుకు తీసుకెళ్లాలని అధికారులను ఆదేశించారు. రెండు ప్రాజెక్టుల నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు.





హిరమండలం లిఫ్ట్ ప్రాజెక్టుకు విద్యుత్ సౌకర్యం కల్పించే ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఇరిగేషన్, విద్యుత్ శాఖల ఉన్నతాధికారులు సమన్వయంతో తక్షణమే ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. లిఫ్ట్ పనులను పూర్తి చేసి వంశధార నీటిని హిరమండలం రిజర్వాయర్‌లోకి తరలించేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. వివిధ జిల్లాల్లో రిజర్వాయర్లను నింపేందుకు తీసుకుంటున్న చర్యలను కూడా సీఎం సమీక్షించారు. తాజా వర్షాలతో రాష్ట్రంలో వర్షపాతం లోటు 50 శాతం నుంచి 31 శాతానికి తగ్గిందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కోస్తాంధ్రలో ప్రస్తుతం 19.80 శాతం, రాయలసీమలో 42 శాతం వర్షపాతం లోటు ఉన్నట్టు తెలిపారు. రాష్ట్రంలో ప్రస్తుతం వర్షాలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయని, అయితే ఉత్తరాంధ్రలో ఎగువ ప్రాంతాల నుంచి నదుల్లోకి నీటి ప్రవాహాలు కొనసాగుతున్నాయని అధికారులు వివరించారు. పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ ముంపు ప్రాంతాల్లో సహాయక చర్యలను కొనసాగించాలని సీఎం ఆదేశించారు.

**రిజర్వాయర్లలో నీటి మట్టాలు... బేసిన్ల వారీ ప్రవాహాలపై సీఎం ఆరా**

ఈ సందర్భంగా రాష్ట్రంలోని వివిధ రిజర్వాయర్లలో నీటి మట్టాలు ఎలా ఉన్నాయి..? అలాగే వివిధ నదుల పరీవాహక ప్రాంతాల్లో ప్రవాహాల వివరాలను సీఎం చంద్రబాబు అధికారులను అడిగి తెలుసుకున్నారు. భారీ వర్షాల కారణంగా రాష్ట్రవ్యాప్తంగా 29 రిజర్వాయర్లలో నీటి మట్టాలు పెరిగాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. సెప్టెంబర్ 23వ తేదీన ఆయా రిజర్వాయర్లలో నీటి మట్టాలు 101 టీఎంసీలు ఉండగా... 26వ తేదీ నాటికి 21 టీఎంసీల మేర నీటి మట్టాలు పెరిగాయని ఇరిగేషన్ అధికారులు చెప్పారు. ఉత్తరాంధ్రలోని 11 ప్రాజెక్టుల పరిధిలో సుమారు 5 టీఎంసీల మేర నీటి మట్టాలు పెరిగాయని తెలిపారు. ఇక కాకినాడ, పోలవరం, అల్లూరి సీతారామరాజు, ఏలూరు, పల్నాడు, నెల్లూరు, కర్నూలు, కడప, అనంతపురం జిల్లాల్లోని 18 రిజర్వాయర్ల పరిధిలో సుమారు 16 టీఎంసీల మేర నీటి మట్టాలు పెరిగాయని అధికారులు వెల్లడించారు. పెరిగిన ఈ నీటి మట్టాలను సద్వినియోగం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక వివిధ బేసిన్లలోని ప్రవాహాల విషయానికొస్తే... కృష్ణా, గోదావరి, నాగావళి, వంశధార బేసిన్లలో నీటి ప్రవాహాలు గతంతో పోల్చుకుంటే పెరిగాయని అధికారులు వివరించారు. ఉత్తరాంధ్రలో నదుల ప్రవాహాలు, ముంపు పరిస్థితిని మంత్రి అచ్చెన్నాయుడు, అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ఆయా జిల్లాల్లోని రిజర్వాయర్లలోకి వస్తున్న నీటి ప్రవాహాలు, నిల్వ పరిస్థితిని ఇరిగేషన్ అధికారులు వివరించారు. వంశధార పరివాహక ప్రాంతంలో గొట్టా బ్యారేజీకి సెప్టెంబర్ 20న 7,214 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 25న 47,100 క్యూసెక్కులకు పెరిగిందని అధికారులు తెలిపారు. నాగావళి పరివాహక ప్రాంతంలోని నారాయణపురం ఆనకట్టకు ఇన్‌ఫ్లో 2,100 నుంచి 49,800 క్యూసెక్కులకు పెరిగిందని, మడ్డువలస ప్రాజెక్టులో గతంలో 918 క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటే.. ప్రస్తుతం 18 వేల క్యూసెక్కుల మేర నీటి ప్రవాహం పెరిగిందని అధికారులు తెలిపారు. దీంతో మడ్డువలస ప్రాజెక్టులో నీటి నిల్వ 1.61 టీఎంసీల నుంచి 2.79 టీఎంసీలకు చేరిందని వివరించారు. తోటపల్లి బ్యారేజీకి కూడా భారీగా ప్రవాహం వచ్చిందని తెలిపారు. ఈ బ్యారేజీ వద్ద గతంలో 2,484 క్యూసెక్కుల నీటి ప్రవాహాలు ఉండగా... ప్రస్తుతం 23,250 క్యూసెక్కుల మేర ప్రవాహం ఉందని అధికారులు వెల్లడించారు. గోదావరి పరివాహక ప్రాంతంలోని రిజర్వాయర్లలోనూ నీటి మట్టాలు పెరిగాయని అధికారులు తెలిపారు. సెప్టెంబర్ 20న 11.67 టీఎంసీలుగా ఉన్న డొంకరాయి రిజర్వాయర్ నిల్వ సెప్టెంబర్ 25వ తేదీ నాటికి 15.78 టీఎంసీలకు చేరిందని, సీలేరు (గుంటవాడ) రిజర్వాయర్‌లో నిల్వ 1.52 నుంచి 3.90 టీఎంసీలకు పెరిగిందని వివరించారు. ధవళేశ్వరం బ్యారేజీ వద్ద భారీగా ప్రవాహాలు నమోదైనట్టు అధికారులు తెలిపారు. ఇక్కడ సెప్టెంబర్ 20వ తేదీన 1.20 లక్షల క్యూసెక్కుల నీటి ప్రవాహం ఉంటే... ఈ నెల 25వ తేదీ నాటికి ఆ ప్రవాహాలు 3.50 లక్షల క్యూసెక్కులకు చేరిందని అధికారులు వెల్లడించారు. సెప్టెంబర్ 20న ప్రకాశం బ్యారేజీకి 8,187 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో ఉండగా, 25న అది 40,521 క్యూసెక్కులకు పెరిగినట్టు తెలిపారు. మున్నేరుకు వచ్చే ప్రవాహం కూడా 3,210 నుంచి 9,000 క్యూసెక్కులకు పెరిగిందని వివరించారు. పెరిగిన ప్రవాహాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని సీఎం సూచించారు. ఓవైపు సహాయక చర్యలపై దృష్టి పెడుతూనే.. మరోవైపు రిజర్వాయర్లకు నీటిని మళ్లించే అంశంపై దృష్టి సారించాలన్నారు. అలాగే చిన్న, మధ్య తరహా నీటి వనరులను కూడా నింపాలని ఆదేశించారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకుని నీటి వినియోగం ఉండాలని.. అలాగే నీటి భద్రతకు అత్యంత ప్రాధాన్యమివ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్ సహా ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులు ఈ టెలీకాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.


# మిషన్ కర్మయోగిపై విజయవాడలో ప్రాంతీయ సదస్సు


- **29, 30 తేదీల్లో దక్షిణాది రాష్ట్రాల రెండు రోజుల వర్క్‌షాప్**
- **సదస్సుకు హాజరుకానున్న కేంద్రమంత్రి జితేంద్ర సింగ్**
- **29న సదస్సును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు**

అమరావతి (చైతన్య రథం): ప్రభుత్వ ఉద్యోగుల్లో సామర్థ్య నిర్మాణం, పరిపాలనా నైపుణ్యాల పెంపు లక్ష్యంగా మిషన్ కర్మయోగిపై దక్షిణాది రాష్ట్రాల ప్రాంతీయ వర్క్‌షాప్ విజయవాడలో జరగనుంది. సాధనా శృంఖల పేరిట 29, 30 తేదీల్లో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కళావేదికలో రెండు రోజులపాటు సదస్సు నిర్వహించనున్నారు. ఆంధ్రప్రదేశ్‌తో పాటు తెలంగాణ, కర్ణాటక, కేరళ, తమిళనాడు, ఒడిశా, పుదుచ్చేరి రాష్ట్రాలకు చెందిన అధికారులు, సంబంధిత భాగస్వాములు ఇందులో పాల్గొననున్నారు. 29న జరిగే ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ముఖ్య అతిథిగా పాల్గొని సదస్సును ప్రారంభిస్తారు. సదస్సుకు కేంద్రమంత్రి జితేంద్ర సింగ్ హాజరుకానున్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఉన్నతాధికారులు, మిషన్ కర్మయోగి ప్రతినిధులు కార్యక్రమంలో ప్రసంగించనున్నారు. మిషన్ కర్మయోగిలో భాగంగా ప్రభుత్వ శిక్షణ సంస్థల కెపాసిటి బిల్డింగ్, ఉద్యోగుల నైపుణ్యం పెంపు అంశాలపై సదస్సులో చర్చించనున్నారు. ఉన్నతి కార్యక్రమం ద్వారా సామర్థ్యాల పెంపు కోసం ఐగాట్, మిషన్ కర్మయోగి వేదిక వినియోగంపై ప్రదర్శన ఇవ్వనున్నారు. మిషన్ కర్మయోగి క్వాలిటీ ఫ్రేమ్‌వర్క్, కర్మయోగి కర్తవ్య కార్యక్రమం కింద వివిధ శిక్షణా సంస్థల పాలనకు సంబంధించిన ముసాయిదా ఫ్రేమ్‌పై సదస్సులో చర్చ జరగనుంది. అంతర్రాష్ట్ర బృందాల కార్యకలాపాలు, ప్రశ్నోత్తరాల ద్వారా వివిధ రాష్ట్రాల అనుభవాలు, ఉత్తమ విధానాలను పంచుకోనున్నారు.

రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలపై ప్రజెంటేషన్లు

ఈనెల 29న ఉదయం 10 గంటలకు కార్యక్రమం ప్రారంభంకానుంది. ఉదయం 10:30 గంటలకు సీఎం చంద్రబాబు ముఖ్యమంత్రి ప్రారంభోపన్యాసం చేయనున్నారు. అనంతరం వివిధ అంశాలపై సాంకేతిక సమావేశాలు జరుగుతాయి. సెప్టెంబర్ 30న నిపుణుల సమావేశం, రాష్ట్రాల ప్రదర్శనలు, బృంద చర్చలతో వర్క్‌షాప్ ముగియనుంది. ప్రభుత్వ శిక్షణ సంస్థలు కేవలం కోర్సులు నిర్వహించే కేంద్రాలుగా కాకుండా, ఆయా శాఖల పనితీరును మెరుగు పరిచే భాగస్వాములుగా ఎదగాలన్నది ఈ వర్క్‌షాప్ ప్రధాన సందేశం. దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులు తమ అనుభవాలను పంచుకునేందుకు, ప్రజలకు అందే సేవల నాణ్యతను పెంచే శిక్షణ పద్ధతులపై కలిసి పనిచేసేందుకు విజయవాడ వేదిక కానుంది. పరిపాలనలో సామర్థ్యాన్ని పెంచడంతో పాటు వివిధ రాష్ట్రాల మధ్య ఉత్తమ విధానాలను పరస్పరం మార్చుకునేందుకు ఈ కార్యశాల కీలకంగా మారనుంది.





# విజయవాడలో 24,057 కుటుంబాలకు ఇళ్ల పట్టాలు

- సెప్టెంబర్ 30న పేదలకు 'పట్టా'భిషేకం కార్యక్రమం
- సీఎం చంద్రబాబు చేతులమీదుగా పంపిణీ
- రూ.9,800 కోట్ల విలువైన భూమి క్రమబద్ధీకరణ
- ప్రతి కుటుంబానికి రూ.40-45 లక్షల విలువైన ఆస్తులు



విశాఖలో నిర్వహించిన 'పేదలకు పట్టాభిషేకం'లో శాశ్వత పట్టాలు అందిస్తున్న సీఎం చంద్రబాబు నాయుడు

అమరావతి (చైతన్య రథం): విజయవాడలో దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న ఇళ్ల పట్టాల సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది. 'పేదలకు పట్టాభిషేకం' కార్యక్రమం కింద, విజయవాడలోని 24,057 కుటుంబాలకు ఇళ్ల స్థలాల క్రమబద్ధీకరణ పట్టాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సెప్టెంబర్ 30న పంపిణీ చేయనున్నారు. దశాబ్దాల క్రితం జారీ చేసిన ఎన్టీఆర్ హయాం నాటి ఇళ్ల పట్టాల లబ్ధిదారులకు ఈ కార్యక్రమం ద్వారా పూర్తిస్థాయి యాజమాన్య హక్కులు లభించనున్నాయి. దీని కింద సుమారు రూ. 9,800 కోట్ల విలువైన భూమిని క్రమబద్ధీకరించనుండగా, ప్రతి లబ్ధిదారు కుటుంబానికి సుమారు రూ. 40-45 లక్షల విలువైన ఆస్తులు దక్కనున్నాయి.

విశాఖపట్నంలో ఇటీవల నిర్వహించిన పట్టాల పంపిణీ కార్యక్రమం భారీ విజయం సాధించిన నేపథ్యంలో, ఇప్పుడు విజయవాడలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. విజయవాడలో ఇళ్ల పట్టాల సమస్య దశాబ్దాలుగా ఒక ప్రధాన ఎన్నికల అంశంగా కొనసాగుతూ వస్తోంది. దీనికి ఈ కార్యక్రమం ద్వారా శాశ్వత పరిష్కారం లభించనుంది. దశాబ్దాల క్రితం జారీ చేసిన ఎన్టీఆర్ కాలంనాటి ఇళ్ల పట్టాల పరిధిలోకి వచ్చే భూమిపై నిర్మించిన ఇళ్లను ప్రభుత్వం క్రమబద్ధీకరించి, లబ్ధిదారులకు పూర్తి న్యాయపరమైన హక్కులు కల్పించనుంది. ఇటీవల విశాఖపట్నంలో 28,445 కుటుంబాలకు రూ. 8,874 కోట్ల విలువైన భూమిపై పూర్తి హక్కులు కల్పిస్తూ క్రమబద్ధీకరణ పట్టాలను ముఖ్యమంత్రి పంపిణీ చేసిన సంగతి తెలిసిందే. ఇప్పుడు విజయవాడలో సంకీర్ణ ప్రభుత్వం 24,057 కుటుంబాలకు సుమారు రూ. 9,800 కోట్ల విలువైన భూమిపై క్రమబద్ధీకరణ పట్టాలను అందించనుంది.

ఈ క్రమబద్ధీకరణ మొత్తం 617 ఎకరాల (29.86 లక్షల చదరపు గజాలకు సమానం) భూమిని కవర్ చేయనుండగా, లబ్ధిదారులకు సంపూర్ణ యాజమాన్య హక్కులు లభించనున్నాయి. ఈ భూమి మార్కెట్ విలువ సుమారు రూ. 24,297 కోట్లుగా అంచనా వేశారు. ఈ పట్టాలు ఎన్టీఆర్, కృష్ణా జిల్లాల్లోని ఎనిమిది అసెంబ్లీ నియోజకవర్గాలు, 15 మండలాల్లోని కుటుంబాలకు లబ్ధి చేకూర్చనున్నాయి. విజయవాడ తూర్పు, విజయవాడ పశ్చిమ, విజయవాడ సెంట్రల్, గన్నవరం, జగ్గయ్యపేట, మైలవరం, నందిగామ, తిరువూరు నియోజకవర్గాల లబ్ధిదారులు ఇందులో ఉన్నారు. విజయవాడ నగరంలోని మూడు నియోజకవర్గాల పరిధిలో కొండ ప్రాంతాల్లో నిర్మించిన ఇళ్లలో నివసిస్తున్న గణనీయ సంఖ్యలో లబ్ధిదారులున్నారు. ఈ ఆస్తుల క్రమబద్ధీకరణ, ఆ నివాసితులకు తమ ఇళ్లపై శాశ్వత భద్రతను, భవిష్యత్తుపై మరింత నమ్మకాన్ని అందించనుంది. చట్టబద్ధమైన యాజమాన్యం తమ ఇళ్లు, ఆస్తులకు శాశ్వత రక్షణ కల్పిస్తుందని పేర్కొంటూ, కొండ ప్రాంత నివాసితులు దశాబ్దాలుగా క్రమబద్ధీకరణను డిమాండ్ చేస్తూ వస్తున్నారు. ఈ అంశాన్ని ఇటీవల జరిగిన జిల్లాస్థాయి సమావేశంలో ఎన్టీఆర్ జిల్లా ప్రజాప్రతినిధులు ప్రత్యేకంగా లేవనెత్తగా, అనంతరం ప్రభుత్వం క్రమబద్ధీకరణ ప్రక్రియను ముందుకు తీసుకెళ్లింది.

లబ్ధిదారుల్లో 12,093 బీసీ కుటుంబాలు, 6,130 ఓసీ కుటుంబాలు, 4,546 ఎస్సీ కుటుంబాలు, 955 ముస్లిం బీసీ కుటుంబాలు, 333 ఎస్టీ కుటుంబాలున్నాయి. నియోజకవర్గాలవారీగా చూస్తే, విజయవాడ తూర్పులో 7,990 మంది, విజయవాడ పశ్చిమలో 7,465 మంది, విజయవాడ సెంట్రల్‌లో 5,815 మంది, గన్నవరంలో 602 మంది, జగ్గయ్యపేటలో 1,135 మంది, మైలవరంలో 981మంది, నందిగామలో 54 మంది, తిరువూరులో 15మంది లబ్ధిదారులున్నారు.

# స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం

- కూటమి పార్టీలు సమన్వయంతో పనిచేయాలి
- చేసిన అభివృద్ధిని ప్రతి గడపకు తెలియజెప్పాలి
- గొడ్డలిపార్టీ కుట్రలను జనం నమ్మబోరు
- అనకాపల్లి జిల్లా కూటమి నేతలతో సమీక్షలో మంత్రి కొల్లు



అనకాపల్లి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కూటమి పార్టీలు కలిసికట్టుగా పనిచేయాలని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పిలుపు ఇచ్చారు. అనకాపల్లిలో శనివారం జిల్లా స్థానిక ఎన్నికల సమన్వయ కమిటీ సమావేశంలో పాల్గొన్న జిల్లా ఇన్‌చార్జి మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ స్థానిక ఎన్నికల్లో గెలిచేవారికే సీట్లు ఇస్తామన్నారు. మూడు పార్టీలు కలిసి అభ్యర్థుల్ని ఎంపిక చేస్తాం. మూడు పార్టీలు కలిసి ఐకమత్యంగా ముందుకు వెళ్తేనే గెలుపు సాధ్యం. గెలుపు ధ్యేయంగా ప్రతి పార్టీ కృషి చేయాలి. అభ్యర్థుల ఎంపిక బాధ్యతలు పార్టీ అధిష్టానాలు నిర్ణయిస్తాయన్నారు.

**అభివృద్ధిని తెలియజెప్పాలి**

రాష్ట్ర వ్యాప్తంగా పట్టణాల్లో మౌలిక వసతుల కల్పనలకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తోంది. జిల్లాలో చేసిన అభివృద్ధిని ప్రతి గడపకు చేరవేయాలి. రాష్ట్రానికి వచ్చిన పెట్టుబడుల్లో అధిక శాతం అనకాపల్లి జిల్లాలోనే ఉన్నాయి. అర్సెలార్ మిట్టల్ స్టీల్ వంటి భారీ ప్రాజెక్ట్ వస్తోంది. పోలవరం ఎడమ కాలువ జలాలు అనకాపల్లికి చేరాయి. చోడవరం షుగర్స్, ఏటికొప్పక, తాండవ షుగర్స్ అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం బడ్జెట్ కేటాయించడం అభినందనీయం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కృషితో కేంద్ర ప్రభుత్వ సాస్కినిధులు తీసుకొచ్చి గ్రామాల్లో మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నాం. స్థానిక ఎన్నికల్లో జిల్లాలోని అన్ని చోట్లా గెలిచేలా కూటమి నాయకులు బాధ్యత తీసుకోవాలని మంత్రి పేర్కొన్నారు.

**ప్రజల దృష్టి మళ్లించేందుకే..**

గొడ్డలి పార్టీ అరాచకానికి విజయవాడ శాప్ కార్యాలయం వద్ద ఉపాధ్యాయులపై జరిగిన దాడి నిదర్శనం. జగన్ ఐదేళ్ల పాలనలో ఒక్క టీచర్ పోస్టు భర్తీ చేయలేదు.. కూటమి హామీ మేరకు 16 వేల పోస్టులు భర్తీ చేశాం. దీనిని ఓర్వలేని గొడ్డలిపార్టీ నాయకులు రౌడీలతో దాడులు చేయిస్తూ.. గూండాలతో ఉపాధ్యాయుల్ని వేధిస్తున్నారు. మెగా డీఎస్సీపై 350కి పైగా కేసులు వేసినా అన్నీ పరిష్కరించి ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశాం. ఐదేళ్ల పాలనలో వైసీపీ అరాచకాలు.. లిక్కర్ స్కాం, బాబాయి మర్డర్ కేసు సహా అన్నింటి నుండి డైవర్ట్ చేయడానికే డీఎస్సీపై రాద్ధాంతం. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులు అడ్డుకోవడం లక్ష్యంగా కుట్రలు చేస్తున్నారు. రాష్ట్రంలో అశాంతి రేకెత్తించి.. యువతను నిర్వీర్యం చేసేలా గొడ్డలి పార్టీ వ్యవహరిస్తోంది. వైసీపీ ఉద్యమాల్లో యువత లేరు... గొడ్డలి పార్టీ గంజాయి బ్యాచ్ మాత్రమే ఉన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి యువతకు అభివృద్ధి, ఉపాధి కల్పించే లక్ష్యంతో పని చేస్తుంటే జగన్ రెడ్డి కుట్రలు సిగ్గు చేటు. రాష్ట్రంలో అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేసేలా కూటమి పనిచేస్తోంది. జగన్ రెడ్డి ఎన్ని కుట్రలు చేసినా.. ప్రజలు మోసబోబోరని మంత్రి రవీంద్ర స్పష్టం చేశారు.

చైతన్యరథం

## ఏఐ ఆధారిత జీఎస్టీ అమలులో

# ఏపీ మోడల్ అద్భుతం

- మేం కూడా యథాతథంగా మా రాష్ట్రంలో అమలు చేస్తం
- ఆసక్తి ప్రదర్శించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం
- ఏపీ వాణిజ్య పన్నుల శాఖను ప్రశంసలు
- ఛత్తీస్‌గఢ్‌కు సాంకేతిక సహకారం అందించాలని విజ్ఞప్తి




అమరావతి (చైతన్య రథం): జీఎస్టీ అమలును సమర్థవంతంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ అమలు చేస్తున్న కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఎండ్ టు ఎండ్ ట్యాక్స్ సొల్యూషన్స్ విధానం దేశంలోని పలు రాష్ట్రాలను ఆకట్టుకుంటోంది. ఈ విధానాన్ని తమ రాష్ట్రాల్లోనూ అమలు చేయడానికి ఆయా రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇందులో భాగంగా పలు రాష్ట్రాలకు చెందిన పన్నుల శాఖ ప్రతినిధుల బృందం ఏపీ వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కూడా తమ రాష్ట్రంలో ఏపీ మోడల్‌ను అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తోంది. దీనికోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పన్నుల శాఖకు చెందిన ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖను సందర్శించి ఆ శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ మోడల్‌ను అధ్యయనం చేస్తోంది. ఛత్తీస్‌గఢ్ ఐఆర్ఎస్ ప్రత్యేక కమిషనర్ తరన్నుమ్ వర్మ నేతృత్వంలో జాయింట్ కమిషనర్ నరేంద్ర వర్మ, డిప్యూటీ కమిషనర్లు హేమంత్ సిన్హా, ప్రకాశ్ గుప్తే, అసిస్టెంట్ కమిషనర్ పూర్వ గుప్తే, సిస్టమ్ అనలిస్ట్ రిధిమా శర్మలతో కూడిన ప్రత్యేక బృందం మూడు రోజులపాటు ఏపీలో అధ్యయనం చేసింది. ఈ బృందానికి రాష్ట్ర వాణిజ్యపన్నుల శాఖ చీఫ్ కమిషనర్ బాబు సాదర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ ప్రత్యేకతల గురించి వివరించారు. మూడు రోజులపాటు ఈ బృందం ఐటీ, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లీగల్ ఏఐ, కేస్ మేనేజ్‌మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేతల నిరోధక వ్యవస్థ, ఆదాయ వృద్ధి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సాంకేతికత ఆధారిత క్షేత్రస్థాయి కార్యకలాపాలవంటి అంశాలపై చర్చలు జరపడంతోపాటు వాటిని అధ్యయనం చేశారు.

తొలిరోజు ఐటీ, డీఏసీ విభాగంలో వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఐటీ, డేటా అనలిటిక్స్, ఏఐ కార్యక్రమాలపై ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందానికి అవగాహన కల్పించారు. లీగల్ విభాగం ఆధ్వర్యంలో కేస్ మేనేజ్‌మెంట్, లిటిగేషన్ ట్రాకింగ్, న్యాయపరమైన కేసుల నిర్వహణలో ఏఐ వినియోగంపై సోదాహరణంగా వివరించారు. రెండవ రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేత నిరోధక చర్యలు, ఆదాయ ధోరణులు, ఆదాయ వృద్ధి వ్యూహాలు, సెంట్రల్ రిజిస్ట్రేషన్ యూనిట్ (సీఆర్‌యూ) పనితీరుపై ప్రతినిధి బృందానికి వివరించారు. క్షేత్రస్థాయి పర్యటనలు, వాహనాల తనిఖీల కోసం రూపొందించిన మొబైల్ అప్లికేషన్లను, వాటి పనితీరు గురించి వివరించారు.

ఏపీ వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు ఏ మాట్లాడుతూ, జీఎస్టీ చట్టం అమలులో కృత్రిమ మేధ వినియోగిస్తున్న విధానంపై సమగ్రంగా ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందానికి వివరించారు. చట్టబద్ధమైన పన్నుల నిర్వహణ ప్రక్రియలో ఏఐ, అధునాతన డేటా అనలిటిక్స్‌ను అనుసంధానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాల గురించి వివరించారు. డేటాను సమగ్రంగా విశ్లేషించడం ద్వారా అది క్షేత్రస్థాయిలో అధికారులకు సహకరించడమే కాకుండా నిర్దేశిత లక్ష్యాలు సాధించడానికి, పన్ను ఎగవేతలను నిరోధించడానికి కూడా ఏఐ ఎంతో ఉపయోగపడుతుందని ఆయన వివరించారు. చట్టబద్ధమైన నిర్ణయాలను మాత్రం సంబంధిత అధికారులే తీసుకుంటారని స్పష్టం చేశారు.

**జీఎస్టీ విచారణలో ఎండ్ టు ఎండ్ ఏఐ ఆధారిత పరిష్కారం**

జీఎస్టీ కేసుల విచారణకు సంబంధించి ఏపీ వాణిజ్యపన్నుల శాఖ రూపొందించిన ఎండ్ టు ఎండ్ ఏఐ ఆధారిత పరిష్కారం ఛత్తీస్‌గఢ్ బృందాన్ని ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రమాదకరమైన, క్లిష్టతరమైన పన్ను చెల్లింపుదారులను గుర్తించడానికి రిస్క్ ప్రొఫైలింగ్, కేసుల ఎంపిక, కేసుల కేటాయింపు, డేటాలో వ్యత్యాసాలు, అనుమానాస్పద లావాదేవీల నమూనాలను గుర్తించడం, విచారణ విశ్లేషణతోపాటు జీఎస్టీ చట్టం, నిర్దేశిత విధానాలకు అనుగుణంగా చట్టబద్ధమైన నోటీసులు, సమాచార పత్రాలు, ఉత్తర్వుల ముసాయిదాలను రూపకల్పన చేయడం వరకు సమస్తం ఈ ఏఐ సహకారంతో నిర్వహిస్తున్నామని బాబు ఏ వివరించారు. ఏఐని కేవలం డేటా విశ్లేషణ సాధనంగా కాకుండా, జీఎస్టీ పరిపాలనా ప్రక్రియ మొత్తంలో సమగ్ర నిర్ణయ సహాయక వ్యవస్థగా వినియోగిస్తున్నట్టు ఆయన వివరించారు. పన్ను చెల్లింపుదారుల సమాచారం, రిస్క్ సూచికలు, గుర్తించిన వ్యత్యాసాలు, చట్టబద్ధమైన నిబంధనలను ఒకే వ్యవస్థలో అనుసంధానం చేయడం ద్వారా కేసుల ఎంపిక నుంచి దర్యాప్తు విశ్లేషణ, సంబంధిత దశల్లో అవసరమైన చట్టబద్ధ పత్రాల ముసాయిదాల తయారీ వరకు అధికారులకు ఈ వ్యవస్థ సహాయపడుతుందని, తుది పరిశీలన, ఆమోదం మాత్రం సంబంధిత సమర్థ అధికారి ద్వారానే జరుగుతుందని వివరించారు.

**ఏపీ మోడల్ మేం కూడా అమలు చేస్తాం**


జీఎస్టీ నిర్వహణలో ఏఐని ఎండ్ టు ఎండ్ విధానంగా ఏపీ అమలు చేస్తున్న తీరును, రిస్క్ ఆధారిత కేసుల ఎంపిక, దర్యాప్తు, ముసాయిదాల తయారీ వంటి అంశాలను ఒకే సమగ్ర విధానంలో అనుసంధానం చేసి అమలు చేస్తున్న తీరును ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందం ప్రశంసించింది. పన్నుల నిర్వహణలో ఏఐ వినియోగం వల్ల కలిగే ప్రస్తుత ప్రయోజనాలు, భవిష్యత్తు అవకాశాలపై రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు విస్తృతంగా చర్చించి అభిప్రాయాలను పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వాణిజ్యపన్నుల శాఖ అభివృద్ధి చేసిన ఏఐ ట్యాక్స్ సొల్యూషన్స్‌ను తమ రాష్ట్రంలో యథాతథంగా అమలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందం తెలిపింది. దీనికి కావాల్సిన శిక్షణ, సామర్థ్య నిర్మాణంలో ఏపీ సహకారం కావాలని కోరింది.

## ప్రజా జీవితాల్లో మార్పే అభివృద్ధి

**'పిక్సెల్స్ నుంచి పైప్స్ దాకా' నా ప్రజాజీవితంలో ఒకే లక్ష్యం**

**రైతుల చివరి భూమికీ నీరు అందించడమే ప్రాధాన్యత**

**ముఖ్యమంత్రి చంద్రబాబు ట్వీట్**



అమరావతి (చైతన్య రథం): తన ప్రజా జీవితాన్ని ఒకే ప్రాథమిక విశ్వాసం నడిపించిందని, అభివృద్ధి అంటే చివరకు ప్రజల నిత్యజీవితాలను మెరుగుపరచడమేనని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. సీనియర్ జర్నలిస్టు శేఖర్ గుప్తా నేతృత్వంలోని 'ది ప్రింట్' వెబ్‌సైట్‌లో దీపిక అమిరపు రాసిన కథనాన్ని ప్రస్తావిస్తూ, సీఎం చంద్రబాబు ఒక ట్వీట్ చేశారు. 1990వ దశకంలో తాను సాంకేతిక పర్యావరణ వ్యవస్థను నిర్మించడం, మారుతున్న ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా కొత్త అవకాశాలను సృష్టించడంపై దృష్టి పెట్టినట్టు గుర్తుచేసుకున్నారు. నేడు తన అత్యంత లోతైన ప్రాధాన్యతల్లో ఒకటి మరింత మౌలికమైనదని, దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న చివరి భూమి (టెయిల్–ఎండ్) రైతులకూ నీరు అందించడమేనని స్పష్టం చేశారు. "పిక్సెల్స్ అయినా, పైప్‌లు అయినా, ఉద్దేశం మాత్రం ఒక్కటే –సమస్యలను పరిష్కరించడం, జీవనోపాధిని బలోపేతం చేయడం, ఆంధ్రప్రదేశ్‌లోని ప్రతి కుటుంబానికీ మెరుగైన భవిష్యత్తును నిర్మించడం" అని సీఎం తన ట్వీట్‌లో పేర్కొన్నారు. ఈ ప్రయాణాన్ని బంధించినందుకు శేఖర్ గుప్తా, 'ది ప్రింట్'కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## మహిళా కబడ్డీ జట్టుకు స్వర్ణం

**దేశానికి మూడో స్వర్ణం అందించిన జట్టుకు సీఎం అభినందనలు**

అమరావతి (చైతన్య రథం): ఆసియా క్రీడలు 2026లో భారత మహిళా కబడ్డీ జట్టు అద్భుత విజయాన్ని నమోదు చేసింది. ఫైనల్‌లో ఇరాన్‌పై ఉత్కంఠభరిత విజయం సాధించిన భారత మహిళలు, తమ టైటిల్‌ను నిలబెట్టుకుంటూ దేశానికి ఈ క్రీడల్లో మూడో స్వర్ణ పతకాన్ని అందించారు. ఈ ఘనవిజయంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు హర్షం వ్యక్తం చేస్తూ, జట్టుకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. "ఫైనల్‌లో ఇరాన్‌పై ఉత్కంఠభరిత విజయంతో తమ టైటిల్‌ను నిలబెట్టుకున్న భారత మహిళా కబడ్డీ జట్టుకు హృదయపూర్వక అభినందనలు, ఆసియా క్రీడలు 2026లో దేశానికి ఇది మూడో స్వర్ణ పతకం! నేటి మ్యాచ్‌లో మీరు ప్రదర్శించిన ధైర్యం, జట్టుకృషి, చురుకైన ఆటతీరు నిజంగా ప్రపంచస్థాయిలో నిలిచాయి. ఈ చిరస్మరణీయ విజయంతో యావత్ దేశానికి మీరు అపార గర్వాన్ని తీసుకొచ్చారు! మన అమ్మాయిలు ప్రపంచాన్నే వెనక్కి నెడుతున్నారనడంలో సందేహం లేదు. ఇదే మన కొత్త భారతదేశపు ముఖచిత్రం!" అని సీఎం చంద్రబాబు తన ట్వీట్‌లో పేర్కొన్నారు. జపాన్‌లోని ఐచీ–నగోయా వేదికగా జరుగుతున్న ఈ క్రీడల్లో, పుష్ప రాణా సారథ్యంలోని భారత మహిళా కబడ్డీ జట్టు తమ ఆధిపత్యాన్ని మరోసారి నిరూపించుకుంది. హాంగ్జౌ క్రీడల్లో చైనీస్ తైపీపై స్వర్ణం సాధించిన భారత జట్టు, ఈసారి కూడా అదే జోరును కొనసాగిస్తూ, సంప్రదాయ ప్రత్యర్థి ఇరాన్‌పై ఫైనల్‌లో విజయం సాధించింది. కబడ్డీలో ఆసియాలో భారత్‌కు అత్యంత బలమైన ప్రత్యర్థిగా నిలుస్తున్న ఇరాన్‌ను ఓడించడం ద్వారా, భారత మహిళలు తమ ఆధిపత్యాన్ని మరింత సుస్థిరం చేసుకున్నారు. ఈ విజయంతో ఆసియా క్రీడల్లో కబడ్డీ క్రీడలో భారత్ తన స్వర్ణ పతకాల పరంపరను కొనసాగించింది.



# రాయలసీమకు ఉద్యాన సిరులు..

# రైతన్నకు ఆదాయ భరోసా

- రూ.లక్ష కోట్ల సమగ్ర పెట్టుబడుల ప్రణాళికతో 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్'
- 10 జిల్లాల్లో 201 క్లస్టర్లు.. 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం లక్ష్యం
- వచ్చే 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రి చేతుల మీదుగా ఐహెచ్‌డీపీ ప్రారంభం
- అక్టోబర్ 5 వరకు విస్తృత ప్రజా అవగాహన కార్యక్రమాలు
- స్వయంగా పర్యవేక్షించి ప్రజలను భాగస్వాములను చేయాలి
- కలెక్టర్లకు మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు దిశానిర్దేశం



అమరావతి (చైతన్యరథం): రాయలసీమను ప్రపంచస్థాయి ఉద్యాన కేంద్రంగా తీర్చిదిద్ది, రైతుల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న 'గ్లోబల్ హార్టికల్చర్ హబ్-రైజింగ్ రాయలసీమ' కార్యక్రమాన్ని ప్రజాభాగస్వామ్యంతో విజయవంతం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, ఉద్యానవన శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు సంబంధిత జిల్లా కలెక్టర్లతో శనివారం మంత్రి మాట్లాడారు. ఈ నెల 26 నుంచి అక్టోబర్ 5 వరకు నిర్వహించే ప్రత్యేక ప్రజా అవగాహన కార్యక్రమాలను కలెక్టర్లు స్వయంగా పర్యవేక్షించాలని, రైతులు, మహిళలు, యువత, విద్యార్థులకు ప్రాజెక్టు లక్ష్యాలు, ప్రయోజనాలను వివరించాలని ఆదేశించారు. గాంధీ జయంతి, లాల్ బహదూర్ శాస్త్రి జయంతి సందర్భంగా అక్టోబర్ 2న మదనపల్లెలో ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చేతుల మీదుగా సమగ్ర ఉద్యాన అభివృద్ధి ప్రాజెక్టు (ఐహెచ్‌డీపీ) ప్రారంభం కానుందని మంత్రి తెలిపారు. ప్రధాన కార్యక్రమంతోపాటు 201 క్లస్టర్లలో ఏకకాలంలో మొక్కలు నాటేలా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రతి రైతు సేవా కేంద్రం (ఆర్‌ఎస్‌కే)లో ప్రత్యక్ష ప్రసారం, జిల్లా కేంద్రాల్లో ఎల్‌ఈడీ తెరలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ప్రతి జిల్లా నుంచి ఎంపిక చేసిన ఒక మహిళా రైతు తన జిల్లా ఉద్యాన పంటలతో ప్రత్యేకంగా సిద్ధం చేసిన పండ్ల బుట్టను ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి సమర్పించేలా ఏర్పాట్లు చేయాలన్నారు.

**సీఎం చంద్రబాబు దార్శనికతకు కార్యరూపం**

స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ఉద్యాన రంగాన్ని కీలకంగా మార్చాలన్న ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికతకు ఐహెచ్‌డీపీ కార్యరూపమని మంత్రి అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కర్నూలు, నంద్యాల, అనంతపురం, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ కడప, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరు జిల్లాలతోపాటు ప్రకాశం, మార్కాపురం కలిపి మొత్తం 10 జిల్లాల్లో 201 ఉద్యాన క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు వివరించారు. తక్కువ నీటితో అధిక విలువ కలిగిన పంటల సాగు, అంతర్జాతీయ మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల వైవిధ్యం, సూక్ష్మ సేద్యం విస్తరణ, రైతులకు మెరుగైన ధరలు కల్పించడం ప్రాజెక్టు ప్రధాన లక్ష్యాలని చెప్పారు. నీటి వనరుల నుంచి ఎగుమతుల వరకు అన్ని వ్యవస్థలను ఒకే సమగ్ర ప్రణాళికలో అనుసంధానం చేస్తూ సుమారు రూ.లక్ష కోట్ల పెట్టుబడులను సమీకరించేలా ప్రాజెక్టును రూపొందించినట్లు మంత్రి తెలిపారు. ఇందులో ప్రభుత్వ పెట్టుబడి సుమారు రూ.40,352 కోట్లు కాగా, సాగునీటి రంగానికి రూ.20,884 కోట్లు, ఉద్యాన రంగానికి రూ.14,906 కోట్లు, గ్రామీణ రహదారులకు రూ.4,562 కోట్లు వెచ్చించేలా ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. ప్రాసెసింగ్, శీతల గొలుసు వ్యవస్థలు, ప్యాకేజింగ్, రవాణా, సరకు నిర్వహణ రంగాల్లో మరో రూ.60 వేల కోట్ల ప్రైవేటు పెట్టుబడులను ఆకర్షించాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు వెల్లడించారు. తోటలను మార్కెట్లతో అనుసంధానం చేసి, పంటలకు విలువ జోడించడం ద్వారా రైతులకు మరింత ఆదాయం సమకూర్చాలన్నదే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. అక్టోబర్ 2026 నుంచి జూలై 2029 వరకు మూడు దశల్లో ప్రాజెక్టును అమలు చేసేలా కార్యాచరణ రూపొందించినట్లు మంత్రి అచ్చెన్నాయుడు వివరించారు. 2026-27లో త్వరితగతిన పూర్తయ్యే పనులు, వెలిగొండ మొదటి దశ, నల్లమలసాగర్‌లో నీటి నిల్వతో 72 క్లస్టర్లను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. 2027-28లో ఎత్తిపోతల పథకాలు, కాలువలు, జలాశయాల అనుసంధానం, సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటుతో మొదటి దశ సహా మొత్తం 139 క్లస్టర్లకు అభివృద్ధిని విస్తరించనున్నట్లు తెలిపారు. 2028-29లో మిగిలిన పనులను పూర్తి చేసి, ఎగుమతులకు ప్రాధాన్యమిస్తూ మొత్తం 201 క్లస్టర్లను అభివృద్ధి చేయనున్నట్లు పేర్కొన్నారు.

**9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం**

జూలై 2029 నాటికి సుమారు 9 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టు కల్పించడం, 4.3 లక్షల ఎకరాల ఆయకట్టును స్థిరీకరించడం, 540కి పైగా చిన్న నీటి చెరువులను పునరుద్ధరించడం లక్ష్యాలుగా నిర్దేశించుకున్నట్లు మంత్రి తెలిపారు. అలాగే 6.5 లక్షల హెక్టార్లలో సూక్ష్మ సేద్యం, 5,721 కిలోమీటర్ల పక్కా గ్రామీణ రహదారులను అందుబాటులోకి తీసుకురావాలని నిర్ణయించినట్లు చెప్పారు. ఉద్యాన పంటల విస్తీర్ణాన్ని 8.41 లక్షల హెక్టార్ల నుంచి 2030 నాటికి 14.41 లక్షల హెక్టార్లకు, ఉత్పత్తిని 222 లక్షల టన్నుల నుంచి సుమారు 435 లక్షల టన్నులకు పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రైతు ఉత్పత్తిదారుల సంఘాల ద్వారా చిన్న రైతులను సైతం పెద్ద మార్కెట్లతో అనుసంధానం చేస్తామని పేర్కొన్నారు.

ఈ ప్రాజెక్టుతో సుమారు 9.6 లక్షల మంది రైతులకు ప్రత్యక్ష ప్రయోజనం కలగడంతోపాటు 19.7 లక్షల ప్రత్యక్ష, 29.6 లక్షల పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అంచనా వేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. ఉత్పాదకతను 15-20 శాతం పెంచడం, నాణ్యత మెరుగుదల ద్వారా రైతులకు 20-25 శాతం అదనపు ధర లభించేలా చేయడం, ఏటా 40-45 లక్షల టన్నుల కోత అనంతర నష్టాలను తగ్గించడం ప్రాజెక్టు లక్ష్యాలని వివరించారు. మూడో సంవత్సరం నుంచి ఏటా సుమారు రూ.81 వేల కోట్ల అదనపు ఆర్థిక విలువ సృష్టించేలా ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. ప్రాజెక్టు ప్రయోజనాలు ప్రతి రైతుకు తెలిసేలా ప్రజా అవగాహన కార్యక్రమాలను క్షేత్రస్థాయికి తీసుకెళ్లాలని కలెక్టర్లకు మంత్రి దిశానిర్దేశం చేశారు. ఈ నెల 26 నుంచి 30 వరకు వ్యవసాయ, ఉద్యానవన, ఇంజినీరింగ్ కళాశాలల విద్యార్థులకు 'హార్ట్-టెక్ ఛాలెంజ్ అండ్ క్విజ్' నిర్వహించి, కోత అనంతర నిర్వహణ, శీతల గొలుసు వ్యవస్థలు, ఉత్పత్తి మూలాలను గుర్తించే సాంకేతికత, ఎగుమతులపై వినూత్న ఆలోచనలను ప్రోత్సహించాలన్నారు.

**ప్రతి పథకం చివరి రైతు వరకు చేరాలి**

ఈ నెల 27 నుంచి అక్టోబర్ 1 వరకు మొత్తం 201 క్లస్టర్లలో ప్రచార రథాలు, కళాజాతాలు, బుర్రకథల ద్వారా ప్రాజెక్టు లక్ష్యాలను ప్రజలకు వివరించాలని మంత్రి ఆదేశించారు. 28 నుంచి అక్టోబర్ 1 వరకు పాఠశాలల్లో 'నా జిల్లా-నా పంట', 'పంటను గుర్తించండి', 'ఒక మొక్క భవిష్యత్తు కోసం' కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఎనిమిది నుంచి పదో తరగతి విద్యార్థులకు ఆయా జిల్లాలకు సంబంధించిన పంట మొక్కలను అందించి నాటించాలన్నారు. ఈ నెల 29న అన్ని క్లస్టర్లలో 'తోట పాఠశాల' నిర్వహించి సూక్ష్మ సేద్యం, వ్యవసాయ కుంటలు, కలుపు నియంత్రించే వీడ్ మ్యాట్స్ వంటి ఆధునిక పద్ధతులపై రైతులకు క్షేత్రస్థాయి ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని చెప్పారు. 30న పది జిల్లా కేంద్రాల్లో ట్రాక్టర్ ర్యాలీలు, అక్టోబర్ 1న గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో మహిళా స్వయం సహాయక సంఘాల భాగస్వామ్యంతో పూలు, పండ్లు, కూరగాయలు, విత్తనాల ఇతివృత్తాలతో ముగ్గుల పోటీలు నిర్వహించాలని మంత్రి సూచించారు. అక్టోబర్ 2 ప్రధాన కార్యక్రమంలో రైతులు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొనేలా సమన్వయం చేయాలన్నారు. అక్టోబర్ 3 నుంచి 5 వరకు ప్రారంభోత్సవ విశేషాలు, రైతుల భాగస్వామ్యం, విజయగాథలను డిజిటల్ మాధ్యమాలు, సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృతంగా ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. జిల్లా కలెక్టర్లు ప్రధాన సమన్వయకర్తలుగా వ్యవహరిస్తూ ఉద్యానవన, వ్యవసాయ, పాఠశాల, కళాశాల విద్యాశాఖలు, డీఆర్‌డీఏ, మెప్మా, సమాచార పౌరసంబంధాల శాఖ, ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌ను సమన్వయం చేయాలని మంత్రి స్పష్టం చేశారు. నిర్ణయించిన తేదీల్లో కార్యక్రమాలు పూర్తి చేయడంతోపాటు రైతులకు ప్రాజెక్టుపై స్పష్టమైన అవగాహన కలిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపుతో నీరు, ఉద్యాన పంటలు, రహదారులు, మార్కెటింగ్, ప్రాసెసింగ్, ఎగుమతులను సమగ్రంగా అనుసంధానం చేస్తున్నాం. ప్రభుత్వం వెచ్చించే ప్రతి రూపాయి ఫలితం రైతు ఆదాయంలో కనిపించాలి. ప్రతి పథకం ప్రయోజనం చివరి రైతు వరకు చేరాలి. రాయలసీమను ఉద్యాన సిరులతో అభివృద్ధి చేసి, ప్రపంచానికి ఆదర్శంగా నిలిచే గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం అని మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# హిందువులంటే జగన్‌కు ద్వేషం

- అందుకే వైఎస్సార్ విగ్రహంపై పసుపు రంగు అంటూ రాద్ధాంతం
- పసుపు పడితే టీడీపీ నాయకుడితో కడిగించి రాక్షసానందం
- ప్రకాశం జిల్లాలో జరిగిన ఘటన వారి హిందూ ద్వేషానికి పరాకాష్ట
- పుసుపు రంగు శుభకార్యాలకు ప్రతీక.. వైసీపీ వారికి ఆ రంగు అంటే గిట్టదు
- సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి మండిపాటు



అమరావతి(చైతన్యరథం):హిందువులన్నా, హిందూ సంప్రదాయాలన్నా వైసీపీ నాయకులకు ఎందుకంత కోపమని సీడాప్ చైర్మన్ దీపక్ రెడ్డి ప్రశ్నించారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో దీపక్ రెడ్డి మట్లాడుతూ ప్రకాశం జిల్లా ఉమామహేశ్వర పురంలో వైఎస్సార్ విగ్రహంపై పసుపు పడిందని ఆరోపించి టీడీపీ నాయకుడితో కడిగించి రాక్షసానందం పొందారని మండిపడ్డారు. ఘటనకు సంబంధించి ఏమైనా కారణాలు ఉంటే చట్టం ప్రకారం ముందుకు వెళ్లాలి గానీ.. ఇలా దారికాసి బెదిరించి, కడిగించడం బాధాకరమని పేర్కొన్నారు. ఇది కేవలం టీడీపీ నాయకుడిపై దాడి మాత్రమే కాదని హిందువులపై దాడిగానే చూడాలని తెలిపారు. పసుపు రంగు శుభకార్యాలకు ప్రతీక అని.. వైసీపీ నాయకులకు మాత్రం పసుపు, కుంకుమ రంగులంటే గిట్టదని ధ్వజమెత్తారు. గతంలో వైసీపీ అధికారంలో ఉండగా శ్రీశైలం నుంచి రామతీర్థం వరకు సుమారు 300 దేవాలయాలపై దాడులు చేసి హిందువుల మనోభావాలను దెబ్బతీశారని దుయ్యబట్టారు.

హిందువులంటేనే జగన్‌కు పడదు.. అందుకే ప్రకాశం జిల్లాలో వైఎస్ఆర్ విగ్రహంపై పసుపు రంగు అంటూ ఫేక్ ప్రచారం చేశారు. వైఎస్సార్ విగ్రహంపై పసుపు పడితే టీడీపీ నాయకుడితో కడిగించడం బాధాకారం. టీడీపీ నాయకుడితో విగ్రహం కడిగించి దానిని వీడియో తీసి రాక్షసానందం పొందాలని వైసీపీ నాయకులు చూశారు. ప్రకాశం జిల్లాలో జరిగిన ఈ ఘటనను తీవ్రంగా ఖండిస్తున్నాం. వైసీపీ నాయకుల ఇలాంటి దౌర్జన్యాలను చూసే ప్రజలు 2024 ఎన్నికల్లో తరిమి కొట్టారు. అయినా వారి ప్రవర్తనలో ఎటువంటి మార్పు రాలేదు. భవిష్యత్ లో ఇలానే ఉంటే పార్టీ మనుగడే కష్టంగా ఉంటుందని దీపక్‌రెడ్డి అన్నారు.

**వైసీపీ హయాంలో హిందూ దేవాలయాలపై దాడులు**

వైసీపీ ప్రభుత్వ హయాంలో హిందువుల మనోభావాలను అనేక సార్లు దెబ్బతీశారు. రామతీర్థంలో రాముని శిరస్సు నుంచి అంతర్వేది రథం దగ్ధం వరకు అనేక కుట్రలు జరిగాయి. హిందువులపై వందలాది దాడులు జరిగాయి. శ్రీశైలం నుంచి రామతీర్థం వరకు సుమారు 300 దేవాలయాలపై దాడులు జరిగాయి. అయినా బాధ్యులైన ఒక్కరిపైనా కూడా చర్యలు తీసుకోలేదు. ఆనాడు మంత్రిగా ఉన్న కొడాలి నాని సైతం హిందువుల మనోభావాలను దెబ్బతీసే విధంగా విగ్రహ ధ్వంసాలు గురించి మాట్లాడారు. దీని వెనుక వైసీపీ నాయకుల కుట్ర ఉందని రూఢీగా తెలుస్తోంది. హిందువులంటే వైసీపీ నాయకులకు ఎందుకు అంత చిన్నచూపు. తిరుమల దేవస్థానాన్ని సైతం అపవిత్రం చేశారు. బస్సు టికెట్ల వెనుక వేరే మతాల వాఖ్యాలు రాశారు. వెబ్ సైట్లలో అశ్లీల ఫోటోలు, లింక్ లు పెట్టారు. దేవుడిని సామాన్య భక్తులు నుంచి దూరం చేయాలనే కుట్రతో ధరలు విపరీతంగా పెంచారు. వైవీ సుబ్బారెడ్డి భార్య.. పవిత్ర తిరుమల దేవస్థానంలో శ్రీవారి సన్నిధిలో "జగన్మోహన రక్షక" అంటూ జగన్మోహన్ రెడ్డిని అన్యమత వ్యక్తులు దీవించేలా కీర్తించారు. పరకామణిలో జరిగిన దొంగతనం చిన్నదే అని జగన్ వ్యాఖ్యానించి హిందువుల మనోభావాలు దెబ్బతీశారు. అన్యమతస్థులను ఉద్యోగులుగా నియమించి శ్రీవారి పవిత్ర లడ్డూ ప్రసాదాన్ని సైతం కల్తీ చేశారని దీపక్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు.

# విధ్వంసమే వైసీపీ లక్ష్యం

- గురువులపై గొడ్డలిపార్టీ గూండాల దాడి దారుణం
- డీఎస్సీపై రోజుకో ఆరోపణతో దుష్ప్రచారం
- ఒకే అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని భ్రమింపజేసే ఎత్తుగడ
- రాజకీయ ముసుగులో రౌడీయిజాన్ని ఉపేక్షించేది లేదు
- మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయస్వామి



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో విధ్వంసం సృష్టించేందుకు వైసీపీ ప్రయత్నిస్తోందని సాంఘిక సంక్షేమశాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి ధ్వజమెత్తారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం మీడియాతో మంత్రి డా.స్వామి మాట్లాడుతూ యువతకు ఉద్యోగాలు ఇవ్వడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమైతే.. రాజకీయంగా అడ్డంకులు సృష్టించడమే వైసీపీ లక్ష్యంగా కనిపిస్తోందని విమర్శించారు. గురువులను గౌరవించాల్సిన సమాజంలో వారిపైను దాడులకు పాల్పడటం దురదృష్టకరమని దుయ్యబట్టారు. టీచర్లపై, ప్రభుత్వ కార్యాలయాలపై దాడులు చేయడం ప్రజాస్వామ్య పద్ధతి కాదని స్పష్టం చేశారు. వైసీపీ రాజకీయంగా బలహీనపడుతున్న కొద్దీ ఆ పార్టీ నేతలు రోడ్లపై ఆందోళనలతో ఉనికిని చాటుకునే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఒక అబద్ధాన్ని పదేపదే చెప్పి నిజమని నమ్మించే ప్రయత్నాన్ని వైసీపీ మళ్లీ చేస్తోందని ఆరోపించారు. పారదర్శకంగా డీఎస్సీ నిర్వహిస్తే.. రోజుకో కొత్త ఆరోపణతో వైసీపీ రాజకీయ డ్రామాలు చేస్తోందని మండిపడ్డారు. ఒకరోజు పేపర్ లీక్‌అంటారు.. మరోరోజు స్పోర్ట్స్ కోటాలో అక్రమాలు జరిగాయంటీరు.. ఇంకోరోజు కులం పేరుతో ఆరోపణలు చేస్తున్నారని విమర్శించారు. ఒకే ఆరోపణను పదేపదే చెప్పి నిజంగా భ్రమింపజేయాలన్న వైసీపీ ప్రయత్నాలను ప్రజలు నమ్మడం లేదని మంత్రి స్పష్టం చేశారు. డీఎస్సీపై నిజంగా అనుమానాలుంటే ఆధారాలను బయటపెట్టాలని డిమాండ్ చేశారు. వారిపై రౌడీలు, గుండాలు అన్న ముద్రను వైసీపీ నేతలే స్వయంగా వేసుకుంటున్నారని ఆక్షేపించారు. రాజకీయ పార్టీ ముసుగులో నేరస్తులను కాపాడుతూ, నేరాలను ప్రోత్సహిస్తూ ఆస్తుల విధ్వంసానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని మంత్రి స్పష్టం చేశారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించడమే వైసీపీ వ్యూహంగా ఉందని తప్పుబట్టారు. వైసీపీ దుకాణం మూసుకునే రోజు త్వరలోనే ఉందన్నారు. వేలాది అభ్యంతరాలు, కోర్టు ప్రక్రియలు, అన్ని అడ్డంకులు దాటుకుని 16 వేలకుపైగా ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేశామని వెల్లడించారు. వాస్తవాలు చెప్పకుండా కార్యకర్తలను రెచ్చగొట్టి రోడ్లపైకి తీసుకురావడం మానుకోవాలని వైసీపీకి మంత్రి హితవు పలికారు. అసత్యాలు, ఆరోపణలు, ఆందోళనలతో రాజకీయం ప్రయోజనాల కోసం యువత భవిష్యత్తును ఫణంగా పెట్టవద్దని సూచించారు. ఉద్యోగాల క్యాలెండర్‌తో యువతకు భరోసా కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోందని మంత్రి డా. స్వామి తెలిపారు.

## జగన్.. ముసుగు తీసేయండి

- ఎమ్మెల్సీ వర్ల రామయ్య



*అమరావతి (చైతన్యరథం): ఇండియా కూటమికి మద్దతు ఇచ్చే విషయంలో ఇప్పటికైనా జగన్ రెడ్డి ముసుగు తీసి దాగుడుమూతలకు స్వస్తి పలకాలని ఎమ్మెల్సీ వర్ల రామయ్య వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఈ మేరకు ఎక్స్‌లో వర్ల రామయ్య పోస్ట్ పెట్టారు. జగన్ గారూ! ఇంకా ఎందుకా ముసుగు? ఢిల్లీలో ఎన్డీఏకి మద్దతు– ఆంధ్రాలో దానికి అడ్డం. కొత్తగా 'ఇండియా' కూటమి పార్టీలతో మంతనాలు.. రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు మద్దతుగా ట్వీట్లు..సో..ఎన్డీఏకు విడాకులిచ్చి 'ఇండియా'లో చేరాలన్న మీ ఆరాటం కనపడుతుంది.. ఇంకెందుకు ఆలస్యం? ముసుగు తీయండి సార్.. అంటూ వర్ల రామయ్య పోస్ట్ చేశారు.*

# భూ ఆక్రమణదారుల దౌర్జన్యం, బెదిరింపులు

- వైసీపీ హయాంలో తప్పుడు కేసులు
- రెవెన్యూ అధికారుల 'చేతివాటం'.. విడాకులిచ్చిన భార్య పేరిట పిత్రార్జిత భూమి ఆన్‌లైన్
- 7 సెంట్ల స్థలం కోసం బంధువుల దాడులు.. రక్షణ కల్పించాలి
- 50 ఏళ్లనాటి సాగు భూమి స్వాహా.. పొలంలోకి చొరబడి బెదిరింపులు
- న్యాయం కోసం టీడీపీ కేంద్ర కార్యాలయంలో బాధితుల వినతులు
- అర్జీలు స్వీకరించిన మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి



అమరావతి (చైతన్యరథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన ప్రజా వినతుల స్వీకరణ కార్యక్రమానికి రాష్ట్రం నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రజలు వారి సమస్యలపై అర్జీలు సమర్పించారు. అర్జీలు స్వీకరించిన సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డా. డోలా శ్రీబాల వీరాంజనేయ స్వామి వాటి పరిష్కారానికి కృషి చేశారు.

అన్నమయ్య జిల్లా మదనపల్లె మండలం పిచ్చలవాండ్లపల్లి గ్రామానికి చెందిన యేటుకూరి విజయకుమారి అర్జీ ఇచ్చి అభ్యర్థిస్తూ.. తన తండ్రి నుంచి సర్వే నెంబర్ 281/2/0/1 లోని 80 సెంట్ల వ్యవసాయ భూమి 15-02-2023న దాన సెటిల్మెంట్ దస్తావేజు (రిజిస్ట్రేషన్ నెం: 1475/2023) ద్వారా తనకు సంక్రమించిందన్నారు. అనంతరం మదనపల్లె తహశీల్దార్ విచారణ జరిపి తన పేరిట ఖాతా నెంబర్ 1365 ద్వారా పట్టాదారు రైత్వారీ పాస్ పుస్తకం, ఇ-పాస్ పుస్తకం కూడా అందజేశారు. సదరు భూమిలో ఇల్లు నిర్మించుకుని, వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాను. అయితే, ఈ భూమిపై కన్నువేసిన స్థానిక వ్యక్తులు దౌర్జన్యంగా ఆక్రమించుకోవడానికి ప్రయత్నిస్తుండటంతో, తాను మదనపల్లె ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టును ఆశ్రయించాను. కేసు నమోదు చేసి, పరిశీలించినన్యాయస్థానం తమకి అనుకూలంగా 21-07-2026న ఐ.ఎ. నెంబర్ 455/2026 ప్రకారం ఇంజక్షన్ ఉత్తర్వులు జారీ చేసింది. కోర్టు ఇంజక్షన్ ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ...కొందరు వ్యక్తులు చట్టాన్ని ధిక్కరిస్తూ 26-03-2026 సాయంత్రం సుమారు 5 గంటల సమయంలో పొలంలో పని చేసుకుంటున్న తనపై దౌర్జన్యానికి పాల్పడ్డారు. ఆడమనిషి అని కూడా చూడకుండా తనపై దాడికి దిగి, భూమిని ఆక్రమించుకోవడానికి బెదిరింపులకు పాల్పడ్డారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

మార్కాపురం జిల్లా రామచంద్రపురం గ్రామానికి చెందిన గుమ్మా వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేస్తూ.. తాము వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామన్నారు. గ్రామంలో కొన్నేళ్లుగా తమ కుటుంబం, బంధువులు తెలుగుదేశం పార్టీ కోసం నిరంతరం కృషి చేస్తున్నాం. ఈ క్రమంలో గత ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్షతో 2022లో మార్కాపురం రూరల్ పోలీస్ స్టేషన్‌లో తనతో పాటు తన బంధువైన గుమ్మా వెంకటరామయ్యపై అక్రమ కేసులు బనాయించారు. తాము ఎవరినీ కొట్టకపోయినా, గాయపరచకపోయినా తప్పుడు అభియోగాలు మోపి కోర్టుల చుట్టూ తిప్పుతూ ఆర్థికంగా, మానసికంగా వేధిస్తున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

తూర్పు గోదావరి జిల్లా గోపాలపురం మండలం చిట్యాల గ్రామానికి చెందిన వెంకటకృష్ణరావు విజ్ఞప్తి చేస్తూ.. తన తండ్రి వెంకటాయపాలెంలో ఆస్తిని కలిగి ఉండగా, ఆయన చనిపోకముందే తన ఆస్తికి సంబంధించి వీలునామా (3.63 ఎకరాల భూమి) రాసిచ్చారన్నారు. అయితే, కుటుంబంలో జరిగిన కొన్ని వివాదాలు, హత్యల క్రమంలో ఆస్తిని కాజేసేందుకు కుట్రలు జరిగాయి. ఈ క్రమంలో కొందరు రెవెన్యూ సిబ్బంది కుమ్మక్కై, తప్పుడు విచారణ నివేదికలను సమర్పించారు. విడాకులు తీసుకున్న తన భార్య పేరిట మ్యుటేషన్ చేసి, అక్రమంగా భూమిని ఆన్‌లైన్ (1బీ) ప్రక్రియలో నమోదు చేశారు. తన పిత్రార్జిత భూమి తనకు దక్కేలా చేయాలని కోరుతూ గతంలో జిల్లా కలెక్టర్, కోవూరు ఆర్డీవో, గోపాలపురం తహశీల్దార్ కార్యాలయాల చుట్టూ తిరిగినా, పలుమార్లు అర్జీలు ఇచ్చినా ఇంతవరకు ఎలాంటి పరిష్కారం లభించలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్థించారు.

ప్రకాశం జిల్లా చిమకుర్తి మండలం చిన్నంగిపాడు గ్రామానికి చెందిన రావులపల్లి వెంకటరమణమ్మ విజ్ఞప్తి చేస్తూ.. తమ గ్రామంలో తమకు 7 సెంట్ల స్థలం వాటాగా వచ్చిందన్నారు. అయితే ఈ స్థలాన్ని కాజేసే ఉద్దేశంతో తమ బంధువులు కొందరు ఏకమై తమ ఇంటిపైకి వచ్చి దౌర్జన్యానికి దిగుతున్నారు. ఆడవారిమని కూడా చూడకుండా తమపై భౌతిక దాడులకు పాల్పడుతూ, బెదిరింపులకు దిగుతూ, ఇంటిని వెంటనే ఖాళీ చేసి వెళ్ళిపోవాలని వేధిస్తున్నారు. దీనిపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని అభ్యర్ధించారు.

మార్కాపురం జిల్లా గిద్దలూరు మండలం అంబవరం గ్రామానికి చెందిన దొంతుల రంగనాయకులు విజ్ఞప్తి చేస్తూ.. తమ కుటుంబం గత 50 ఏళ్లుగా సర్వే నంబర్లు 45-2, 48-1, 45-2ఏ పరిధిలోని భూమిని సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు. సదరు భూమికి సంబంధించి తమకి చట్టబద్ధమైన రిజిస్ట్రేషన్ దస్తావేజులు, హక్కులు ఉన్నాయి. అయితే, సదరు భూమిపై కన్నువేసిన కొందరు స్థానిక వ్యక్తులు, రాజకీయ నాయకులు తమకున్న అధికార బలంతో తమ పొలంలోకి అక్రమంగా చొరబడి సుమారు 1.00 ఎకరం భూమిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారు. పేద రైతులమని కూడా చూడకుండా చట్టాన్ని, మానవ హక్కులను ఉల్లంఘిస్తూ తమ భూమిని లాక్కున్నారు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

గుంటూరు జిల్లా తాడికొండకు చెందిన షేక్ బాషా విజ్ఞప్తి చేస్తూ..తమ కుటుంబానికి ఫిరంగిపురం మండలం, రేపూడి గ్రామంలో రిజిస్టర్డ్ దస్తావేజుల ద్వారా సంక్రమించిన వ్యవసాయ భూములు ఉన్నాయన్నారు. తమ మామ లేట్ షేక్ హుస్సేన్ కుమారుడు (లేట్) షేక్ మస్తాన్ పేరిట దస్తావేజు నంబర్ 984/1960 ద్వారా సర్వే నంబర్ 15/5-4ఎ లో 2.00 ఎకరాలు, సర్వే నంబర్ 15/5-4సి లో 0.44 సెంట్ల భూమి ఉంది. దీనికి సంబంధించి ఫిరంగిపురం తహశీల్దార్ ఆమోదించిన ఖాతా నంబర్ 1316 ఉంది. అలాగే తమ బావ(లేట్) షేక్ మస్తాన్ కుమారుడు (లేట్) షేక్ ఆదంషఫి పేరిట దస్తావేజు నంబర్ 2520/2007 ద్వారా రేపూడి గ్రామంలో సర్వే నంబర్ 15/4-5డి లో 0.22 సెంట్ల భూమికి ఖాతా నంబర్ 9999 ఉంది. అయితే, ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా 2019వ సంవత్సరంలో ఈ భూములను 22(ఏ) జాబితాలో చేర్చారు. ప్రస్తుతం కుటుంబంలో తీవ్ర ఆర్థిక అవసరాలు ఏర్పడటంతో ఆ భూమిని తాకట్టు పెట్టడానికి లేదా విక్రయించడానికి ప్రయత్నించగా, 22(ఏ) లిస్టులో ఉండటం వల్ల బ్యాంకులు, రిజిస్ట్రేషన్ శాఖ అధికారులు నిరాకరిస్తున్నారు. తమ భూములను నిషేధిత జాబిత నుంచి తొలగించి న్యాయం చేయాలని కోరారు.


ఏలూరు జిల్లా కొయ్యలగూడెం మండలం కన్నాపురం గ్రామానికి చెందిన అంగిన చిన్నయ్యమ్మ విజ్ఞప్తి చేస్తూ..తన అత్తయ్య అంగిన లక్ష్మీకాంతం 16-05-2021న రాజమండ్రిలో అనుమానాస్పద స్థితిలో మరణించారని తెలిపారు. సదరు మృతి వెనుక కొందరు వ్యక్తులపై అనుమానం ఉంది. అత్తయ్య శవం వద్ద తాము ఉన్న సమయంలో సదరు వ్యక్తులు గొడ్డళ్లతో తమపై దాడి చేసి, తీవ్రంగా గాయపరిచి ఇంటి నుంచి గెంటివేశారు. వారికి మరో ఇద్దరు వ్యక్తులు కూడా సహకరించారు. ఈ ఘోరంపై కొయ్యలగూడెం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. అనంతరం జంగారెడ్డిగూడెం ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొంది, డీఐజీకి ఫిర్యాదు చేయగా.. డీఐజీ ఆదేశాలతో ఎఫ్ఐఆర్ నమోదు చేసినప్పటికీ, సదరు ఎఫ్ఐఆర్‌ను కోర్టుకు పంపకుండా కేసును నీరుగార్చారు. ప్రస్తుతం ఉన్న పోలీస్ సిబ్బందిని వివరణ అడిగితే ఆ కేసు రద్దయిపోయిందని చెబుతున్నారు. గత జులై 24న (24-07-2026) కొయ్యలగూడెం అశోక్ నగర్‌లోని తమ ఇంటి వద్ద ఉండగా ప్రత్యర్థులు కొందరు కార్లలో వచ్చి మళ్లీ దౌర్జన్యానికి దిగారు. దీనిపై ఎస్పీని కలవగా పోలవరం సీఐకి ఆదేశాలు ఇచ్చినా ఇప్పటివరకు తమకు రక్షణ గానీ, న్యాయం గానీ దక్కలేదు. తగు చర్యలు తీసుకుని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

వీటితో పాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరగా.. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్ లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థిక తోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

చైతన్యరథం

## తొలిసారి రాజమహేంద్రవరంలో..

# నేడు ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలు






- రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లోనూ నిర్వహణ
- ఏఐ టెక్నాలజీతో ఏపీ టూరిజంలో కొత్త శకం
- 2027 గోదావరి పుష్కరాలే లక్ష్యంగా 'ది గోదావరి కాల్స్' ప్రచారం
- సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లు, క్రియేటర్లతో.. ఏపీ టూరిజంపై ప్రత్యేక ప్రచారం
- పారిశ్రామిక హోదాతో పర్యాటక రంగానికి మరింత ఊతం
- రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం
- పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడి

రాజమహేంద్రవరం (చైతన్యరథం): తొలిసారిగా రాజమహేంద్రవరం వేదికగా ప్రపంచ పర్యాటక దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు పర్యాటక శాఖా మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. రాజమహేంద్రవరంలోని హుకుంపేట కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి కందుల దుర్గేష్ అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకల వివరాలను వెల్లడించారు. కేవలం రాజమండ్రిలోనే కాకుండా రాష్ట్రంలోని ప్రతి జిల్లా కేంద్రంలోనూ ఈ వేడుకలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజమహేంద్రవరంలో మంజీరా హోటల్ వేదికగా ఆదివారం జరగనున్న ఈ అంతర్జాతీయ పర్యాటక దినోత్సవ వేడుకలకు జిల్లా ఇంచార్జి మంత్రి నిమ్మల రామానాయుడు ముఖ్య అతిథిగా హాజరుకానున్నారని అన్నారు.. సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల దిశానిర్దేశంలో పర్యాటక రంగానికి సంబంధించి కొత్త కార్యాచరణతో 'రాజమండ్రి డిక్లరేషన్'ను ప్రకటిస్తున్నట్లు తెలిపారు.

### ఏఐ టెక్నాలజీ జోడింపు

ఇప్పటివరకు సాంప్రదాయ పద్ధతుల్లో సాగిన పర్యాటకాభివృద్ధిని, ఇకపై పూర్తిగా సాంకేతిక ఆధారితంగా మారుస్తున్నట్లు మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు. రాష్ట్రంలోని 130 పర్యాటక ప్రాంతాల్లో 130 భాషల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) టెక్నాలజీ ద్వారా ఆయా ప్రాంతాల సమాచారాన్ని, ప్రాశస్త్యాన్ని పర్యాటకులకు అందుబాటులోకి తెస్తున్నట్లు మంత్రి దుర్గేష్ వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ఆదివారం శ్రీకారం చుట్టనున్నట్లు పేర్కొన్నారు.

### ఇన్‌ఫ్లుయెన్సర్లు, క్రియేటర్ ల ద్వారా ప్రచారం

పర్యాటక ప్రాంతాలకు వచ్చే యాత్రికులు ఒకటి రెండు రోజులతో సరిపెట్టకుండా, మూడు నాలుగు రోజులు అక్కడే ఉండేలా ఆకర్షించేందుకు క్రియేటర్లతో, ఇన్‌ఫ్లుయెన్సర్లతో ప్రత్యేక డాక్యుమెంటరీలు చేయించి ప్రదర్శించనున్నామన్నారు. ఈ నేపథ్యంలో పర్యాటకశాఖాధికారులతో కలిసి రాజమహేంద్రవరం నుండి హాఫ్ ఆన్ హాఫ్ ఆఫ్ డబుల్ డెక్కర్ బస్సులను అధికారికంగా జెండా ఊపి మంత్రి దుర్గేష్ ప్రారంభించారు. ఆ బస్సుల్లో ఇన్‌ఫ్లుయెన్సర్లు రాజమహేంద్రవరం సమీపంలోని వివిధ పర్యాటక ప్రాంతాలను సందర్శించి మంచి రీల్స్ తయారు చేసి విశ్వవ్యాప్తం చేస్తారని తెలిపారు. పర్యాటక ప్రాంతాల ప్రచారంలో సోషల్ ఇన్‌ఫ్లుయెన్సర్ల పాత్ర కీలకం అన్నారు. ఈ ప్రాంతంలో జరిగే పర్యాటకాభివృద్ధి ప్రతి ఒక్కరికీ తెలియజేయాలన్నారు. అంతేగాక గోదావరి మాతకు ఇచ్చే హారతిని తిలకించాలన్నారు.

### క్రూజ్,కారవాన్ టూరిజం

సముద్రంలో కార్డెలియా క్రూజ్ ను విశాఖ-చెన్నై-పాండిచ్చేరి మధ్య ఇప్పటికే ప్రారంభించామన్నారు. అలాగే కాకినాడ తీరం నుండి హోప్ ఐల్యాండ్, కోరింగ, గోదావరి నదీ పరివాహక ప్రాంతాల్లో మరో రివర్ క్రూజ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. కారవాన్ టూరిజం, హోమ్ స్టేలు, టెంట్ సిటీలతో వినూత్నంగా ముందుకు వెళ్తున్నామన్నారు.

### రూ.430 కోట్లతో కేంద్ర ప్రభుత్వ సహకార ప్రాజెక్టులు

కేంద్ర ప్రభుత్వం సహకారంతో రాష్ట్రానికి 8 పర్యాటక ప్రాజెక్టులకు రూ.428 కోట్ల నిధులు మంజూరయ్యాయని అన్నారు. వాటిలో స్వదేశీ దర్శన్ 2.0 క్రింద సూర్యలంక బీచ్ అభివృద్ధికి రూ. 97.52 కోట్లు, బొర్రా గుహలకు రూ. 29.87 కోట్లు, సాస్కి కింద అఖండ గోదావరి పునరుద్ధరణకు రూ. 94.44 కోట్లు, గండికోట అభివృద్ధికి రూ. 77.91 కోట్లు, ప్రసాద్ స్కీమ్ కింద అన్నవరం దేవస్థానానికి రూ. 25.32 కోట్లు, సింహాచలంకు రూ. 54.04 కోట్లు, అదే విధంగా సీబీడీడీ క్రింద అహోబిలం స్పిరిచువల్ ఒడిస్సీకి రూ. 24.96 కోట్లు, నాగార్జున సాగర్ బౌద్ధ సర్క్యూట్‌కు రూ. 25 కోట్లు మంజూరు అయ్యాయని, యుద్ధప్రాతిపదికన పర్యాటక అభివృద్ధి చేస్తున్నామన్నారు. బొర్రా గుహల్లో లైట్ అండ్ సౌండ్ షోలు, పర్యాటక ప్రాంతాల్లో 3, 5, 7 స్టార్ హోటళ్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టామన్నారు. ఇవే గాక ప్రసాద్ స్కీం క్రింద అరసవిల్లి దేవాలయాన్ని కేంద్ర సహకారంతో మరింత అభివృద్ధి చేయడానికి చర్యలు ప్రారంభించామన్నారు. తిరుపతి, విశాఖపట్నంను అంతర్జాతీయ స్థాయి ప్రధాన పర్యాటక గమ్యస్థానాలుగా తీర్చిదిద్దడానికి కేంద్రం అంగీకరించిందని స్పష్టం చేశారు. కేరళ కోవాళం బీచ్ తరహాలో ఏపీలోని సుదీర్ఘ సముద్ర తీరంలో వెల్ నెస్ సెంటర్ల (ఆయుర్వేదం, యోగా) ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేశామన్నారు.

### రుషికొండ ప్యాలెస్‌పై త్వరలోనే తుది నిర్ణయం

ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల ఆమోదంతో రుషికొండ ప్యాలెస్ వినియోగంపై త్వరలోనే తుది నిర్ణయం తీసుకోనున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. కేబినెట్ సబ్ కమిటీ నివేదిక ఆధారంగా, సీఆర్‌జెడ్ (నిబంధనలకు లోబడి విశాఖలో గ్రామసభ నిర్వహించిన అనంతరం భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందన్నారు. తాజ్ గ్రూప్, లీలా హోటల్ గ్రూప్, అట్మాస్ఫియర్ కోర్ వంటి ప్రతిష్టాత్మక గ్రూప్ హోటల్స్ ముందుకు వచ్చాయని, పెట్టుబడిదారుల ఆసక్తి మేరకు తగిన నిర్ణయం తీసుకుంటామని వెల్లడించారు. గత పాలకులు రుషికొండ ప్యాలెస్‌ను ఇష్టారీతిన నిర్మించారని, వ్యక్తిగత వినియోగం కోసం అత్యంత విలాసవంతంగా నిర్మించారని విమర్శించారు. వీలైనంత త్వరగా రుషికొండ ప్యాలెస్‌లు వినియోగానికి తెస్తామని స్పష్టం చేశారు. రుషికొండ ప్యాలెస్ ను ఆతిథ్యరంగానికి వినియోగించేలా చర్యలు చేపడతామన్నారు. గతంలో రుషికొండ రిసార్టు ద్వారా ఏటా రూ.15 కోట్లు ఆదాయం వచ్చేదని, గత ప్రభుత్వ నిర్వాకం వల్ల పర్యాటకశాఖ ఆదాయం కోల్పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుషికొండపై ఉన్న 9 ఎకరాల్లో 7.5 ఎకరాలు సీఆర్‌జెడ్‌లో ఉండగా, కేవలం 1.5 ఎకరాల్లోనే నిర్మాణాలు చేపట్టే అవకాశం ఉందని స్పష్టం చేశారు..

### గోదావరి పుష్కరాల ఘన నిర్వహణ

2027లో జరగబోయే గోదావరి పుష్కరాలను అత్యంత ప్రతిష్టాత్మకంగా, అద్భుతంగా నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. పుష్కరాలకు కర్టెన్ రైజర్‌గా అంతర్జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా 'ది గోదావరి కాల్స్' కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాళ్లబండి సుబ్బారావు, రాజరాజనరేంద్రుడు, ఆదికవి నన్నయ్య, తదితరుల స్మరణతో తెలుగు కళా వైవిధ్యాన్ని ప్రదర్శించబోతున్నట్లు చెప్పారు. బ్రిడ్జిలంకలో టెంట్ సిటీలు, వాటర్ ఫ్రంట్ గేమ్స్, పోలవరం ప్రాజెక్టు సమీపంలోని గిరిజన ప్రాంతాల్లో ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

### త్వరలో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రోడ్ షోలు..

పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం వల్ల ఇన్వెస్టర్లు ముందుకు వస్తున్నారని, ల్యాండ్ అలాట్ మెంట్ పాలసీ ద్వారా పారదర్శకంగా భూములు కేటాయిస్తున్నామని మంత్రి దుర్గేష్ తెలిపారు. త్వరలోనే జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పర్యాటక రోడ్ షోలు నిర్వహించి పర్యాటక రంగానికి విస్తృత ప్రచారం కల్పిస్తామన్నారు. రాజమహేంద్రవరం సమీపంలోని పిచ్చుకలంకలో ఒబెరాయ్ హోటల్ ఏర్పాటు చేసేందుకు సుముఖంగా ఉందని తెలిపారు. అలాగే అనపర్తికి చెందిన వ్యక్తి ఫిల్మ్ స్టూడియో, స్టార్ హోటల్, రిసార్ట్ ఏర్పాటుకు ముందుకు రాగా.. చైతన్యరాజు, గండి భాస్కర్ రావు సొంత స్థలంలో రిసార్ట్ ఏర్పాటు చేస్తున్నారని వెల్లడించారు.

### ఎకో టూరిజం ఎంఓయూలు

ఎకో టూరిజంను మరింత అభివృద్ధి చేసే దిశగా వివిధ శాఖలతో ప్రత్యేకంగా అవగాహన ఒప్పందాలు కుదుర్చుకుంటున్నట్లు మంత్రి దుర్గేష్ తెలిపారు. ఇటీవల విశాఖపట్నంలో నిర్వహించిన ఇండియన్ టూర్ ఆపరేటర్స్ అసోసియేషన్ కార్యక్రమం వల్ల దేశవ్యాప్తంగా పలువురు ఇన్వెస్టర్లు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వచ్చారని, కొత్తగా ఎంఓయూలు కూడా చేసుకుంటున్నామని పేర్కొన్నారు.

### నంది అవార్డుల ప్రదానోత్సవం

కళారంగానికి కూటమి ప్రభుత్వం పూర్వవైభవం తెస్తోందని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు. డిసెంబర్‌లో విజయవాడ లేదా అమరావతిలో నంది ఫిల్మ్ అవార్డులు, తిరుపతిలో నంది టీవీ అవార్డుల ప్రదానోత్సవం నిర్వహించనున్నట్లు తెలిపారు. జనవరిలో తెనాలిలో నంది నాటకోత్సవాలను వైభవంగా నిర్వహించడంతో పాటు నాటకరంగ కళాకారులకు కందుకూరి పురస్కారాలు అందిస్తామన్నారు. ఇప్పటికే చాలామంది కవులు, కళాకారులను ఉగాది పురస్కారాలతో పాటు బోయి భీమన్న, గుర్రం జాషువా, గిడుగు రామమూర్తి పంతులు వంటి మహానుభావుల పేరిట అవార్డులు అందజేసి సత్కరించమన్నారు.

### కూటమి ధర్మం పాటిస్తూనే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ

కూటమి ధర్మాన్ని పాటిస్తూనే అక్టోబర్‌లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తామన్నారు. ఇప్పటికే పార్టీలకు విడిగా, కూటమికి విడిగా సమన్వయ కమిటీలు ఏర్పాటయ్యాయని, తరుచూ ఆ భేటీల్లో పాల్గొని బలబలాలు చర్చిస్తున్నామని మంత్రి దుర్గేష్ స్పష్టం చేశారు.

### వివాదాలపై స్పష్టత

ఉండ్రాజవరంలో వంగవీటి మోహనరంగా విగ్రహ ఏర్పాటుపై స్పందిస్తూ, అందరికీ ఆమోదయోగ్యమైన మెరుగైన స్థలాన్ని గుర్తించామని, ఇందులో ఎలాంటి వివాదం లేదని తేల్చిచెప్పారు.

### రాజమహేంద్రవరంలో రిజర్వ్ దళాల శిక్షణ పూర్తి

రాజమహేంద్రవరంలో 138 మందితో కూడిన ఇండియన్ రిజర్వ్ దళానికి కఠినమైన శిక్షణ పూర్తయిందని మంత్రి దుర్గేష్ తెలిపారు. సైబర్ క్రైమ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్వాంటమ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక అంశాలతో పాటు, చాగంటి కోటేశ్వరరావు ఆధ్వర్యంలో మానవ విలువలపై శిక్షణ పొందారని, రేపటి నుండే వారు విధుల్లోకి చేరతారని వెల్లడించారు. ఈ సందర్భంగా రెండున్నరేళ్ల క్రితం నాటి ఏపీ పర్యాటక రంగానికి, ప్రస్తుత స్థితికి మధ్య ఉన్న స్పష్టమైన మార్పును గమనించాలని ప్రజలను, మీడియాను మంత్రి దుర్గేష్ కోరారు.

# ఏవియేషన్ హబ్‌గా ఏపీ

- **కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు ఉద్ఘాటన**
- **కర్నూలులో ఫ్లైయింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను ప్రారంభించిన కేంద్ర మంత్రి**




కర్నూలు (చైతన్యరథం): ఏపీని ఏవియేషన్ హబ్‌గా మార్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకేస్తోందని కేంద్ర పౌర విమానయాన శాఖా మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు రాష్ట్రంలో ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్ల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని ఆయన తెలిపారు. కర్నూలులో ఫ్లయింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను శనివారం ప్రారంభించిన ఆయన మాట్లాడుతూ కడప, రాజమండ్రిలోని విమానాశ్రయాలలోనూ ఈ ట్రైనింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తున్నామని రామ్మోహన్‌నాయుడు తెలిపారు. ఇప్పటికే కర్నూలు విమానాశ్రయంలో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని ప్రారంభించామని.. మిగతా సెంటర్లను కూడా త్వరలో అందుబాటులోకి తెస్తామని ఆయన అన్నారు. ఇవే కాకుండా రాష్ట్రంలో మరికొన్ని ఎఫ్‌టీవో (ఫ్లైయింగ్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్) లను తీసుకొస్తానని మంత్రి హామీ ఇచ్చారు.

**యువత వినియోగించుకోవాలి**

రాష్ట్రంలో ఏవియేషన్ అకాడమీల ఏర్పాటు వల్ల యువతకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కేంద్రమంత్రి రామ్మోహన్ అన్నారు. ఏవియేషన్ రంగంలో యువతకు విస్తృత అవకాశాలున్నాయని.. ఈ మేరకు యువత ఏవియేషన్ శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయకత్వంలో రాయలసీమ అభివృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. ఇప్పటికే కర్నూలులో భారతదేశంలోనే తొలి డ్రోన్ సిటీని ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. దీంతోపాటు కర్నూలులో ఉన్న ఎయిర్‌పోర్ట్‌ను అభివృద్ధి చేస్తే.. ఓర్వకల్ అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన పేర్కొన్నారు.

**ఓర్వకల్లులో డ్రోన్ సిటీ: మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి**

కర్నూలు ఎయిర్‌పోర్టులో రాష్ట్రంలోనే మొట్టమొదటి ఏవియేషన్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కావడం సంతోషకరమని రాష్ట్ర ఆర్ అండ్ బీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. కర్నూలు విమానాశ్రయం నిర్మాణానికి 2017లో శంకుస్థాపన చేసి, తక్కువ వ్యవధిలోనే దానిని ప్రారంభించామని పేర్కొన్నారు. ప్రస్తుతం ఇదే విమానాశ్రయంలో ఏవియేషన్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కావడం అభినందనీయమని తెలిపారు. ఏవియేషన్ రంగంలో భవిష్యత్తులో నిపుణులైన సిబ్బందికి, పైలట్లకు డిమాండ్ పెరిగే అవకాశం ఉందని వెల్లడించారు. ఏవియేషన్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల విద్యార్థులతో పాటు కర్నూలు జిల్లా యువతకు కూడా విమానయాన రంగంలో శిక్షణ పొందే అవకాశం లభిస్తుందన్నారు. ఓర్వకల్లులో డ్రోన్ సిటీ ఏర్పాటు చేస్తామని, తొలి దశలో 180 ఎకరాల్లో, రెండో దశలో 400 ఎకరాల్లో అభివృద్ధి చేస్తామని మంత్రి జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

**యువతకు పైలట్ శిక్షణ అవకాశాలు: మంత్రి టీజీ భరత్**

కర్నూలులో ఫ్లయింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు కావడం సంతోషకరమని ఏపీ మంత్రి టీజీ భరత్ వ్యాఖ్యానించారు. కర్నూలు, అనంతపురం ప్రజలు ఈ ఫ్లయింగ్ ట్రైనింగ్ సెంటర్‌ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. యువత ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని పైలట్లుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఓర్వకల్లుకు రూ.50 వేల కోట్ల పెట్టుబడులు వస్తున్నాయని ప్రకటించారు. కర్నూలు విమానాశ్రయంలో నైట్ ల్యాండింగ్ సౌకర్యం కల్పించాలని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడిని కోరారు. కర్నూలు విమానాశ్రయంలో రన్‌వే పొడవు పెంచాలని విజ్ఞప్తి చేశారు. డీజీసీఏ రీజినల్ కార్యాలయాన్ని కర్నూలులో ఏర్పాటు చేయాలని కేంద్ర మంత్రికి సూచించారు. విమానయాన రంగంలో రాయలసీమ యువతకు మరిన్ని అవకాశాలు కల్పించాలని కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధిలో దూసుకెళ్తోందని మంత్రి టీజీ భరత్ ఉద్ఘాటించారు. రాష్ట్రానికి భారీ పెట్టుబడులు వస్తున్న నేపథ్యంలో విమానయాన మౌలిక సదుపాయాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. కర్నూలు ఫ్లయింగ్ ట్రైనింగ్ సెంటర్ ద్వారా రాష్ట్రంతో పాటు పొరుగు ప్రాంతాల యువతకు పైలట్ శిక్షణ అవకాశాలు వస్తాయని చెప్పారు. ఆధునిక మౌలిక సదుపాయాలతో, భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ పైలట్లకు వృత్తిపరమైన శిక్షణ ఇస్తున్నాయని అన్నారు. కర్నూలు విమానాశ్రయం నుంచి తొలి శిక్షణ విమానాన్ని ఫ్లాగాఫ్ చేసినట్లు తెలిపారు. కర్నూలులో ఫ్లయింగ్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటుతో ఆంధ్రప్రదేశ్‌లో విమానయాన శిక్షణ రంగానికి మరింత ఊతమిస్తోందని మంత్రి టీజీ భరత్ పేర్కొన్నారు.

**కర్నూలులోనే పైలట్ శిక్షణ పొందే అవకాశం: ఎమ్మెల్యే చరితారెడ్డి**

కర్నూలు విమానాశ్రయంలో ఓరియంట్ ఫ్లైట్స్ ఏవియేషన్ అకాడమీ ఏర్పాటు చరిత్రాత్మకమని పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి పేర్కొన్నారు. పైలట్ కావాలనే కల ఉన్న యువతకు కర్నూలులోనే శిక్షణ పొందే అవకాశం వచ్చిందని తెలిపారు. మన దేశంతో పాటు ప్రపంచవ్యాప్తంగా పైలట్లకు డిమాండ్ ఉందన్నారు. ప్రస్తుతం అకాడమీలో సుమారు 50 మంది విద్యార్థులకు శిక్షణ ఇస్తున్నట్లు వివరించారు. పైలట్లతో పాటు టెక్నికల్, మేనేజ్‌మెంట్ విభాగాల్లోనూ యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని చెప్పారు. కర్నూలు ఎయిర్‌పోర్ట్‌లో నైట్ ల్యాండింగ్ సదుపాయం ఏర్పాటు చేయాలని సూచించారు. మరిన్ని విమాన సర్వీసులు ప్రవేశపెట్టి..రోజువారీ ఫ్రీక్వెన్సీ పెంచి మరిన్ని విమానాలు నడపాలని గౌరు చరితారెడ్డి కోరారు.

# ప్రజారోగ్యమే ప్రభుత్వ ధ్యేయం

- **వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**
- **అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఎన్టీఆర్ విశ్రాంతి భవనం ప్రారంభం**
- **ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ నిధులతో నిర్మాణం**



అనంతపురం (చైతన్యరథం): ప్రజారోగ్యమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. అనంతపురం ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో రూ.75 లక్షలతో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ ఎంపీల్యాడ్స్ నిధులతో నిర్మించిన ఎన్టీఆర్ విశ్రాంతి భవనాన్ని శనివారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పేదల ఆరోగ్య పరిరక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఆసుపత్రికి వచ్చే రోగులు, వారి సహాయకులకు మెరుగైన వసతులు కల్పించాలనే లక్ష్యంతో ఈ విశ్రాంతి భవనాన్ని నిర్మించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ఆసుపత్రిలో మౌలిక వసతులను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఓపీ విభాగానికి ప్రతిరోజూ 3,000 మందికి పైగా రోగులు వస్తున్నారన్నారు. సుమారు 1,200 మంది ఇన్‌పేషెంట్లుగా అడ్మిట్ అవుతున్నారు. అయితే ప్రస్తుతం ఆసుపత్రిలో 689 పడకలు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. అందువల్ల పడకల సంఖ్యను పెంచి, ఆసుపత్రిలో మౌలిక సదుపాయాలను మరింత మెరుగుపరచాల్సిందిగా మంత్రిని కోరారు. అలాగే క్రిటికల్ కేర్, ట్రామా కేర్ విభాగాలను మరింత అభివృద్ధి చేస్తే జిల్లా ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. జిల్లాలో బోన్ మ్యారో కేసులకు చికిత్స అందిస్తున్నందుకు, అలాగే మదర్ మిల్క్ బ్యాంక్‌ను ఎంతో అద్భుతంగా నిర్వహిస్తున్నందుకు ఆసుపత్రి సిబ్బందికి ఎంపీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. విశ్రాంతి భవనానికి ఫర్నిచర్‌ని, రెండు టీవీలను అందించినందుకు ప్రైవేట్ హాస్పిటల్ యజమానులు, డయాగ్నస్టిక్ సెంటర్స్ కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్, ఎమ్మెల్సీ దళవాయి రమాదేవి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు, ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. మల్లేశ్వరి, ఆర్‌ఎంఓలు డా. సుధారాణి, డా. హేమలత, వైద్య కళాశాల ప్రిన్సిపల్ డా. విజయశ్రీ, డీఎంహెచ్‌ఓ డా. వెంకటేశ్వర్లు, హాస్పిటల్ కమిటీ సభ్యులు నరసింహులు, రత్నమయ్య, క్యాటరింగ్ రమ్మన, వివిధ విభాగాలకు చెందిన వైద్యులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అత్యంత పారదర్శకంగా ఎక్సైజ్ పాలసీ

- **పెండింగులో ఉన్న షాపులకు అక్టోబర్ 5 లాటరీ**
- **బెల్టు షాపులు, ఎమ్మార్పీ ఉల్లంఘనలకు ఆస్కారం లేకుండా చర్యలు**
- **ఉత్తరాంధ్ర మూడు జిల్లాల ఎక్సైజ్ అధికారుల సమీక్షలో మంత్రి కొల్లు రవీంద్ర**




విశాఖపట్నం (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎక్సైజ్ వ్యవస్థ మొత్తాన్ని ప్రక్షాళన చేసి పారదర్శకంగా షాపుల కేటాయింపు జరిగిందని రాష్ట్ర గనులు, భూగర్భ వనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు. విశాఖపట్నంలోని ఎక్సైజ్ కార్యాలయంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ముఖేష్ కుమార్ మీనాతో కలిసి ఉత్తరాంధ్ర మూడు జిల్లాల ఎక్సైజ్ అధికారులతో శనివారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి మాట్లాడుతూ 2014లో రాష్ట్ర ప్రభుత్వం అత్యంత పారదర్శకంగా ఎక్సైజ్ పాలసీని రూపొందించిందన్నారు. దేశంలోని అనేక రాష్ట్రాల్లో పర్యటించి, అక్కడి ఎక్సైజ్ విధానాలను పరిశీలించి అత్యుత్తమ పాలసీ రూపొందించాం. 2019లో అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి ఎక్సైజ్ శాఖ మొత్తాన్ని నాశనం చేశారు. మద్యం పాలసీని తమకు అనుకూలంగా మార్చుకున్నారు. జేబులు నింపుకోవడమే ప్రధాన అజెండాగా ప్రభుత్వ షాపుల పేరుతో కొత్త డ్రామాకు తెరలేపారు. డిస్టిలరీల నుండి షాపుల వరకు అన్నింటినీ చెప్పుచేతల్లో పెట్టుకుని దోచుకున్నారు. మద్యం షాపుల్లో పని చేసే వారి వేతనాల నుండి అట్టపెట్టెలు, షాపుల అద్దెలు, మద్యం రవాణా అన్నింటా అక్రమాలకు తెరలేపారు. ఐదు సంవత్సరాల పాటు సాగిన వైసీపీ నేతల మద్యం అక్రమాలన్నీ ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయని మంత్రి రవీంద్ర పేర్కొన్నారు.

2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక.. మంత్రివర్గ ఉపసంఘం సూచనల మేరకు అత్యుత్తమమైన మద్యం పాలసీని అమలు చేశాం. 2024లో మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా ఏకంగా 90వేల దరఖాస్తులు వచ్చాయి. తద్వారా ప్రభుత్వానికి రూ.2 వేల కోట్ల ఆదాయం సమకూరింది. దేశవ్యాప్తంగా అందుబాటులో ఉండే అన్ని బ్రాండ్లను అందుబాటులోకి తీసుకొచ్చాం. రెండు సంవత్సరాలు అత్యంత పారదర్శకంగా మద్యం పాలసీని అమలు చేశాం. మరీ ముఖ్యంగా ట్రాక్ అండ్ ట్రేస్ విధానంతో ప్రతి మద్యం బాటిల్ డిస్టిలరీ నుండి మద్యం షాపునకు చేరే వరకు ట్రాక్ చేశాం. ఎక్సైజ్ సురక్ష యాప్ తీసుకొచ్చి.. కల్తీ మద్యానికి ఆస్కారం లేకుండా చర్యలు తీసుకున్నాం.

2024-26 మద్యం పాలసీ గడువు ముగియడంతో.. మంత్రివర్గ ఉపసంఘం సూచనల మేరకు 2026-27కు మద్యం పాలసీని రూపొందించాం. ఈ మేరకు రాష్ట్రంలోని 3652 షాపులకు దరఖాస్తులు ఆహ్వానించగా.. 2929 మద్యం షాపులు రెన్యువల్ కు దరఖాస్తులు చేసుకున్నారు. మిగిలిన 799 మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానించాం. ఈ నెల 25 నుండి దరఖాస్తులు స్వీకరిస్తున్నాం. అక్టోబర్ 5న జిల్లా కలెక్టర్ల ఆధ్వర్యంలో డ్రా తీసి షాపులు కేటాయిస్తామని మంత్రి తెలిపారు.

కేవలం ఆదాయం మాత్రమే కాకుండా.. పారదర్శకమైన విధానం, ప్రజల ఆరోగ్యంపై కూడా రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకుంటోంది. వైసీపీ నేతలు మద్యం విధానంపై రక రకాల కుట్రలు చేశారు. కల్తీ మద్యంతో ప్రజల్లో ఆందోళనలు రేకెత్తించేందుకు ప్రయత్నించినప్పటికీ.. ప్రజలు వారిని ఛీత్కరించారు. తప్పు చేసిన ఏ ఒక్కరూ చట్టం నుండి తప్పించుకోలేని విధంగా చర్యలు తీసుకుంటున్నాం. మద్యం కల్తీ అనే ఆరోపణలు కూడా ఉపేక్షించకుండా.. రాష్ట్రవ్యాప్తంగా నాలుగు ప్రాంతాల్లో మద్యం పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశాం. 13 రకాలైన పరీక్షలు నిర్వహించిన తర్వాతే షాపుల్లోకి అనుమతిస్తున్నాం. త్వరలోనే షాపుల్లోనే మద్యం నాణ్యతను పరీక్షించేలా ఏర్పాట్లు చేస్తున్నాం. అదే సమయంలో ప్రతి షాపులో కూడా సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసి.. వాటిని సెంట్రల్ కమాండ్ సెంటర్ ద్వారా మానిటర్ చేసేలా సన్నాహాలు చేస్తున్నాం. మద్యం వ్యవస్థ మొత్తాన్ని పారదర్శకంగా ప్రజలకు తెలియజేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని మంత్రి కొల్లు రవీంద్ర పేర్కొన్నారు.

# వేట నిలిచినా.. మత్స్యకార కుటుంబాలకు భరోసా

- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల ఉచిత బియ్యం
- సీఎం చంద్రబాబు ఆదేశాలతో బాధిత కుటుంబాలకు చేయూత
- బియ్యం పంపిణీకి జిల్లా యంత్రాంగానికి ఆదేశాలు
- మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు వెల్లడి

అమరావతి (చైతన్యరథం): తుపాను హెచ్చరికలు, ప్రతికూల వాతావరణంతో వేట సాగక ఉపాధి కోల్పోయిన మత్స్యకార కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ, మత్స్యశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు తుపాను ప్రభావిత ప్రాంతాల్లోని అర్హులైన ప్రతి మత్స్యకార కుటుంబానికి 50 కిలోల చొప్పున ఉచిత బియ్యం మంజూరు చేసినట్లు వెల్లడించారు. ఈ మేరకు శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. సముద్రంలో వేటే జీవనాధారంగా ఉన్న మత్స్యకారులు ప్రతికూల వాతావరణంతో ఉపాధికి దూరమై ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి పేర్కొన్నారు. ఆయా కుటుంబాల పరిస్థితిని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన తక్షణమే స్పందించి ఉచిత బియ్యం అందించాలని నిర్ణయించారని తెలిపారు. ఆపద సమయంలో బాధితులకు సకాలంలో సహాయం అందించడమే ప్రభుత్వ ప్రాధాన్యమని చెప్పారు. బియ్యం పంపిణీకి సంబంధించి జిల్లాల యంత్రాంగానికి అవసరమైన ఆదేశాలు ఇచ్చామని అచ్చెన్నాయుడు వెల్లడించారు. తుపాను ప్రభావిత తీర ప్రాంతాల్లో అర్హులైన మత్స్యకార కుటుంబాలన్నింటికీ ఈ సహాయం అందుతుందని స్పష్టం చేశారు. వేట నిలిచిపోయిన వేళ వారి కుటుంబాల ఆహార అవసరాలకు ఈ నిర్ణయం తోడ్పడుతుందని పేర్కొన్నారు. వాతావరణం అనుకూలించే వరకు మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. అధికారులు జారీ చేసే హెచ్చరికలను పాటిస్తూ సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని సూచించారు. మత్స్యకారుల ప్రాణ రక్షణకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని, ప్రతికూల పరిస్థితుల్లో వారి కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

**పారాదీప్‌కు చేరిన కాకినాడ మత్స్యకారుల పడవ**

కాకినాడ నుంచి చేపల వేటకు వెళ్లిన మోటరైజ్డ్ పడవ శనివారం ఉదయం ఒడిశాలోని పారాదీప్‌కు సురక్షితంగా చేరుకున్నట్లు మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. పడవలో ఉన్న తొమ్మిది మంది మత్స్యకారులు క్షేమంగా ఉన్నారని వెల్లడించారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో మత్స్యకారులు తమ భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇవ్వాలని మంత్రి అచ్చెన్నాయుడు విజ్ఞప్తి చేశారు.




# క్రీడాకారుల విషయంలో జగన్ రెండు నాలుకల వైఖరి

- మొన్న స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడులు, ఇప్పుడు మహిళా కబడ్డీ టీమ్‌కు శుభాకాంక్షల ట్వీట్‌లు
- జగన్ ద్వంద్వ వైఖరిపై క్రీడాలోకంలో అసహ్యం, ఏహ్యభావం
- విజయవాడ శాప్ కార్యాలయం వద్ద స్పోర్ట్స్ కోటా టీచర్లపై దాడి చేయించిన ఘనత జగన్‌దే
- రౌడీ షీటర్లకు మద్దతుగా గవర్నర్ దగ్గరకు వెళ్లి సమర్థించుకోవడం సిగ్గుచేటు
- క్రీడల పేరుతో గత ప్రభుత్వంలో 'ఆడుదాం ఆంధ్ర' వేదికగా రూ. 350 కోట్లు దోపిడీ
- జగన్ రెడ్డి దృష్టిలో క్రీడలంటే క్యాసినోలు, పేకాట, పబ్జీ, జూదం మాత్రమే
- చంద్రబాబు సేవలను క్రీడాప్రపంచం ఎన్నటికీ మరువదు
- ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్

అమరావతి (చైతన్యరథం): జపాన్‌లో జరుగుతున్న ఏషియన్ గేమ్స్‌లో మన భారత మహిళా కబడ్డీ జట్టు స్వర్ణ పతకం సాధించడం దేశంలోని మహిళ లందరూ, అలాగే మనమందరం ఎంతో గర్వించదగ్గ రోజని ఏపీ స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ తరపున బంగారు పతకం సాధించిన మహిళా కబడ్డీ టీమ్ సభ్యులందరికీ ఆయన హృదయపూర్వక అభినందనలు, శు భాకాంక్షలు తెలిపారు. ఈ విజయంపై దేశవ్యాప్తంగా క్రీడాకారులకు పెద్ద ఎత్తున ప్రశంసలు, అభినందనలు వెల్లువెత్తుతున్నాయన్నారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. ఒక పక్క క్రీడాకారుల విజయంతో దేశమంతా పండుగ వాతావరణం ఉంటే.. మరోపక్క ఒక వ్యక్తి పెట్టిన ట్వీట్ చూసి క్రీడా ప్రపంచం మొత్తం తీవ్ర అసహనానికి, చికాకుకు గురైందని పట్టాభిరామ్ విమర్శించారు. ఆ వ్యక్తి ఎవరో కాదని, గొడ్డలి పార్టీ అధ్యక్షుడు జగన్మోహన్ రెడ్డి అని మండిపడ్డారు.

**క్రీడాకారులపై దాడి చేయించిన ఘనుడు జగన్**

దేశ చరిత్రలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా క్రీడాకారులపైకి రౌడీ మూకలను, రౌడీ షీటర్లను ఉసిగొల్పి దాడి చేయించిన ఏకైక వ్యక్తి జగన్ రెడ్డి. అటువంటి వ్యక్తి ఈ రోజు మహిళా కబడ్డీ టీమ్‌కి శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేయడం చూసి క్రీడాకారులు అసహ్యించుకుంటున్నారు. మొన్న డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన క్రీడాకారులపై శాప్ కార్యాలయం వద్ద మారణాయుధాలు, కర్రలు, రాళ్లు, కోడిగుడ్లతో రౌడీలను పంపి దాడులు చేయించింది నిజం కాదా? స్వతహాగా క్రీడాకారులైన ఉపాధ్యాయులపై అత్యంత దారుణంగా, దుర్మార్గంగా రౌడీ మూకలను ప్రయోగించి వారి రక్తం చూసిన జగన్ రెడ్డికి, ఇవాళ క్రీడాకారులను అభినందించే, వారికి శుభాకాంక్షలు తెలిపే నైతిక హక్కు ఏమాత్రం లేదు. క్రీడాకారులను గౌరవించడం చేతకాక, వారిపై దాడులు చేయించిన వైసీపీ అధ్యక్షుడు జగన్ రెడ్డి డ్రామాలను క్రీడా ప్రపంచం, రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారని



పట్టాభిరామ్ స్పష్టం చేశారు.

**క్రీడల పేరుతో రూ.350 కోట్లు దోచుకున్న జగన్**

గత కొన్ని నెలలుగా క్రీడాకారులను, వారి కుటుంబ సభ్యులను తీవ్ర మనోవేదనకు గురిచేస్తూ, వారిపైకి రౌడీలను ఉసిగొల్పిన వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డికి క్రీడలపైనా, క్రీడాకారులపైనా మాట్లాడే అర్హత లేదని కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. క్రీడల పట్ల ఏదో పెద్ద మక్కువ ఉన్నట్లు జగన్ రెడ్డి పెడుతున్న నకిలీ శు భాకాంక్షల ట్వీట్లను క్రీడాకారులు కూడా తీవ్రంగా ఈసడించుకుంటున్నారని తెలిపారు. జగన్ రెడ్డి దృష్టిలో క్రీడలంటే కబడ్డీలు, క్రికెట్లు కాదని.. పేకాట, గ్యాంబ్లింగ్, క్యాసినోలు మాత్రమేనని విమర్శించారు. తన ఐదేళ్ల పాలనలో క్రీడా మైదానాలను అడ్డం పెట్టుకుని తన సైకో మూకలతో కోట్ల రూపాయలు దోచుకున్నారని, క్యాసినో సంస్కృతిని ప్రోత్సహించిన ఘనత జగన్‌దేనని మండిపడ్డారు. ఇసుక, మద్యం, మైనింగ్, ఇళ్ల పట్టాలు, గంజాయి మాఫియాతో దోచుకున్న జగన్ రెడ్డి.. ఆఖరికి 'ఆడుదాం ఆంధ్రా' పేరుతో క్రీడలను కూడా వదలకుండా రూ.350 కోట్ల ప్రజాధనాన్ని బొక్కారని ఆరోపించారు. దేశంలో ఎక్కడైనా క్రీడల పేరుతో ఇలాంటి దోపిడీ జరిగిన దాఖలాలు ఉన్నాయా అని ప్రశ్నించారు. తన ఐదేళ్ల హయాంలో క్రీడాకారులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహ కాలు, పురస్కారాలు, రాయితీలు, కనీస సౌకర్యాలు ఏనాడైనా సరిగ్గా ఇచ్చారా? అని నిలదీశారు. క్రీడాకారులకు ఎలాంటి మేలు చేయని జగన్, ఇవాళ క్రీడాభిమానిలా నటించడం హాస్యాస్పదంగా ఉందన్నారు. కూటమి ప్రభుత్వంలో డీఎస్సీ ద్వారా దాదాపు 370కి పైగా స్పోర్ట్స్ కోటా ఉపాధ్యాయ పోస్టులు క్రీడాకారులకు దక్కుతుంటే చూసి తట్టుకోలేక జగన్ ఏడుస్తున్నారని విమర్శించారు. దేశం గర్వించదగ్గ బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు విశాఖపట్నంలో అకాడమీ స్థాపించడానికి ప్రభుత్వం సహాయం చేస్తుంటే, దానిపై వైకాపా తప్పుడు ప్రచారాలు చేస్తూ కడుపుమంటతో రగిలిపోతోందన్నారు. మరో వైపు కరణం మల్లేశ్వరి పేరుతో పెద్ద ఎత్తున స్పోర్ట్స్ అకాడమీలను ఏర్పాటు చేస్తూ క్రీడలను ప్రోత్సహిస్తున్నామని పట్టాభిరామ్ స్పష్టం చేశారు. క్రీడా రంగాన్ని నాశనం చేసి, క్రీడాకారులను వేధించిన జగన్ రెడ్డి నాటకాలను రాష్ట్ర ప్రజలు, క్రీడాకారులు స్పష్టంగా గమనిస్తున్నారని ఆయన పేర్కొన్నారు.

**క్రీడాకారుల పైకి రౌడీలను పంపిన చరిత్రహీనుడు**

గతంలో నారా చంద్రబాబు నాయుడికి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ స్థాయిలో ఆఫ్రో-ఏషియన్ గేమ్స్ నిర్వహించి, ప్రపంచ స్థాయి క్రీడా ప్రాంగణాలను నిర్మించిన ఘనమైన చరిత్ర ఉంటే.. వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి మాత్రం క్రీడా కారుల పైకి రౌడీలను ఉసిగొలిపి దాడి చేయించిన చరిత్రహీనుడిగా మిగిలిపోయారని పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. క్రీడల పట్ల, క్రీడాకారుల పట్ల ఎలాంటి చిత్తశుద్ధి లేని జగన్ రెడ్డి ఇవాళ పెద్ద క్రీడా ప్రేమికుడిలా బిల్డప్ ఇస్తూ ట్వీట్లు పెట్టడం హాస్యాస్పదమని ధ్వజమెత్తారు. ఉమ్మడి రాష్ట్రంలో హైదరాబాద్‌ను అంతర్జాతీయ క్రీడా నగరంగా తీర్చిదిద్దింది చంద్రబాబు నాయుడే. ఆనాడు పుల్లెల గోపీచంద్‌కి అకాడమీ ఏర్పాటుకు స్థలం కేటాయించి ప్రోత్సహించడం వల్లే ఇవాళ దేశానికి ఎంతోమంది బ్యాడ్మింటన్ దిగ్గజాలు దక్కారు. చంద్రబాబు చేసిన సేవలను క్రీడాలోకం ఎప్పటికీ మరవదు. ఇవాళ కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థులకు చదువుతో పాటు క్రీడలు ఎంత ముఖ్యమో గుర్తించి మోడల్ స్కూళ్లలోనే అంతర్జాతీయ స్థాయి క్రీడా మౌలిక సదుపాయాలను కల్పిస్తున్నారు. నిడమర్రు మోడల్ స్కూల్ క్రీడా మైదానాన్ని వెళ్లి చూస్తే ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో జగన్ రెడ్డికి అర్థమవుతుంది. తమ ఐదేళ్ల పాలనలో రాష్ట్రం లో క్రీడా మౌలిక సదుపాయాలను పూర్తిగా పునాదుల తో సహా నాశనం చేసిన జగన్ రెడ్డి, ఇవాళ కూటమి ప్రభుత్వం క్రీడాకారులను ప్రోత్సహిస్తుంటే చూసి ఓర్వలేక ఏడుస్తున్నారు. గత కొద్ది రోజుల క్రితం క్రీడాకారుల పైకి ఏ ఊరి నుంచి ఏ రౌడీ షీటర్ రావాలనేది స్వయంగా జగన్ రెడ్డి ప్లాన్ చేసి, సెలెక్ట్ చేసి పంపించడం సిగ్గుచేటు. క్రీడాకారుల పైకి రౌడీ మూకలను ప్రయోగించిన ఏకైక నాయకుడిగా జగన్ రాష్ట్ర చరిత్రలో ఒక మాయని మచ్చగా మిగిలిపో యారు. రాష్ట్రంలోని క్రీడాకారులను ఏ రకంగా గౌరవించాలో ముందు నేర్చుకోవాలని, ఆ తర్వాత నకిలీ ట్వీట్లు పెట్టాలని పట్టాభిరామ్ హితవు పలి కారు. క్రీడాకారులను మనోవేదనకు గురిచేసి, వారిపై భౌతిక దాడులు చేయించిన జగన్ డ్రామాలను ప్రపంచం మొత్తం గమనిస్తోందని స్పష్టం చేశారు.

**రౌడీ షీటర్లను వెనకేసుకొస్తావా?**

డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఉద్యోగాలు సాధించిన వారిపై రౌడీ షీటర్లను పంపి దాడులు చేయించి, మళ్లీ ఏమీ ఎరగనట్లు గవర్నర్ దగ్గరకు వెళ్లి ఆ రౌడీలను అమాయకులంటూ వెనకేసుకొచ్చిన వైకాపా అధ్యక్షుడు జగన్ మోహన్ రెడ్డి ఒక "అపరిచితుడు"లా ప్రవర్తిస్తున్నారని పట్టాభిరామ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. క్రీడాకారుల రక్తం చూసి, వారిపైకి రాళ్లు, కర్రలు, రాడ్లు, కోడిగుడ్లతో దాడులు చేయించిన వ్యక్తి.. ఇవాళ ఆసియా గేమ్స్‌లో స్వర్ణ పతకం సాధించిన భారత మహిళా కబడ్డీ టీమ్‌కి శు భాకాంక్షలు తెలపడం సిగ్గుచేటని అన్నారు. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్రీడాకారులపైకి రౌడీ మూకలను పంపి దాడి చేయించడమే కాకుండా, పోలీసు కేసులు పెడితే గవర్నర్ వద్దకు వెళ్లి "పాపం చిన్న పిల్లలండి, అమాయకులండి" అని రౌడీ షీటర్లను సమర్థించడం జగన్ దిగజారుడుతనానికి నిదర్శనం. క్రీడాకారులపై దాడులకు తెగబడిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించి తీరతాం. జగన్ రెడ్డికి క్రీడలు అంటే ఏంటో అసలు తెలుసా? ఆయనకు తెలిసిన ఏకైక క్రీడ రాత్రి 6 అయితే ఆడుకునే 'పబ్జీ' గేమ్, లేదా 'క్యాసినో' పేకాట మాత్రమే. విజయవాడలో స్పోర్ట్స్ కోటా క్రీడాకారులపైకి జగన్ రెడ్డి రౌడీలను ఉసిగొల్పి దాడి చేయించిన రోజు.. భారత క్రీడా చరిత్రలోనే ఒక బ్లాక్ డే. క్రీడా చరిత్రలో ఇదొక మాయని మచ్చ. క్రీడాకారులను ఎలా గౌరవించాలి, క్రీడలను ఏ విధంగా ప్రోత్సహించాలో ముఖ్యమంత్రి చంద్రబాబుని, విద్యాశాఖ మంత్రి లోకేష్‌ని చూసి నేర్చుకోవాలని పట్టాభిరామ్ హితవు పలికారు. ఇటువంటి నకిలీ ట్వీట్లు, నాటకాలు కట్టిపెట్టి ఇప్పటికైనా సొంత రాష్ట్ర క్రీడాకారులను గౌరవించడం నేర్చుకోవాలని స్పష్టం చేశారు.

# మహిళల ఆర్థిక సాధికారతే సీఎం చంద్రబాబు విజన్

- ఐదేళ్ల వైసీపీ విధ్వంస పాలన నష్టాన్ని భర్తీ చేసుకునేలా అధిక నిధులు తీసుకువస్తున్నా
- డ్వాక్రా వీఓఏ, వీఓబీల ఆత్మీయ సమావేశంలో మంత్రి నిమ్మల



పాలకొల్లు (చైతన్యరథం): వైసీపీ ఐదేళ్ల పాలన ధ్వంసం, విధ్వంసం తప్ప అభివృద్ధి సున్నా.. ఐదేళ్ల నష్టాన్ని వడ్డీతో సహా భర్తీ చేసుకునేలా పాలకొల్లు నియోజకవర్గ అభివృద్ధికి రాత్రింబవళ్లు నిరంతరం శ్రమిస్తూ అధిక నిధులు తీసుకు రాగలుగుతున్నానంటే ప్రజలు ఇచ్చిన ఆశీర్వాదమేనని రాష్ట్ర జల వనరుల శాఖామంత్రి నిమ్మల రామానాయుడు అన్నారు. మహిళలు ఆర్థిక సాధికారత సాధించాలన్నదే సీఎం చంద్రబాబు విజన్ అని, ఆ దిశగా అడుగులు వేస్తూ దేశానికే ఆదర్శంగా, స్ఫూర్తిగా డ్వాక్రా సంఘాలు నిలిచాయన్నారు.

పశ్చిమ గోదావరి పాలకొల్లులోని పూలపల్లి ఎస్ ఎస్ ఎస్ కళ్యాణ మండపంలో శనివారం ఏర్పాటు చేసిన పట్టణ, పాలకొల్లు మండల డ్వాక్రా వీఓఏ, వీఓబీల ఆత్మీయ సమావేశంలో పాల్గొన్న మంత్రి నిమ్మల.. మహిళలకు వినాయక చవితి, దసరా పండుగలను పురస్కరించుకుని చీరలను అందజేశారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ సమాజంలో సగం జనాభా మహిళలేనని, మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం, గ్రామం, రాష్ట్రం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు.

డ్వాక్రా అంటేనే చంద్రబాబు అని, మహిళలు ఆర్థిక శక్తిగా ఎదిగేలా భారతదేశంలోనే తొలిసారిగా స్వయం సహాయక సంఘాల ఉద్యమాన్ని విస్తృత స్థాయిలో ముందుకు తీసుకెళ్లిన ఘనత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిదేనన్నారు. మహిళల పొదుపు శక్తిని సంఘటిత శక్తిగా మార్చి, బ్యాంకు రుణాలు, స్వయం ఉపాధి అవకాశాలు, ఆర్థిక స్వావలంబనకు మార్గం సుగమం చేశారని చెప్పారు.

డ్వాక్రా సంఘాల ద్వారా లక్షలాది మహిళలు చిన్న వ్యాపారాలు, పశుపోషణ, కుట్టు కేంద్రాలు, ఆహార ఉత్పత్తులు, హస్తకళలు, వ్యవసాయ అనుబంధ రంగాల్లో స్వయం ఉపాధి పొందుతూ కుటుంబ ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా మారారని వివరించారు. ఒకప్పుడు కుటుంబ అవసరాల కోసం ఇతరులపై ఆధారపడిన మహిళలు నేడు కుటుంబ ఆర్థిక నిర్ణయాల్లో కీలక పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు. డ్వాక్రా ఉద్యమ విజయాల్లో వీఓఏలు, వీఓబీల పాత్ర అత్యంత కీలకమని మంత్రి కొనియాడారు. గ్రామ స్థాయి సంఘాల సమన్వయం, సభ్యుల పొదుపులు, రుణాల పర్యవేక్షణ, ప్రభుత్వ పథకాల అమలు, ఆర్థిక పారదర్శకత విషయంలో వారు చేస్తున్న సేవలు ప్రశంసనీయమన్నారు.

డ్వాక్రా సీఏలు, ఆర్పీలకు తొలిసారిగా 3వేల రూపాయలతో గౌరవ వేతనాల వ్యవస్థను తీసుకువచ్చింది తెలుగుదేశం ప్రభుత్వమేనని, నేడు రూ.10 వేలు అందుకుంటున్నారని తెలిపారు. ఈ అంశంపై ఆ అసెంబ్లీలో ప్రస్తావించడంతో పాటు అప్పటి ఆర్థిక మంత్రి యనమల రామకృష్ణుడి దృష్టికి తీసుకెళ్లానని, అనంతరం చంద్రబాబు నాయుడిని కలిసి వారి పరిస్థితిని వివరించగా సానుకూలంగా స్పందించి అమలు చేసినట్లు చెప్పారు. మహిళలు ఎక్కడ గౌరవింపబడతారో అక్కడ దేవతలు సంచరిస్తారు.. అనే భారతీయ సంస్కృతి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతికి కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.

గతంలో డ్వాక్రా మహిళలు ఇళ్ల అరుగులపై, ఆలయాల వరండాల్లో సమావేశాలు నిర్వహిస్తున్న పరిస్థితులను చూసి స్వయం సహాయక సంఘాలకు సొంత భవనాలు ఉండాలనే లక్ష్యంతో పాలకొల్లు నియోజకవర్గంలో 67 డ్వాక్రా భవనాల నిర్మాణానికి శ్రీకారం చుట్టామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో పనులు నిలిచిపోయాయని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వాటిని పూర్తి చేయడానికి చర్యలు చేపట్టామని, ఇప్పటికే కొంతమేర నిధులు కూడా మంజూరయ్యాయని వెల్లడించారు. డ్వాక్రా మహిళలకు ఏ సమస్య వచ్చినా మీ కుటుంబంలో ఒక సభ్యుడిగా తీర్చేందుకు ఎప్పుడు అండగా ఉంటానని మంత్రి నిమ్మల తెలిపారు.

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి క్లిష్టంగా ఉన్నప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకెళ్తున్నామని మంత్రి అన్నారు. ప్రభుత్వ నిధులతో పాటు వివిధ పరిశ్రమలు, సంస్థల సీఎస్ఆర్ నిధులను సమీకరించి శ్మశానాల అభివృద్ధి, విద్యార్థులకు ఉచిత సైకిళ్ల పంపిణీ వంటి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు.

ప్రస్తుతం కూటమి ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. పెన్షన్ల పెంపు, తల్లికి వందనం, అన్న క్యాంటీన్లు, ఏడాదికి మూడు ఉచిత వంటగ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వంటి పథకాలు ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరుస్తున్నాయని చెప్పారు.

మహిళల చేతిలో పొదుపు పుస్తకం ఉంటే కుటుంబానికి భరోసా, గ్రామానికి అభివృద్ధి, రాష్ట్రానికి ఆర్థిక బలం లభిస్తుందనే లక్ష్యంతో ప్రారంభమైన డ్వాక్రా ఉద్యమం నేడు లక్షలాది కుటుంబాల జీవితాల్లో వెలుగులు నింపుతోందని మంత్రి నిమ్మల రామానాయుడు పేర్కొన్నారు.

తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు మాట్లాడుతూ రాజకీయ నాయకులు అంటే ఎన్నికల సమయంలోనే కనిపిస్తారని ప్రజల్లో ఉండే భావనను ఎల్లప్పుడూ ప్రజలతో మమేకమవుతు పూర్తిగా మార్చివేసిన నాయకుడు మంత్రి నిమ్మల రామానాయుడు అని తెలిపారు. రెండేళ్ల క్రితం విజయవాడ నగరం బుడమేరు ముంపునకు గురైనప్పుడు రాత్రింబవళ్లు గట్టుపైనే ఉండి ముంపు నివారణ పనులను దగ్గరుండి చేయించారంటూ కొనియాడారు

కూటమి నాయకులు కోడి విజయభాస్కర్, పెచ్చెట్టి బాబు, గండేటి వెంకటేశ్వరరావు, బోనం చిన్నబాబు , కర్నేన గౌరు నాయుడు, జక్కంపూడి కుమార్, రియా, పాముల రజనీ కుమార్, పొట్నూరి శ్రీనివాస్, ఇంటి శ్రీరాముడు, పీతల శ్రీనివాస్, కొల్లి కొండ ప్రసాద్, ధనాన్ని సూర్యప్రకాష్, దాసరి రత్నం రాజు, పాలవలస తులసిరావు, మేడిది జాన్ రాజు , కలిదిండి రామచంద్ర రాజు, దొడ్డ ఏడుకొండలు, మండేల రాంప్రసాద్, సత్యనారాయణ రాజు, నెక్కంటి ఆదినారాయణ, కిలారి రామారావు, వరద శేషు, తదితరులు, పెద్ద సంఖ్యలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

# నెల్లూరు విద్యా విప్లవంలో మరో ముందడుగు

- పేదల కోసం మరో అంతర్జాతీయ ప్రమాణాల పాఠశాలకు శ్రీకారం
- రూ.39 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మంత్రి నారాయణ శంకుస్థాపన
- 2 వేల మంది పేద విద్యార్థులకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్య అందిస్తామన్న మంత్రి



నెల్లూరు (చైతన్యరథం): నెల్లూరు సిటీ నియోజకవర్గంలో విద్యా విప్లవానికి మరో అడుగు పడింది. పేద విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే లక్ష్యంతో వెంకటేశ్వరపురం టిడ్కో ఇళ్ల ప్రాంగణంలో మరో అధునాతన పాఠశాల నిర్మాణానికి రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖల మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శ్రీకారంచుట్టారు. రూ.39 కోట్ల సీఎస్ఆర్ నిధులతో మూడున్నర ఎకరాల విస్తీర్ణంలో నిర్మించనున్న ఈ పాఠశాల భవనానికి పండుగ వాతావరణంలో శనివారం మంత్రి శంకుస్థాపన చేశారు. పాఠశాల కోసం అధికారులు రూపొందించిన ప్రణాళిక ప్రకారం 40 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో జీ ప్లస్ 1 భవనం, 43 తరగతి గదులు ఏర్పాటు కానున్నాయి. విద్యార్థులకు అన్ని సౌకర్యాలతో పాటు స్విమ్మింగ్ పూల్, వివిధ క్రీడలకు అవసరమైన వసతులతో కూడిన స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి ప్రకటించారు. శంకుస్థాపనకు విచ్చేసిన మంత్రి నారాయణపై విద్యార్థులు పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు.

ఈ సందర్భంగా మంత్రి నారాయణ మాట్లాడుతూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆలోచనలకు, సీఎం చంద్రబాబు నాయుడి విజన్ కు అనుగుణంగా వీఆర్ హైస్కూల్ తరహాలో నెల్లూరు నగరంలో మరో 17 ప్రభుత్వ పాఠశాలలను సుమారు రూ.300 కోట్లతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. తాను వీఆర్ హైస్కూల్‌లో చదివి, అదే కాలేజ్‌లో నెలకు రూ.120 జీతానికి పనిచేశానని గుర్తుచేశారు. తాను కూడా ఒకప్పుడు పేదరికాన్ని అనుభవించానని, తాటాకు గుడిసెలో పుట్టి పెరిగానన్నారు. తల్లిదండ్రుల ప్రోత్సాహంతో చదువుకుని అంచెలంచెలుగా ఎదిగానని తెలిపారు. తన లాంటి ఇబ్బందులు పేద పిల్లలకు రాకూడదనే ఉద్దేశంతో ప్రభుత్వ పాఠశాలలను ఆధునీకరిస్తున్నానన్నారు. గత ప్రభుత్వం వీఆర్ హైస్కూల్‌ను మూసివేసిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.17 కోట్లతో అంతర్జాతీయ స్థాయిలో పాఠశాలను అభివృద్ధి చేశామని చెప్పారు. వీఆర్ హైస్కూల్‌లో విద్యార్థులకు అవసరమైన సదుపాయాలను తన పిల్లలు కల్పిస్తున్నారని, బస్సుల నిర్వహణ, స్నాక్స్‌ను నారాయణ విద్యాసంస్థల నుంచే అందిస్తున్నామని తెలిపారు. ఆ స్ఫూర్తితో ఇతర పాఠశాలల అభివృద్ధికి కూడా దాతలు ముందుకొచ్చారని చెప్పారు. టిడ్కో ప్రాంగణంలోని పాఠశాలలో 2 వేల మంది పేద విద్యార్థులకు అడ్మిషన్లు కల్పిస్తామని, వారికి కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందిస్తామని ప్రకటించారు.

### భగత్‌సింగ్ కాలనీ వాసులకు శాశ్వత పట్టాలు

టిడ్కో ప్రాంగణంలో జరిగిన కార్యక్రమంలో మంత్రి నారాయణ భగత్‌సింగ్ కాలనీ వాసుల సమస్యను కూడా ప్రస్తావించారు. సుమారు 20 ఏళ్లుగా ఎదురుచూస్తున్న సమస్యకు పరిష్కారం చూపుతూ 1,400 కుటుంబాలకు శాశ్వత పట్టాలు ఇప్పించామని తెలిపారు. సిటీ లో ఐదువేల మందికి శాశ్వత పట్టాలు ఇప్పించటమే లక్ష్యమన్నారు. సర్వేపల్లి కాలువకట్ట పై నివసిస్తున్న 1215 కుటుంబాలకు శాశ్వత పట్టాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదం తెలిపిందన్నారు. జాఫర్ సాహెబ్ కాలువకట్ట వాసుల సమస్యని కూడా పరిష్కరిస్తామని తెలిపారు. గత గొడ్డలి ప్రభుత్వం టిడ్కో ఇళ్ల విషయంలో కూడా గందరగోళం సృష్టించిందని విమర్శించారు.

మంత్రి కుమార్తె పొంగూరు షరణి మాట్లాడుతూ తన తండ్రి నారాయణ విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తారన్నారు. పేదరికం నుంచి వచ్చిన ఆయన పేదల కష్టాలను స్వయంగా అనుభవించారని, అందుకే పేద పిల్లలకు విద్యను ఆస్తిగా అందించాలనే సంకల్పంతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. ఇప్పటికే మూడు ప్రభుత్వ పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో సిద్ధం చేశామని, దేశంలోనే ప్రత్యేకంగా నిలిచేలా పాఠశాలలను తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. తనను కూడా ఈ కార్యక్రమాల్లో భాగస్వామిని చేయడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు.

టీడీపీ అబ్జర్వర్ గురవారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలు మారిపోతున్నాయని అన్నారు. విద్యాశాఖా మంత్రి లోకేష్ ఆలోచనలకు అనుగుణంగా ప్రభుత్వ హైస్కూళ్లను ఆధునికంగా తీర్చిదిద్దుతున్నారని కొనియాడారు.

డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్ మాట్లాడుతూ పేదలు నివసించే ప్రాంతంలో అంతర్జాతీయ ప్రమాణాలతో పాఠశాలను నిర్మించడం అభినందనీయమన్నారు. ఇలాంటి పాఠశాలలో చదవాలంటే ప్రైవేటు రంగంలో లక్షల రూపాయలు ఫీజులు చెల్లించాల్సి ఉంటుందని, అలాంటి కార్పొరేట్ స్థాయి విద్యను పేద పిల్లలకు ఉచితంగా అందించేందుకు మంత్రి నారాయణ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.

మేయర్ సుజాత మాట్లాడుతూ మంత్రి నారాయణ చేపడుతున్న విద్యా యజ్ఞంలో భాగస్వామి కావడం అదృష్టంగా భావిస్తున్నానన్నారు. నిరుపేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఆయన బాటలు వేస్తున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎంఈఓ తిరుపాల్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ విజేతారెడ్డి, టీడీపీ కో–ఆప్షన్ సభ్యుడు జమీర్, క్లస్టర్ జహీర్, ప్రెసిడెంట్ షాహీద్ ,సిటీ టీడీపీ మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి తదితరులు పాల్గొన్నారు.

# యాభై ఏళ్ల భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం

- **కోటబొమ్మాళి మండలంలో 4,500 మంది రైతులకు పాస్ పుస్తకాలు పంపిణీ చేసిన మంత్రి అచ్చెన్నాయుడు**
- **రైతుల భూ హక్కులకు కూటమి ప్రభుత్వం భరోసా ఇస్తోందని స్పష్టీకరణ**
- **రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు, భూ రికార్డుల్లో తప్పులకు తావులేకుండా చర్యలు**
- **రూ.624 కోట్లతో టెక్కలి నియోజకవర్గంలోని 365 గ్రామాలకు తాగునీటి పథకం మంజూరు**
- **గ్రామీణ పేదలకు మూడు సెంట్ల ఇళ్ల స్థలాలు.. అర్హులందరికీ రాజకీయాలకు అతీతంగా పింఛన్లు**
- **ముంపుతో పంటలు నష్టపోయిన రైతులను ఆదుకుంటాం.. పంటల రక్షణకు శాస్త్రవేత్తల సేవలు**



కోటబొమ్మాళి/శ్రీకాకుళం (చైతన్యరథం): తరతరాలుగా భూములను సాగు చేసుకుంటున్నా హక్కుపత్రాలు లేక ఇబ్బందులు పడుతున్న రైతులకు న్యాయం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. యాభై ఏళ్లుగా పరిష్కారానికి నోచుకోని భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ప్రత్యేక చర్యలు చేపట్టామని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గం కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొని రైతులకు పాస్‌పుస్తకాలు అందజేశారు. ఈ సందర్భంగా భూ హక్కుల పరిరక్షణ, పేదల సంక్షేమం, సాగు-తాగునీటి పథకాలు, నియోజకవర్గ అభివృద్ధిపై మాట్లాడారు.

భూములు రైతుల ఆధీనంలో ఉన్నప్పటికీ రికార్డుల్లో అగ్రహారం, దేవాదాయ, తదితర వర్గీకరణలతో నమోదై ఉండటం, యాజమాన్య వివరాల్లో సమస్యల కారణంగా అనేక కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని మంత్రి పేర్కొన్నారు. ఇటువంటి గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, సమస్యలను పరిష్కరించి అర్హులైన రైతులకు హక్కుపత్రాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అసలైన భూ యజమానుల హక్కులకు భరోసా కల్పించేలా రాజముద్రతో పట్టాదారు పాస్‌పుస్తకాలు అందిస్తున్నామని వివరించారు. ఒకరోజు ఆలస్యమైనా వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, ఒకరి భూమి మరొకరి పేరుతో నమోదయ్యే పరిస్థితి ఉండకూడదని రెవెన్యూ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.

ఇటీవల నందిగాం మండలంలో సుమారు 150 మందికి భూ హక్కులు కల్పించి పట్టాదారు పాస్‌పుస్తకాలు అందజేశామని అచ్చెన్నాయుడు గుర్తుచేశారు. ప్రస్తుత కార్యక్రమానికి సంబంధించిన సుమారు నాలుగు వేల మంది రైతుల భూ సమస్యల్లో 98 శాతం పరిష్కరించినట్లు చెప్పారు. మిగిలిన సమస్యలను కూడా పరిష్కరించేందుకు అధికారులు కృషి చేయాలని సూచించారు. భూ సమస్యలు ఉన్నవారు వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని, రైతులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి లేకుండా చూడాలని ఆదేశించారు.

### 4,500 మందికి పాస్‌పుస్తకాలు పంపిణీ

మండలంలోని పట్టుపురం గ్రామంలో 1,301 మంది, విశ్వనాథపురంలో 749 మంది, ఎలమంచిలిలో 1,350 మంది, గంగరాంలో 459 మంది, నిమ్మాడలో 731 మంది రైతులకు పట్టాదారు పాస్‌పుస్తకాలు పంపిణీ చేశారు. సొంత ఇల్లు లేని అర్హులైన పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు సెంట్ల చొప్పున ఇళ్ల స్థలాలు అందించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాలను అమలు చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ భూములు అందుబాటులో ఉన్నచోట వాటిని గుర్తించి పట్టాలు ఇవ్వాలని, అవసరమైన చోట భూమిని కొనుగోలు చేసి పేదలకు ఇళ్ల స్థలాలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఒక సెంటు స్థలంతో పేదల గృహ అవసరాలు ఎలా తీరుతాయని ప్రశ్నించారు. పూర్వీకుల్లో ఎవరికైనా గతంలో ఇల్లు లేదా పట్టా వచ్చిందనే కారణంతో ప్రస్తుత దరఖాస్తుదారులకు ఎదురవుతున్న అర్హత సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు వెల్లడించారు.

ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్‌ను రూ.3 వేల నుంచి రూ.4 వేలకు పెంచామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. కొత్త పింఛన్ల కోసం దరఖాస్తులు స్వీకరించిన ఎనిమిది రోజుల్లోనే సుమారు 15 లక్షల దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. వాటిలోని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రాజకీయాలకు అతీతంగా పింఛన్లు అందించే దిశగా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందన్నారు. పేదలకు సంక్షేమ ఫలాలు అందించడంలో వారి అర్హతే ప్రామాణికమని స్పష్టం చేశారు.

టెక్కలి నియోజకవర్గ ప్రజల తాగునీటి కష్టాలను శాశ్వతంగా తొలగించేందుకు రూ.624 కోట్లతో మంచినీటి పథకం మంజూరైందని మంత్రి వెల్లడించారు. నియోజకవర్గంలోని 365 గ్రామాల్లో ప్రతి ఇంటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలనేది తన సంకల్పమన్నారు. హీరమండలం రిజర్వాయర్ నుంచి నీటిని తీసుకువచ్చి, గ్రామాల్లో ఓవర్‌హెడ్ ట్యాంకుల ద్వారా ఇంటింటికీ సరఫరా చేసేలా పథకాన్ని చేపడుతున్నట్లు వివరించారు. వేసవిలో బోర్లు, బావులు ఎండిపోయి మహిళలు నీటి కోసం పడుతున్న ఇబ్బందులకు ముగింపు పలికేలా రెండేళ్లలో ఈ పథకాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

వంశధార జలాలను సమర్థంగా వినియోగించుకునేందుకు నేరడి బ్యారేజీ నిర్మాణం కీలకమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. దీర్ఘకాలంగా ఉన్న అంతర్రాష్ట్ర సమస్య పరిష్కారానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ప్రత్యేక చొరవ చూపుతున్నారని తెలిపారు. బ్యారేజీకి తొలుత రూ.600 కోట్లతో ఆమోదం లభించగా, డిజైన్లు, అంచనాల అనంతరం వ్యయం సుమారు రూ.1,100 కోట్లకు పెరిగిందని చెప్పారు. సవరించిన అంచనాలకు ఆమోదం తీసుకురావడానికి కృషి చేస్తామని, 2028 నాటికి బ్యారేజీ నిర్మాణం పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతామని వెల్లడించారు. సాగు, తాగునీటి వనరులను బలోపేతం చేసి శ్రీకాకుళం జిల్లాను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు.

ఇటీవల కురిసిన భారీ వర్షాలతో పంటలు ముంపునకు గురైన రైతులు ఆందోళన చెందవద్దని మంత్రి భరోసా ఇచ్చారు. సంతబొమ్మాళి మండలంలోని ముంపు ప్రాంతాల్లో పర్యటించి పరిస్థితిని పరిశీలించానని, తరచూ ముంపు తలెత్తడానికి గల కారణాలను గుర్తించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు. వ్యవసాయ అధికారులు ప్రతి బాధిత రైతు పొలాన్ని పరిశీలించి, పంట నష్టాన్ని నమోదు చేసి ప్రభుత్వానికి నివేదికలు సమర్పించాలని ఆదేశించినట్లు చెప్పారు. నష్టపోయిన రైతులకు పరిహారం అందించి ఆదుకుంటామని హామీ ఇచ్చారు.

ముంపునకు గురైన వరి పంటను సాధ్యమైనంత వరకు కాపాడేందుకు వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలను జిల్లాకు పంపించాలని వైస్‌చాన్స్‌లర్‌ను ఆదేశించినట్లు అచ్చెన్నాయుడు తెలిపారు. పొలాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి, పంట పరిస్థితిని బట్టి శాస్త్రవేత్తలు సూచించే చర్యలు చేపట్టాలని రైతులకు సూచించారు. పంటను తిరిగి కోలుకునేలా చేసేందుకు ఉన్న అవకాశాలను పరిశీలిస్తున్నామన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల వైవిధ్యంపై దృష్టి పెట్టాలని, ఆయిల్‌పామ్, మొక్కజొన్న వంటి ప్రత్యామ్నాయ పంటల సాగును పరిశీలించాలని కోరారు. ఆయిల్‌పామ్ సాగుకు మొక్కలు, డ్రిప్ తదితర సదుపాయాలు అందించేందుకు కంపెనీలు ముందుకు వస్తున్నాయని, స్థానిక నాయకులు ముందుగా సాగు చేపట్టి రైతులకు ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు.

2019-24 మధ్య రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందని, గ్రామాల్లో రహదారులు, మౌలిక వసతులు నిర్లక్ష్యానికి గురయ్యాయని మంత్రి విమర్శించారు. తీవ్రమైన ఆర్థిక ఇబ్బందుల మధ్య అధికారంలోకి వచ్చినప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనుభవం, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహకారంతో అభివృద్ధి, సంక్షేమాన్ని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్నామని పేర్కొన్నారు. రహదారులు, సాగునీరు, తాగునీరు, పేదల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తూ ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు.

అధికారాలు, పదవులు శాశ్వతం కావు. అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు చేసిన మంచి పనులే గుర్తుండిపోతాయి. నాకు లభించిన అధికారాన్ని టెక్కలి నియోజకవర్గం, శ్రీకాకుళం జిల్లా, ఉత్తరాంధ్ర అభివృద్ధికి వినియోగిస్తున్నానని అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. గత వైసీపీ పాలనలో తప్పుడు కేసులు, కక్షసాధింపులు, భూములు లాక్కోవడం వంటి చర్యలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేశారని ఆరోపించారు. ప్రజలు తనను ఆరుసార్లు శాసన సభ్యుడిగా గెలిపించారని, వారి నమ్మకాన్ని నిలబెట్టుకునేలా 2029 నాటికి చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను పూర్తి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నానన్నారు. తాము చేసిన అభివృద్ధిపై ఏ ప్రశ్నకైనా సమాధానం చెప్పేందుకు సిద్ధమని ప్రకటించారు.

కోటబొమ్మాళి మండల పరిషత్ కార్యాలయాన్ని నెల రోజుల్లో ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశించినట్లు మంత్రి తెలిపారు. కార్యాలయ నిర్వహణను మెరుగుపరచడంతో పాటు ప్రాంగణాన్ని పార్కు తరహాలో ఆహ్లాదకరంగా అభివృద్ధి చేయాలని సూచించారు. కోటబొమ్మాళి కొత్తమ్మ తల్లి ఉత్సవాలను అధికారికంగా నిర్వహిస్తామని ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని, ఈ ఏడాది మరింత వైభవంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చామన్నారు. పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని సమర్థంగా నిర్వహించిన ఆర్డీవో శ్రీ కృష్ణమూర్తి, తహసీల్దార్, రెవెన్యూ సిబ్బందిని మంత్రి అభినందించారు.

కార్యక్రమంలో పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు కింజరాపు హరివర ప్రసాద్, రెవెన్యూ, విద్యుత్ శాఖల అధికారులు, రైతులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేయాలి

**- తిరుపతి జిల్లా జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి డా.నూకసాని బాలాజీ పిలుపు**

**- కూటమి పార్టీల సమన్వయ కమిటీ సమావేశం**



తిరుపతి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి పార్టీలు సమష్టిగా కృషి చేసి ఘన విజయం సాధించాలని తిరుపతి జిల్లా జిల్లా ఎన్నికల ఇన్‌చార్జి, టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు డా. నూకసాని బాలాజీ పిలుపు ఇచ్చారు. తిరుపతిలోని పార్లమెంట్ నియోజవర్గ కార్యాలయంలో వెంకటగిరి, సూళ్లూరుపేట, నాయుడుపేట, శ్రీకాళహస్తి మున్సిపాలిటీల క్లస్టర్ ఇన్‌చార్జీలతో శనివారం సమన్వయ సమావేశం నిర్వహించారు. డా. నూకసాని బాలాజీ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తిరుపతి పార్లమెంట్ అధ్యక్షురాలు పనబాక లక్ష్మి, తిరుపతి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి జేబీ శ్రీనివాసు, జనసేన, బీజేపీ నాయకులు పాల్గొన్నారు. రానున్న మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ప్రతి డివిజన్‌లో సమర్థులైన అభ్యర్థులను గుర్తించి, ఒక్కో డివిజన్‌కు ముగ్గురు అభ్యర్థుల వివరాలు, వారి పూర్తి ప్రొఫైల్స్‌ను సిద్ధం చేసి అందించాలని క్లస్టర్ ఇన్‌చార్జిలకు సూచించారు. ఈ సందర్భంగా డా. నూకసాని మాట్లాడుతూ ప్రతి క్లస్టర్ ఇన్‌చార్జి తమ పరిధిలోని యూనిట్ ఇన్‌చార్జీలతో సమన్వయం చేసుకుని, స్థానికంగా ప్రజాదరణ, పార్టీ పట్ల నిబద్ధత, సామర్థ్యం ఉన్న అభ్యర్థులను గుర్తించి వారి వివరాలను సేకరించాలని సూచించారు. అదేవిధంగా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి డివిజన్‌లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలన్నారు. ఎన్నికల కార్యక్రమాలను ఇప్పటి నుంచే చురుకుగా ప్రారంభించి, క్షేత్రస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని క్లస్టర్, యూనిట్ ఇన్‌చార్జీలకు సూచించారు.

అనంతరం తిరుపతి కార్పొరేషన్ ఎన్నికల్లో పోటీ చేయడానికి ఆసక్తి ఉన్న అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరించే కార్యక్రమం నిర్వహించారు. పోటీ చేయదలచిన అభ్యర్థులు తమ వివరాలు, ప్రొఫైల్స్‌ను పార్టీకి అందజేయాలని సూచించారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని క్షేత్రస్థాయిలో సమన్వయాన్ని పెంపొందిస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేయాలని సమావేశంలో పిలుపునిచ్చారు.

సమావేశంలో తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలకు సంబంధించి మూడు పార్టీల మధ్య సమన్వయం, సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపిక, ఎన్నికల నిర్వహణ తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు. కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా, సమన్వయంతో కలిసి పనిచేయాలని నిర్ణయించారు. ప్రతి డివిజన్‌లో మూడు పార్టీల శ్రేణుల మధ్య పరస్పర సహకారం, సమన్వయం ఉండేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. రాష్ట్ర సమన్వయ కమిటీ నిర్ణయించే సీట్ల కేటాయింపును అనుసరించి, సంబంధిత పార్టీలు తమకు కేటాయించిన డివిజన్లలో అభ్యర్థుల ఎంపికపై నిర్ణయం తీసుకోవాలని సమావేశంలో చర్చించారు. తిరుపతి కార్పొరేషన్ ఎన్నికలను మూడు పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని, కూటమి అభ్యర్థుల విజయానికి నాయకులు,కార్యకర్తలు సమష్టిగా కృషిచేయాలని నిర్ణయించారు.ప్రజాస్వామ్య పరిరక్షణ,అభివృద్ధి, సుపరిపాలన లక్ష్యంగా కూటమి పార్టీలన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు.

# బీసీ రిజర్వేషన్లు తగ్గించి ద్రోహం చేసింది వైసీపీనే

- వైసీపీ హయాంలో 24 శాతానికి తగ్గించటంతో 16,400 పదవులు దూరం
- 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడిన కూటమి ప్రభుత్వం
- తగ్గించిన 10 శాతం రిజర్వేషన్లను తిరిగి పెంచుతున్నాం
- బీసీ రిజర్వేషన్ల అమలుకు ప్రత్యేక కమిషన్ ఏర్పాటు
- స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లతోనే ముందుకు వెళ్తాం
- టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం



అమరావతి (చైతన్యరథం): బీసీ రిజర్వేషన్లు తగ్గించి బీసీలను వెన్నుపోటు పొడిచిన నీచ చరిత్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీదేనని టీడీపీ జాతీయ ఉపాధ్యక్షుడు రెడ్డి సుబ్రహ్మణ్యం ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం బీసీలకు బాసటగా నిలుస్తూ స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం బీసీల కోసం చిత్తశుద్ధితో పనిచేస్తోందని తెలిపారు. శనివారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఒడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ బీసీలు సమాజంలో సగభాగానికి పైగా ఉన్నారన్నారు. దేశంలోనూ, రాష్ట్రంలోనూ 50 శాతానికి పైగా ఉన్న బీసీలకు ఒక గుర్తింపు వచ్చిందంటే తెలుగుదేశం పార్టీ పెట్టిన తర్వాత, ఆ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతేనని పేర్కొన్నారు. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినా బీసీలకు రాజకీయ స్వాతంత్ర్యం, గుర్తింపు నందమూరి తారక రామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన తర్వాతే వచ్చిందన్నారు. ఇది తిరుగులేని సత్యమని, ఇందులో ఎవరికీ ఎలాంటి సందేహం ఉండాల్సిన అవసరం లేదన్నారు. బీసీలు రాజ్యాధికార దిశగా ఎదగాలని ఆలోచించి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు కల్పించింది నందమూరి తారక రామారావేనని రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. ఎన్టీఆర్ తీసుకొచ్చిన రిజర్వేషన్లను తెలుగుదేశం పార్టీ కొనసాగిస్తూ 34 శాతం వరకు తీసుకెళ్లిందని తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉమ్మడి రాష్ట్రం నుంచీ బీసీల కోసం గొప్పగా ఆలోచిస్తూ ముందుకు వెళు్తన్నారన్నారు. ఎన్టీఆర్ రిజర్వేషన్లు ప్రవేశపెడితే వాటిని 34 శాతం వరకు తీసుకెళ్లింది చంద్రబాబు నాయుడేనని స్పష్టం చేశారు.

**24 శాతానికి తగ్గించింది వైసీపీనే**

34 శాతం బీసీ రిజర్వేషన్లను 24 శాతానికి తగ్గించిన చరిత్రహీన పార్టీ వైసీపీ అని విమర్శించారు. ఇప్పుడు ఆ పార్టీ నేతలు విచిత్రంగా మాట్లాడుతున్నారని అన్నారు. 34 శాతం రిజర్వేషన్లకు కట్టుబడి ఉన్నామని, బీసీలకు అండదండలుగా ఉంటామని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రెస్‌మీట్ పెట్టి మాట్లాడుతున్నారని, అయితే ఆ మాటలు మనసులోనుంచి వచ్చినవి కావని తప్పుబట్టారు. పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, వైసీపీ నాయకుడు జగన్మోహన్ రెడ్డిని తాను సూటిగా అడుగుతున్నానని.. బీసీలపై నిజమైన చిత్తశుద్ధి ఉంటే స్థానిక సంస్థల్లో బీసీలకు ఉన్న 34 శాతం రిజర్వేషన్లను అన్యాయం చేసి 24 శాతానికి తగ్గించింది మీరు కాదా అని ప్రశ్నించారు. బీసీలకు అన్యాయం చేసి 16,400 రాజకీయ పదవులు కోల్పోయేలా చేసిన మీరు ఇప్పుడు మళ్లీ బీసీల గురించి మాట్లాడటం ఏమిటని రెడ్డి సుబ్రహ్మణ్యం నిలదీశారు.

**తగ్గించిన 10 శాతం తిరిగి పెంచుతున్నాం**

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఒకటే మాట చెప్పారని రెడ్డి సుబ్రహ్మణ్యం తెలిపారు. వైసీపీ ప్రభుత్వం బీసీలకు అన్యాయం చేసి తగ్గించిన 10 శాతం రిజర్వేషన్లను తాము అధికారంలోకి వస్తే తిరిగి పెంచి 34 శాతానికి తీసుకువెళ్తామని హామీ ఇచ్చామని, ఆ మాటకు కట్టుబడి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రక్రియ ప్రారంభించామని చెప్పారు. బీసీ రిజర్వేషన్ల కోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసి శాస్త్రీయంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు జీవో కూడా విడుదల చేశామని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీరాజ్ వ్యవస్థలో, పట్టణ ప్రాంతాల్లో పురపాలక సంస్థల పరిధిలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకుంటోందన్నారు.

**న్యాయపోరాటంలోనూ బీసీల పక్షాన ప్రభుత్వం**

స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్లను అమలు చేయాలని ప్రభుత్వం ఆలోచిస్తుంటే కుట్రలు, కుతంత్రాలతో తమ వ్యక్తులను న్యాయస్థానాలకు పంపించి అడ్డుకోవాలని ప్రయత్నించింది వైసీపీనే కాదా అని రెడ్డి సుబ్రహ్మణ్యం ప్రశ్నించారు. అయితే కూటమి ప్రభుత్వం చిత్తశుద్ధితో బీసీ రిజర్వేషన్ల అమలుకు కట్టుబడి న్యాయస్థానాల్లో కూడా పోరాడుతోందని తెలిపారు. బీసీల పక్షాన నిలబడేందుకు సుప్రీంకోర్టు న్యాయవాదులను తీసుకువచ్చి 34 శాతం రిజర్వేషన్లు అమలయ్యేలా ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న ఈ చర్యలు వైసీపీ నేతలకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత బీసీలకు రాజకీయ గుర్తింపు, రిజర్వేషన్లు తీసుకువచ్చిన ఘనత తెలుగుదేశం పార్టీదేనని అన్నారు. ఇప్పుడు ఆ రిజర్వేషన్లను తగ్గించి, మళ్లీ బీసీలపై ప్రేమ ఉన్నట్లు వైసీపీ నేతలు నాటకాలు ఆడుతున్నారని విమర్శించారు. తగ్గించిన 10 శాతం రిజర్వేషన్లను తిరిగి పెంచేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలే తమ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు.

**బీసీలపై రాజకీయ పునాదులు వేసుకుంది మీరే**

బీసీల గురించి వైసీపీ నేతలు మాట్లాడటం చాలా విడ్డూరంగా ఉందని రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. జింకా వెంకట నరసయ్య అనే బీసీ వ్యక్తి దగ్గర మైన్స్ లాక్కొని రాజకీయాలు ప్రారంభించి, బీసీల పునాదులపై రాజకీయాలు చేసింది వైఎస్ కుటుంబం కాదా అని ప్రశ్నించారు. వైసీపీ నాయకుల ధనదాహానికి, అధికార దాహానికి ఎప్పుడూ బలవుతున్నది బీసీలేనని ఆరోపించారు. బీసీలను అణగదొక్కి, వారి మీద రాజకీయ పునాదులు ఏర్పాటు చేసుకుని కుట్రలు చేసింది మీరే కాదా అని ప్రశ్నించారు. జగన్మోహన్ రెడ్డి పక్కన ఏనాడైనా బీసీలను కూర్చోబెట్టిన దాఖలాలు ఉన్నాయా అని నిలదీశారు. వైసీపీలో చాలామంది బీసీలు ఎమ్మెల్యేలుగా గెలిచినా ఏనాడైనా తాడేపల్లి గడప తొక్కిన దాఖలాలు ఉన్నాయా, వారిని గడప దాటనిచ్చిన సందర్భాలు ఉన్నాయా అని ప్రశ్నించారు.


**34 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు**

ఎవరు ఏం చెప్పినా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం సమాజంలో సగానికి పైగా ఉన్న బీసీలకు రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్లు కల్పించి వారిని రాజకీయంగా నిలబెట్టేందుకు సిద్ధంగా ఉందని రెడ్డి సుబ్రహ్మణ్యం స్పష్టం చేశారు. ఇది కచ్చితంగా జరుగుతుందని అన్నారు. తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీలు, బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ అని పేర్కొన్నారు. బీసీలకు తెలుగుదేశం పార్టీ చేసిన మేలు ఏమిటి, వైసీపీ చేసిన నష్టం ఏమిటో చెప్పుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు. వైసీపీ నేతలు కూడా సమాధానం చెప్పడానికి సిద్ధంగా ఉన్నారా, చర్చకు రాగలరా అని పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డిని, ఆ పార్టీ నాయకులను ప్రశ్నించారు. బీసీలకు స్థానిక సంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా గుర్తింపు తీసుకువచ్చింది తెలుగుదేశం పార్టీయేనని రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. బీసీల గురించి మాట్లాడే అర్హత వైసీపీకి ఏమాత్రం లేదని స్పష్టం చేశారు.

**ఎన్టీఆర్ బాటలో చంద్రబాబు**

తెలుగుదేశం పార్టీ అంటేనే బీసీల పార్టీ, బీసీలు అంటేనే తెలుగుదేశం పార్టీ అని మరోసారి స్పష్టం చేశారు. నాడు నందమూరి తారక రామారావు బీసీలకు కల్పించిన స్థానాన్ని కొనసాగిస్తూ చంద్రబాబు ముందుకు తీసుకెళ్తున్నందుకు ఆయనను మన స్ఫూర్తిగా అభినందిస్తున్నామన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా వైసీపీ తగ్గించిన 10 శాతం రిజర్వేషన్లను తిరిగి పెంచి 34 శాతం రిజర్వేషన్లతో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం కల్పించి ఎన్నికలకు వెళ్లేందుకు కూటమి ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. బీసీలకు ద్రోహం చేసిన వారు, బీసీల పునాదులపై రాజకీయాలు చేసిన వారు ఈ విషయాన్ని గుర్తించాలని రెడ్డి సుబ్రహ్మణ్యం హెచ్చరించారు.

# మంగళగిరి ఎన్టీఆర్ భవన్‌లో అక్టోబర్ ప్రజా దర్బార్ షెడ్యూల్




అమరావతి (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో ప్రజా దర్బార్ (గ్రీవెన్స్) కార్యక్రమం కొనసాగుతోంది. శుక్రవారం, ఆదివారం మినహా మిగిలిన రోజుల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్లు, పార్టీ ముఖ్య నాయకులు ప్రజల నుంచి వినతులు స్వీకరిస్తున్నారు. ఈ క్రమంలో అక్టోబర్ నెల గ్రీవెన్స్‌కు సంబంధించిన షెడ్యూల్‌ను శనివారం విడుదల చేశారు. అక్టోబర్ 1న పేదల సేవలో భాగంగా పెన్షన్ల పంపిణీ, అక్టోబర్ 2న నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు, పార్టీ నాయకుల ఆధ్వర్యంలో గ్రీవెన్స్ కార్యక్రమాలు, అక్టోబర్ 20న దసరా పండుగ సందర్భంగా ఎన్టీఆర్ భవన్‌లో ప్రజా దర్బార్ నిర్వహించబడదు. ప్రజలు, పార్టీ శ్రేణులు ఈ విషయాన్ని గమనించగలరు.

**అక్టోబర్ ప్రజా దర్బార్ షెడ్యూల్:**

- 03/10/2026: మంత్రి వంగలపూడి అనిత, APEWIDC చైర్మన్ రాజశేఖర్
- 05/10/2026: మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి, APCOGFL చైర్మన్ గండి బాబ్జి, APSRTC చైర్మన్ కొనకళ్ల నారాయణ
- 06/10/2026: మంత్రి ఎస్.సవిత, ఏపీ ఉమెన్స్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ పీతల సుజాత
- 07/10/2026: మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ డూండి రాకేష్
- 08/10/2026: మంత్రి కొండపల్లి శ్రీనివాస్, శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడిపూడి సత్తిబాబు
- 10/10/2026: మంత్రి వాసంశెట్టి సుభాష్, LIDCAP చైర్మన్ పిల్లి మాణిక్యాలరావు
- 12/10/2026: మంత్రి గొట్టిపాటి రవికుమార్, APIIC చైర్మన్ మంతెన రామరాజు
- 13/10/2026: మంత్రి కొల్లు రవీంద్ర, APSAM వైస్ చైర్మన్ మర్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి
- 14/10/2026: మంత్రి ఎన్.ఎం.డి. ఫరూఖ్, ఏపీ హౌసింగ్ బోర్డ్ చైర్మన్ బత్తుల తాతయ్య బాబు
- 15/10/2026: మంత్రి అనగాని సత్యప్రసాద్, ఏపీ టూరిజం కార్పొరేషన్ చైర్మన్ నూకసాని బాలాజీ యాదవ్
- 17/10/2026: APIDCL చైర్మన్ డేగల ప్రభాకర్, ఖాదీఖణా చైర్మన్ స్వామినాయుడు
- 19/10/2026: మంత్రి డా. డి.బి.వి. స్వామి, బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ బుచ్చి రాంప్రసాద్
- 21/10/2026: మంత్రి గుమ్మడి సంధ్యారాణి, పార్టీ కేంద్ర కార్యాలయ కార్యదర్శి పర్చూరి అశోక్ బాబు
- 22/10/2026: మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు, APTSL చైర్మన్ మన్నవ మోహనకృష్ణ
- 24/10/2026: మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి, వడ్డెర కార్పొరేషన్ చైర్మన్ మల్లెల ఈశ్వరరావు
- 26/10/2026: మంత్రి నిమ్మల రామానాయుడు, APSBOCWAC చైర్మన్ గొట్టిముక్కల రఘురామరాజు
- 27/10/2026: మంత్రి పొంగూరు నారాయణ, [illegible] చైర్మన్ వజ్జ బాబు రావు
- 28/10/2026: మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, APUFIDC పీలా గోవింద సత్యనారాయణ
- 29/10/2026: మంత్రి పయ్యావుల కేశవ్, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పీవీజీ కుమార్
- 31/10/2026: మంత్రి కొలుసు పార్థసారథి, దీూఖణాూ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు




జీఎస్టీ అమలును సమర్థవంతంగా నిర్వహించడంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న కృత్రిమ మేథ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్) ఆధారిత ఎండ్ టు ఎండ్ ట్యాక్స్ సొల్యూషన్స్ విధానం దేశంలోని పలు రాష్ట్రాలను ఆకట్టుకుంటోంది. ఈ విధానాన్ని తమ రాష్ట్రాల్లోనూ అమలు చేయడానికి ఆయా రాష్ట్రాలు ఆసక్తి కనబరుస్తున్నాయి. ఇందులో భాగంగా పలు రాష్ట్రాలకు చెందిన పన్నుల శాఖ ప్రతినిధుల బృందం ఏపీ వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ విధానాన్ని అధ్యయనం చేయడానికి రాష్ట్రానికి క్యూ కడుతున్నాయి. తాజాగా ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం కూడా తమ రాష్ట్రంలో ఏపీ మోడల్‌ను అమలు చేయడానికి ఆసక్తి వ్యక్తం చేస్తోంది. దీనికోసం ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర పన్నుల శాఖకు చెందిన ప్రతినిధి బృందం ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖను సందర్శించి ఆ శాఖ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ మోడల్‌ను అధ్యయనం చేస్తోంది.

## ఏఐ ఆధారిత జీఎస్టీ అమలులో

# ఏపీ మోడల్ అద్భుతం



- మేం కూడా యథాతథంగా మా రాష్ట్రంలో అమలు చేస్తాం
- ఆసక్తి ప్రదర్శించిన ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వం
- ఏపీ వాణిజ్య పన్నుల శాఖకు ప్రశంసలు
- ఛత్తీస్‌గఢ్‌కు సాంకేతిక సహకారం అందించాలని విజ్ఞప్తి

(అమరావతి-చైతన్యరథం)

ఛత్తీస్‌గఢ్ ఐఆర్ఎస్ ప్రత్యేక కమిషనర్ తరన్నుమ్ వర్మ నేతృత్వంలో జాయింట్ కమిషనర్ నరేంద్ర వర్మ, డిప్యూటీ కమిషనర్లు హేమంత్ సిన్హా, ప్రకాశ్ గుప్తే, అసిస్టెంట్ కమిషనర్ పూర్వ గుప్తే, సిస్టమ్ అనలిస్ట్ రిధిమా శర్మ లతో కూడిన ప్రత్యేక బృందం మూడు రోజుల పాటు ఏపీలో అధ్యయనం చేసింది. ఈ బృందానికి రాష్ట్ర వాణిజ్య పన్నుల శాఖ చీఫ్ కమిషనరు బాబు.ఎ సాదర స్వాగతం పలికారు. ఆంధ్రప్రదేశ్ అమలు చేస్తున్న ఏఐ ఆధారిత జీఎస్టీ ప్రత్యేకతలను వారికి వివరించారు. మూడు రోజుల పాటు ఈ బృందం ఐటీ, డేటా అనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లీగల్ ఏఐ, కేస్ మేనేజ్మెంట్, ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేతల నిరోధక వ్యవస్థ, ఆదాయ వృద్ధి, రిజిస్ట్రేషన్ ప్రక్రియలు, సాంకేతికత ఆధారిత క్షేత్రస్థాయి కార్యకలాపాల వంటి అంశాలపై చర్చలు జరపడంతో పాటు వాటిని అధ్యయనం చేశారు.

తొలి రోజు ఐటీ, డీఏసీ విభాగంలో వాణిజ్య పన్నుల శాఖ అమలు చేస్తున్న ఐటీ, డేటా అనలిటిక్స్, ఏఐ కార్యక్రమాలపై ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందానికి అవగాహన కల్పించారు. లీగల్ విభాగంలో ఆధ్వర్యంలో కేస్ మేనేజ్మెంట్, లిటిగేషన్ ట్రాకింగ్ న్యాయపరమైన కేసుల నిర్వహణలో ఏఐ వినియోగంపై సోదాహరణంగా వివరించారు.

రెండో రోజు ఎన్‌ఫోర్స్‌మెంట్, పన్ను ఎగవేత నిరోధక చర్యలు, ఆదాయ ధోరణులు, ఆదాయ వృద్ధి వ్యూహాలు, సెంట్రల్ రిజిస్ట్రేషన్ యూనిట్ (సీఆర్‌యూ) పనితీరుపై ప్రతినిధి బృందానికి వివరించారు. క్షేత్రస్థాయి పర్యటనలు, వాహనాల తనిఖీల కోసం రూపొందించిన మొబైల్ అప్లికేషన్లను, వాటి పనితీరు గురించి వివరించారు.

ఏపీ వాణిజ్య పన్నుల శాఖ ప్రధాన కమిషనర్ బాబు మాట్లాడుతూ జీఎస్టీ చట్టం అమలులో కృత్రిమ మేథ వినియోగిస్తున్న విధానాన్ని ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందానికి సమగ్రంగా వివరించారు. చట్టబద్ధమైన పన్నుల నిర్వహణ ప్రక్రియలో ఏఐ, అధునాతన డేటా అనలిటిక్స్‌ను అనుసంధానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను వివరించారు. డేటాను సమగ్రంగా విశ్లేషించడం ద్వారా అది క్షేత్రస్థాయిలో అధికారులకు సహకరించడమే కాకుండా నిర్దేశిత లక్ష్యాలు సాధించడానికి, పన్ను ఎగవేతలను నిరోధించడానికి కూడా ఏఐ ఎంతో ఉపయోగడపడుతుందని ఆయన వివరించారు.



చట్టబద్ధమైన నిర్ణయాలను మాత్రం సంబంధిత అధికారులే తీసుకుంటారని స్పష్టం చేశారు.

### జీఎస్టీ విచారణలో ఎండ్ టు ఎండ్ ఏఐ ఆధారిత పరిష్కారం

జీఎస్టీ కేసుల విచారణకు సంబంధించి ఏపీ వాణిజ్య పన్నుల శాఖ రూపొందించిన ఎండ్ టు ఎండ్ ఏఐ ఆధారిత పరిష్కారం ఛత్తీస్‌గఢ్ బృందాన్ని ప్రత్యేకంగా ఆకట్టుకుంది. ప్రమాదకరమైన, క్లిష్టతరమైన పన్ను చెల్లింపుదారులను గుర్తించడానికి రిస్క్ ప్రొఫైలింగ్, కేసుల ఎంపిక, కేసుల కేటాయింపు, డేటాలో వ్యత్యాసాలు, అనుమానాస్పద లావాదేవీల నమూనాలను గుర్తించడం, విచారణ విశ్లేషణతో పాటు జీఎస్టీ చట్టం, నిర్దేశిత విధానాలకు అనుగుణంగా చట్టబద్ధమైన నోటీసులు, సమాచార పత్రాలు, ఉత్తర్వుల ముసాయిదాలను రూపకల్పన వరకు సమస్తం ఏఐ సహకారంతోనే నిర్వహిస్తున్నామని బాబు వివరించారు. ఏఐని కేవలం డేటా విశ్లేషణ సాధనంగా కాకుండా, జీఎస్టీ పరిపాలనా ప్రక్రియ మొత్తంలో సమగ్ర నిర్ణయ సహాయక వ్యవస్థగా వినియోగిస్తున్నట్టు ఆయన వివరించారు. పన్ను చెల్లింపుదారుల సమాచారం, రిస్క్ సూచికలు, గుర్తించిన వ్యత్యాసాలు, చట్టబద్ధమైన నిబంధనలను ఒకే వ్యవస్థలో అనుసంధానం చేయడం ద్వారా కేసుల ఎంపిక నుంచి దర్యాప్తు విశ్లేషణ, సంబంధిత దశల్లో అవసనరమైన చట్టబద్ధ పత్రాల ముసాయిదాల తయారీ వరకు అధికారులకు ఈ వ్యవస్థ సహాయపడుతుందని, తుది పరిశీలన, ఆమోదం మాత్రం సంబంధిత సమర్ధ అధికారి ద్వారానే జరుగుతుందని వివరించారు.

### ఏపీ మోడల్‌ను మేం కూడా అమలు చేస్తాం

జీఎస్టీ నిర్వహణలో ఏఐని ఎండ్ టు ఎండ్ విధానంగా ఏపీ అమలు చేస్తున్న తీరును, రిస్క్ ఆధారిత కేసుల ఎంపిక, దర్యాప్తు, ముసాయిదాల తయారీ వంటి అంశాలను ఒకే సమగ్ర విధానంలో అనుసంధానం చేసి అమలు చేస్తున్న తీరును ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృందం ప్రశంసించింది. పన్నుల నిర్వహణలో ఏఐ వినియోగం వల్ల కలిగే ప్రస్తుత ప్రయోజనాలు, భవిష్యత్తు అవకాశాలపై రెండు రాష్ట్రాలకు చెందిన అధికారులు విస్తృతంగా చర్చించి అభిప్రాయలను పంచుకున్నారు. ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పన్నుల శాఖ అభివృద్ధి చేసిన ఏఐ ట్యాక్స్ సొల్యూషన్స్‌ను తమ రాష్ట్రంలో యథాతథంగా అమలు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని ఛత్తీస్‌గఢ్ ప్రతినిధి బృంధం తెలిపింది. దీనికి కావాల్సిన శిక్షణ, సామర్థ్య నిర్మాణంలో ఏపీ సహకారం కావాలని కోరింది.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా సమష్టిగా పనిచేయాలి

- అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి
- కూటమి సమన్వయంతో 100శాతం స్ట్రైక్ రేట్ సాధిస్తాం
- మంత్రులు పార్థసారథి, అనగాని సత్యప్రసాద్ వెల్లడి



విజయవాడ (చైతన్యరథం): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లి, రానున్న ఎన్నికల్లో 2024 లో సాధించిన 100 శాతం స్ట్రైక్ రేట్‌తో మెరుగైన ఫలితాలు సాధించడమే లక్ష్యంగా పనిచేస్తామని బాపట్ల పార్లమెంట్ ఎలక్షన్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం సందర్భంగా రాష్ట్ర గృహనిర్మాణం, సమాచార మరియు పౌరసంబంధాలశాఖ మంత్రి కొలుసు పార్థసారధి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు. విజయవాడ తాడిగడపలోని మంత్రి పార్థసారధి కార్యాలయంలో బాపట్ల పార్లమెంట్ ఎలక్షన్స్ కోఆర్డినేషన్ కమిటీ సమావేశం శనివారం జరిగింది. సమావేశం అనంతరం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మంత్రి పార్థసారధి మాట్లాడుతూ... 2024 తర్వాత ఆంధ్రప్రదేశ్‌లో గతంలో ఏ ప్రభుత్వం చేపట్టని విధంగా సంక్షేమం, మౌలిక వసతులు, వ్యవసాయం, యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన వంటి రంగాల్లో కూటమి ప్రభుత్వం అనేక కీలక కార్యక్రమాలను అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. ప్రజల్లో నమ్మకం కలిగించేలా రాష్ట్రంలో మార్పు తీసుకువచ్చామని, ఈ అభివృద్ధి ఫలాలను ప్రతి కుటుంబానికి చేరేలా కూటమి నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని ఆయన సూచించారు. కూటమి పార్టీల మధ్య ఎలాంటి అరమరికలు లేకుండా, గెలుపే లక్ష్యంగా, గెలుపే ధ్యేయంగా ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించినట్లు మంత్రి పేర్కొన్నారు. అవసరమైన చోట ఒక పార్టీ మరొక పార్టీకి సహకరిస్తూ, సమష్టి నిర్ణయాలతో ఎన్నికలను ఎదుర్కొంటామని తెలిపారు. కూటమి ఐక్యత, ప్రజా మద్దతు, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలే తమ విజయానికి ప్రధాన బలమని మంత్రి పార్థసారధి అన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాయని, రానున్న ఎన్నికల్లో పోటీ చేసే అర్హతపై ప్రజలే తగిన తీర్పు ఇస్తారని ఆయన పేర్కొన్నారు. తమ ఐదేళ్ల పాలనలో ఏమి చేశారో చెప్పుకోలేని పరిస్థితుల్లో జగన్మోహన్ రెడ్డి రౌడీ షీటర్స్, గంజాయి బ్యాచ్ లతో నిరసనలతో టీచర్స్ పై దాడులు చేయిస్తున్నారన్నారు.

**రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ మాట్లాడుతూ...**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. బాపట్ల జిల్లాకు చెందిన వివిధ పార్టీల నాయకులు, అబ్జర్వర్లు పాల్గొన్న సమావేశంలో రాబోయే ఎన్నికలకు సంబంధించి పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, ఇతర ప్రజాప్రతినిధులుగా పోటీ చేసే అభ్యర్థుల విజయానికి అనుసరించాల్సిన కార్యాచరణపై చర్చించారు. రాష్ట్రంలో గత నాలుగున్నర సంవత్సరాలుగా చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, ముఖ్యమంత్రి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు, గ్రామస్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాల్సిన అవసరం ఉందని మంత్రి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల ఫలాలను అర్హులైన ప్రజలకు చేరేలా క్షేత్రస్థాయిలో పార్టీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని మంత్రి కోరారు. స్థానిక పరిస్థితులను సమగ్రంగా అధ్యయనం చేసి, ప్రజలతో నిరంతరం మమేకమై వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగుతూ క్షేత్రస్థాయిలో సమన్వయంతో పనిచేస్తే ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించవచ్చని మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆన్ లైన్లో మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి, టీడీపీ శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మలతో పాటు ప్రత్యక్షంగా బీజేపీ ఎమ్మెల్సీ పోతుల సునీత, శాసన సభ్యులు మద్దులూరి మాలకొండయ్య, వివిధ పార్టీల ఇన్చార్జులు, కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు సకాలంలో గ్యాస్ అందించాలి... జాప్యం చేస్తే కఠిన చర్యలు



అరకు (చైతన్యరథం): ప్రజలకు సకాలంలో గ్యాస్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ (జీసీసీ) చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ ఆదేశించారు. పెదబయలు మండలంలోని జీసీసీ గ్యాస్ గోడౌన్, డీఆర్ డిపో, పెట్రోల్ బంక్‌తో పాటు జీసీసీ కార్యాలయాన్ని ఆయన సందర్శించి అక్కడి నిర్వహణ, గ్యాస్ నిల్వలు, సరఫరా, పంపిణీ తదితర అంశాలను పరిశీలించారు. అరకు నియోజకవర్గ ఇన్‌చార్జ్, ఏపీఎస్ఆర్టీసీ విజయనగరం జోనల్ చైర్మన్ దొన్ను దొరతో కలిసి కిడారి శ్రావణ్ కుమార్ ఆయా ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్యాస్ గోడౌన్‌లో నిల్వలు, సరఫరా పరిస్థితిపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఏజెన్సీ ప్రాంత ప్రజలకు గ్యాస్ సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. అవసరమైన మేరకు గ్యాస్ నిల్వలను అందుబాటులో ఉంచి, వినియోగదారులకు సకాలంలో పంపిణీ జరిగేలా చూడాలన్నారు. గ్యాస్ పంపిణీలో జాప్యం చేసినా, విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం డీఆర్ డిపో, పెట్రోల్ బంక్ నిర్వహణ తీరును పరిశీలించి, సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. గిరిజన ప్రాంత ప్రజలకు జీసీసీ ద్వారా అందుతున్న సేవల్లో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని, ప్రజలకు అవసరమైన నిత్యావసర సేవలను మరింత సమర్థవంతంగా అందించేందుకు అధికారులు, సిబ్బంది బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు.

# నగరంలో హెచ్‌ఏఎం నిధులు... రూ.300 కోట్లతో అభివృద్ధి పనులు

రాజమహేంద్రవరం (చైతన్యరథం): హెచ్‌ఏఎం నిధులతో నగరంలో రూ.300 కోట్లతో భారీ అభివృద్ధి పనులు చేపట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ వెల్లడించారు. రహదారులు, డ్రెయిన్లు, సెంట్రల్ మీడియన్లు, వీధి దీపాలు, పార్కులు తదితర మౌలిక వసతుల అభివృద్ధికి ఈ నిధులను వినియోగించనున్నారని వివరించారు. ఈ మేరకు కొత్తపేటలోని రౌతు తాతాలు కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడారు. గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల్లోనూ నగరంలోని అనేక ప్రాంతాల్లో గతంలో ఎదురయ్యే స్థాయిలో నీటిముంపు సమస్యలు తలెత్తకుండా చర్యలు చేపట్టామని తెలిపారు. సంవత్సరాలుగా ఉన్న సమస్యలను ఒక్కరోజులో పరిష్కరించడం సాధ్యం కాదని, ఒక్కో ప్రాంతాన్ని గుర్తించి శాశ్వత పరిష్కారం దిశగా పనులు చేపడుతున్నామని చెప్పారు. బోధి స్కూల్ ప్రాంతంలో గతంలో వర్షం పడితే తీవ్రంగా నీరు నిలిచిపోయేదన్నారు. ఈ సమస్య పరిష్కారానికి కల్వర్టు విస్తరణ, రోడ్డు ఎత్తు పెంపు, మేజర్ డ్రైన్ల నిర్మాణం, అనుసంధాన డ్రైన్ల ఏర్పాటు వంటి పనులు చేపట్టినట్లు చెప్పారు. స్వతంత్ర హాస్పిటల్ జంక్షన్ వరకు రోడ్డు ఎత్తు పెంచడంతో పాటు డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచామని, ఫారెస్ట్ కల్యాణ మండపం వైపు మేజర్ డ్రైన్ పనులు కొనసాగుతున్నాయని వివరించారు. ఈ పనుల ఫలితంగా భారీ వర్షం కురిసినప్పటికీ నీరు ఎక్కువసేపు నిలవకుండా బయటకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇటీవల రామచంద్రారావుపేట ప్రాంతంలో వర్షపు నీటి సమస్యను స్వయంగా పరిశీలించానని చెప్పారు. 35, 36, 39వ వార్డులకు సంబంధించిన ప్రాంతాల్లో మేజర్ కల్వర్టులు, డ్రైనేజీ పనులు చేపట్టినట్లు తెలిపారు. గతంలో వర్షం పడితే మోకాళ్ల లోతు నీరు నిలిచేదని, ప్రస్తుతం 10--15 నిమిషాల్లోనే నీరు వెళ్లిపోతున్నట్లు స్థానికులు చెబుతున్నారన్నారు.

# వరద ప్రభావిత ప్రాంతాల్లో మంత్రి కొండపల్లి, ఎంపీ కలిశెట్టి పర్యటన



రాజాం (చైతన్యరథం): బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం ప్రభావంతో గత నాలుగు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో రాష్ట్ర మంత్రి కొండపల్లి శ్రీనివాసరావు, రాజాం ఎమ్మెల్యే కోండ్రు మురళీమోహన్ సోదరుడు కోండ్రు జగదీష్‌తో కలిసి విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు శనివారం వంగర మండలం, అరసాడ వద్ద వరదలకు దెబ్బతిన్న కాజ్‌వే బ్రిడ్జిని పరిశీలించారు. కాజ్‌వే దెబ్బతినడంతో నిలిచిపోయిన రాకపోకలను పునరుద్ధరించేందుకు యుద్ధప్రాతిపదికన ప్రత్యామ్నాయ ఏర్పాట్లు, శాశ్వత పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. అనంతరం సంతకవిటి మండలం రామారాయపురం తదితర ముంపు ప్రాంతాల్లో పర్యటించి, నీటమునిగిన పంట పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడారు. పంట నష్టాన్ని క్షేత్రస్థాయిలో అంచనా వేసి సమగ్ర నివేదిక అందించాలని అధికారులకు సూచించారు. వరదలతో నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు అవసరమైన చర్యలు తీసుకుని, పంట నష్ట పరిహారం అందేలా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తామని మంత్రి తెలిపారు.

# పేదవాడికి కొండంత భరోసా సీఎంఆర్ఎఫ్

- రూ.88,134 చెక్‌ను బాధితులకు అందజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్



పాతపట్నం (చైతన్యరథం): పాతపట్నం మండలం రౌతు లక్ష్మీపురం గ్రామానికి చెందిన కిక్కర తిరుపతిరావు, ఎల్ల తేజస్వరావుకి రూ.88,134 చెక్‌లను ఎమ్మెల్యే ఎంజీఆర్ బాధితులకు అందజేశారు. నియోజకవర్గం పాతపట్నం మండలంలోని రౌతు లక్ష్మీపురం గ్రామానికి చెందిన కిక్కర కృష్ణారావు, ఎల్ల తేజేశ్వరరావు ఇటీవలే వైద్యం చేయించుకొని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్న వారు... స్థానిక ఎమ్మెల్యే మామిడి గోవిందరావుకు విన్నవించుకోగా ముఖ్యమంత్రి సహాయనిధికి ఆయన లేఖ రాశారు. అనంతరం సీఎం కార్యాలయం నుంచి రూ.88,134 విలువైన చెక్కును ఎమ్మెల్యే ఎంజీఆర్ బాధితులకు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... వైద్య పరంగా ఆపదలో ఉన్నవారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న నిధులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వివిధ రకాల వ్యాధులకు వైద్యం చేయించుకునే ఆర్థికస్తోమత లేక ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థిక సాయం అందించి అండగా నిలుస్తున్న ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.

# పారమ్మకొండ సమీపంలో పర్యాటక దినోత్సవ సంబరాలు

- ప్రకృతి సంపదను కాపాడుతూ... పర్యాటకాన్ని ప్రోత్సాహిస్తామన్న మంత్రి గుమ్మిడి సంధ్యారాణి



సాలూరు (చైతన్యరథం): ప్రపంచ పర్యాటక దినోత్సవం సందర్భంగా పాచిపెంట మండలం పారమ్మకొండ సమీపంలో పర్యాటక దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పారమ్మకొండ ప్రకృతి అందాలను, పర్యాటక అవకాశాలను మంత్రి గుమ్మిడి సంధ్యారాణి ప్రజలకు వివరించారు. మన్యం ప్రాంతం ప్రకృతి సోయగాలకు, గిరిజన సంస్కృతి సంప్రదాయాలకు నిలయమని, పారమ్మకొండ వంటి సహజ పర్యాటక ప్రాంతాలను అభివృద్ధి చేయడం ద్వారా ఈ ప్రాంతానికి మరింత గుర్తింపు లభిస్తుందన్నారు. స్థానిక ప్రజలకు ఉపాధి, ఆదాయ అవకాశాలను పెంచే అవకాశం ఉందని, పర్యాటక ప్రాంతాల్లో మౌలిక వసతులు, రహదారులు, సందర్శకులకు అవసరమైన సౌకర్యాలు మెరుగుపరచడంతో పాటు ప్రకృతి సంపదను కాపాడుతూ పర్యాటకాన్ని ప్రోత్సాహించాల్సిన అవసరం ఉందని మంత్రి సంధ్యారాణి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధైర్యం, సాహసం, ఆత్మగౌరవానికి ప్రతీక వీరనారి చిట్యాల ఐలమ్మ

గుంటూరు (చైతన్యరథం): చిట్యాల ఐలమ్మ ఒక వ్యక్తి మాత్రమే కాదని, ధైర్యానికి, సాహసానికి, ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలిచిన మహనీయురాలని, ఒకే సామాజిక వర్గానికి పరిమితమైన నాయకురాలిగా కాకుండా, ప్రతి ఒక్కరూ స్మరించుకోవాల్సిన గొప్ప స్ఫూర్తి ప్రదాతగా ఆమెను గుర్తిస్తున్నామని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. శనివారం గుంటూరు నగరంలోని 43వ డివిజన్ చంద్రమౌళీనగర్ పోస్టాఫీస్ సమీపంలో వీరనారి చిట్యాల ఐలమ్మ 131వ జయంతి సందర్భంగా ఆమె విగ్రహం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమానికి గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యురాలు గళ్ళా మాధవి ముఖ్య అతిథిగా పాల్గొని ఘనంగా నివాళులర్పించారు.

## జెన్-జీ ఉన్నతంగా ఆలోచించి రాష్ట్ర ప్రగతిలో భాగస్వామ్యం కావాలి

**●'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు**



కాకినాడ (చైతన్యరథం): జెన్-జీ యువత ఆత్మవిశ్వాసం, నైపుణ్యాలు, సామాజిక బాధ్యతను పెంపొందించుకుని రాష్ట్రాభివృద్ధిలో భాగస్వాములు కావాలని రాజ్యసభ ఎంపీ సానా సతీష్ బాబు పిలుపునిచ్చారు. కైట్ ఇంజినీరింగ్ కళాశాలలో శనివారం నిర్వహించిన 'యువత భవితకు భరోసా' కార్యక్రమంలో ఆయన పాల్గొని విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. విద్యార్థులు మారుతున్న కాలానికి అనుగుణంగా నూతన నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని సూచించారు. టెక్నాలజీ, కమ్యూనికేషన్, ప్రాక్టికల్ స్కిల్స్‌తో పాటు విలువలు, క్రమశిక్షణకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. యువత ఉద్యోగాల కోసం ఎదురుచూడకుండా తమ నైపుణ్యాలతో ఉపాధి అవకాశాలను సృష్టించే స్థాయికి ఎదగాలని సూచించారు. గత ప్రభుత్వ హయాంలో ఉద్యోగాల పేరుతో నిరుద్యోగ యువతను మోసం చేశారని సానా సతీష్ బాబు ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం జాబ్ క్యాలెండర్ ద్వారా నియామకాలపై దృష్టి సారించి యువతలో భరోసా కల్పించామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముమ్మిడివరం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ దాట్ల బుజ్జిబాబు, ఎమ్మెల్సీ పేరాబత్తుల రాజశేఖరం, కైట్ కళాశాల చైర్మన్ విశ్వం, డీన్ డా. రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పేద బ్రాహ్మణ కుటుంబాలకు అండగా 'గరుడ దహన సంస్కారాల' పథకం పునఃప్రారంభం

**●అంత్యక్రియల కోసం రూ.10వేల ఆర్థిక సహాయం, పేద కుటుంబాలకు కూటమి ప్రభుత్వం భరోసా: చైర్మన్ కె. బుచ్చి రామ్ ప్రసాద్**



విజయవాడ (చైతన్యరథం): పేద బ్రాహ్మణ కుటుంబాలకు అత్యవసర సమయంలో ఆర్థిక భరోసా కల్పించే 'గరుడ దహన సంస్కారాల' పథకాన్ని కూటమి ప్రభుత్వం పునఃప్రారంభించడం పట్ల ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ చైర్మన్ కె.బుచ్చి రామ్ ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం ద్వారా అర్హులైన పేద బ్రాహ్మణ కుటుంబాలకు దహన సంస్కారాల కోసం రూ.10,000 ఆర్థిక సహాయం అందించనున్నారు. పేద కుటుంబాలు తమ ఆత్మీయులను కోల్పోయిన విషాద సమయంలో ఆర్థిక ఇబ్బందులతో అంత్యక్రియలు నిర్వహించాల్సిన పరిస్థితి రాకూడదనే మానవతా దృక్పథంతో ఈ పథకాన్ని తిరిగి ప్రారంభించడం కూటమి ప్రభుత్వ సంక్షేమ పాలనకు నిదర్శనమని చైర్మన్ కె. బుచ్చి రామ్‌ప్రసాద్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎండోమెంట్స్ శాఖ మంత్రి అనం రామనారాయణరెడ్డికి ప్రత్యేకంగా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

**పేదల సంక్షేమమే లక్ష్యంగా**

"పేద బ్రాహ్మణ కుటుంబం కష్టాల్లో ఉన్నప్పుడు ప్రభుత్వం అండగా నిలవాలనే సంకల్పంతో గరుడ దహన సంస్కారాల పథకాన్ని తిరిగి ప్రారంభించడం అభినందనీయం. రూ.10 వేల ఆర్థిక సహాయం ఆ కుటుంబానికి ఆ సమయంలో ఎంతో ఉపయోగపడుతుంది. ఇది కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదు.. ప్రభుత్వం తమకు అండగా ఉందనే భరోసా" అని చైర్మన్ అన్నారు. గరుడ దహన సంస్కారాల పథకం పునఃప్రారంభంపై కార్పొరేషన్ డైరెక్టర్లతో చైర్మన్ కె. బుచ్చిరామ్ ప్రసాద్ గ్రూప్ కాల్ ద్వారా మాట్లాడి వివరాలను తెలియజేశారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు కూడా పథకాన్ని పునఃప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, ఎండోమెంట్స్ మంత్రి అనం రామనారాయణరెడ్డికి, కూటమి ప్రభుత్వానికి, చైర్మన్ కె. బుచ్చి రామ్‌ప్రసాద్‌కి కృతజ్ఞతలు తెలిపారు.

## యుద్ధప్రాతిపదికన పార్కులు, వాకింగ్ ట్రాక్‌ల నిర్మాణం

గుంటూరు (చైతన్యరథం): నియోజకవర్గంలో అన్ని ప్రాంతాలలో సమాన అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించామని,, అందులో భాగంగా నాలుగు ప్రదేశాలలో పార్కులు వాకింగ్ ట్రాక్ లతోపాటు డ్రెయిన్లు, రోడ్ల నిర్మాణాలు చేపట్టబోతున్నామని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీద్ కమిటీ చైర్మన్ నసీర్ తెలిపారు. శనివారం స్థానిక బిఆర్ స్టేడియంతోపాటు పొన్నూరు రోడ్ లో పార్క్, వాకింగ్ ట్రాక్ నిర్మాణానికి అనువైన స్థలాన్ని నగర కమిషనర్ మయూర్ అశోక్‌తో కలిసి ఎమ్మెల్యే పరిశీలించారు ఈ సందర్భంగా బీఆర్ స్టేడియంలో వాలీబాల్ కోర్టు, డ్రెయిన్ల నిర్మాణానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం పొన్నూరు రోడ్డులోని ఖాళీ స్థలాన్ని వాకింగ్ ట్రాక్ పార్కు నిర్మాణానికి పరిశీలించారు. నల్లచెరువుతోపాటు బొంగరాల వీడు వద్ద వెల్ఫేర్ స్థలంలో వాకింగ్ ట్రాక్, పార్కులు ఏర్పాటు చేయబోతున్నామని తెలిపారు. వీటిని యుద్ధప్రాతిపదికన చేపట్టి త్వరలోనే నియోజకవర్గ ప్రజలకు అందించనున్నామన్నారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ప్రజలకు ఆరోగ్యంపాటు ఆహ్లాదకరమైన వాతావరణం అందించేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు.

## స్థానిక సంస్థల్లో కూటమి జెండా ఎగురవేద్దాం.. సమన్వయంతో ముందుకు సాగుదాం

మచిలీపట్నం (చైతన్యరథం): రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో టీడీపీ-జనసేన-బీజేపీ కూటమి పార్టీలన్నీ పూర్తి సమన్వయంతో పనిచేసి గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కూటమి జెండా ఎగురవేయాలని జిల్లా ఇన్‌చార్జి మంత్రి వాసంశెట్టి సుభాష్ పిలుపునిచ్చారు. మచిలీపట్నంలోని కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షతన స్థానిక సంస్థల ఎన్నికల కూటమి సమన్వయ కమిటీ సమావేశం జరిగింది. ముఖ్య అతిథిగా జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి వాసంశెట్టి సుభాష్ పాల్గొన్నారు. సమావేశంలో టీడీపీ నుంచి పామర్రు ఎమ్మెల్యే వర్ల కుమార్ రాజా, పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణప్రసాద్, జనసేన నుంచి అవనిగడ్డ శాసనసభ్యులు మండలి బుద్ధప్రసాద్, జిల్లా అధ్యక్షులు బండ్రెడ్డి రామకృష్ణ, మచిలీపట్నం ఇన్‌చార్జి బండి రామకృష్ణ, బీజేపీ నుంచి జిల్లా అధ్యక్షులు తాతినేని శ్రీరామ్ పాల్గొన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన విధివిధానాలు, కూటమి పార్టీల మధ్య సమన్వయం, స్థానిక నాయకత్వాల మధ్య సహకారం, క్షేత్రస్థాయిలో క్యాడర్‌ను ఎన్నికలకు సిద్ధం చేయడం తదితర అంశాలపై సమావేశంలో చర్చించారు.

**వైసీపీ నేతలు ఊసరవెల్లులా రంగులు మారుతున్నారు: వీరంకి వెంకట గురుమూర్తి**

టీడీపీ జిల్లా అధ్యక్షులు వీరంకి వెంకట గురుమూర్తి మాట్లాడుతూ.. స్థానిక సంస్థల ఎన్నికలు వస్తుండటంతో వైసీపీ నేతలు ఊసరవెల్లులా రంగులు మారుతున్నారని విమర్శించారు. గత ఐదేళ్ల అలీబాబా 40 దొంగల మాదిరిగా ప్రజలను దోచుకుని తిన్నారని, ఒక్కొక్కరు ఒక్కో స్టైల్లో దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. ఒకరు ఇసుకను ఎత్తుకుంటే, మరొకరు పేదల బియ్యాన్ని ఎత్తుకున్నారని, జగన్ హయాంలో రాష్ట్రంలో ల్యాండ్, శాండ్, వైన్ దోపిడీ జరిగిందని విమర్శించారు.



## రాజానగరం నియోజకవర్గంలో టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

రాజానగరం (చైతన్యరథం): రాజానగరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి సమావేశం మరియు గ్రీవెన్స్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రూడా చైర్మన్, తూర్పుగోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు, రాజానగరం నియోజకవర్గ ఇంచార్జ్ బొద్దు వెంకటరమణ చౌదరి పాల్గొని పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పార్టీ పరిస్థితులు, గ్రామస్థాయిలో పార్టీ బలోపేతం, ప్రజా సమస్యలు, కార్యకర్తల సమస్యలు తదితర అంశాలపై నాయకులు, కార్యకర్తలతో చర్చించారు. ప్రజల నుంచి అందుతున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని బొద్దు వెంకటరమణ చౌదరి తెలిపారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. రాబోయే రోజుల్లో గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా అందరూ కలిసి పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని టీడీపీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల పార్టీ అధ్యక్షులు, అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## విద్యార్థులు సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరించాలి : ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు

వేమూరు (చైతన్యరథం) : సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా నియోజకవర్గ శాసనసభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు భట్టిప్రోలు మండలం పెద్దపులివర్రు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ఆత్మీయంగా మమేకమయ్యారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రజా సేవలో 25 ఏళ్ల పూర్తి చేసుకున్న సందర్భంగా సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న "సేవా సంకల్ప్ అభియాన్"లో భాగంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. సేవా కార్యక్రమాలు, ప్రజా భాగస్వామ్యం, యువత- విద్యార్థుల భాగస్వామ్యం, సంక్షేమ పథకాలపై అవగాహన, వికసిత్ భారత్ లక్ష్య సాధన వంటి అంశాలకు ఈ అభియాన్‌లో ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. '25 కోట్లు - పిల్లల కలల భారత్' కార్యక్రమ స్ఫూర్తికి అనుగుణంగా విద్యార్థుల్లో ప్రతిభ, సృజనాత్మకత, పోటీతత్వ స్ఫూర్తిని పెంపొందించేలా వివిధ పోటీ కార్యక్రమాలను నిర్వహించారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నగా, ప్రతిభ కనబరిచిన విజేతలకు నక్కా ఆనందబాబు అభినందించారు. "నమో సేవా గాథ" కార్యక్రమ స్ఫూర్తితో సేవ, సమాజం, దేశ నిర్మాణం, యువత పాత్ర వంటి అంశాలపై విద్యార్థులతో చర్చించామని, సమాజం పట్ల బాధ్యతతో వ్యవహరిస్తూ దేశ అభివృద్ధిలో విద్యార్థులు తమ వంతు పాత్ర పోషించాలని సూచించారు. 'విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలి. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక మరియు సృజనాత్మక కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలి. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, వారికి మంచి అవకాశాలను కల్పించడం మనందరి బాధ్యత" అని పేర్కొన్నారు.



## కూటమి అభ్యర్థులు 100% స్ట్రైక్ రేట్‌తో గెలవబోతున్నారు

**●తూర్పుగోదావరి జిల్లా కూటమి పార్టీల సమావేశంలో దేవినేని ఉమా**

**●కూటమి ఐక్యతే బలం.. సమన్వయమే విజయానికి మార్గమన్న మాజీ మంత్రి**



రాజమండ్రి (చైతన్యరథం): స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు 100% స్ట్రైక్ రేట్‌తో గెలవబోతున్నారని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు పేర్కొన్నారు. 28 నెలలుగా కూటమి ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలే వారిని గెలిపిస్తాయని అన్నారు. తూర్పుగోదావరి జిల్లా కూటమి పార్టీల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా శనివారం నాడు రాజమండ్రిలో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ తరఫున తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు బొద్దు వెంకట రమణ చౌదరి, బీజేపీ తరఫున బీజేపీ జిల్లా అధ్యక్షుడు పీక్కి నాగేంద్ర, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, జనసేన పార్టీ తరఫున మాజీ శాసన సభ్యులు టివి రామారావు, టూరిజం కార్పొరేషన్ డైరెక్టర్ గంటా స్వరూప, ఆత్మ చైర్మన్ రావడ నాగు తదితర నాయకులు పాల్గొన్నారు. కూటమి ఐక్యతే బలం.. సమన్వయమే విజయానికి మార్గం అనే లక్ష్యంతో స్థానిక ఎన్నికలను సమష్టిగా ఎదుర్కోవాలని అభ్యర్థి ఎవరైనప్పటికీ వారి గెలుపే లక్ష్యంగా మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఎక్కడా సమన్వయ లోపానికి తావులేకుండా పనిచేయాలని ఏదైనా సమస్య వచ్చినప్పుడు నాయకత్వం దృష్టికి తీసుకురావాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలోనూ మూడు పార్టీల నాయకుల మధ్య నిరంతర సమన్వయం కొనసాగించాలని, పార్టీ శ్రేణులను ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని పంచాయతీ, మున్సిపాలిటీ, కార్పొరేషన్, మండల, జిల్లా పరిషత్ ఎన్నికలన్నింటిలోనూ అభ్యర్థుల విజయం కోసం చేపట్టవలసిన కార్యాచరణను పై చర్చించారు.

# పారిశ్రామిక అభివృద్ధికి ఏపీ ఛాంబర్స్ చురుకైన పాత్ర...అభినందనీయం

**●ఎన్టీఆర్ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటుకు భూమి కేటాయింపునకు సహకరిస్తా: ఎంపీ కేశినేని శివనాథ్**




విజయవాడ (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్‌లో పారిశ్రామిక, వాణిజ్య రంగాల అభివృద్ధికి ఆంధ్రప్రదేశ్ చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్ (ఏపీ చాంబర్స్) అందిస్తున్న సేవలు, చురుకైన పాత్ర అభినందనీయమని విజయవాడ పార్లమెంట్ సభ్యులు, ఏసీఏ అధ్యక్షులు కేశినేని శివనాథ్ (చిన్ని) అన్నారు. ఏపీ చాంబర్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన వార్షిక సర్వసభ్య సమావేశానికి ఎంపీ కేశినేని చిన్ని ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో చాంబర్ సభ్యులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, పారిశ్రామికవేత్తలు, వివిధ రంగాలకు చెందిన ప్రతినిధులు, ఇతర భాగస్వామ్య వర్గాలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని చిన్ని మాట్లాడుతూ... రాష్ట్రంలో పారిశ్రామిక రంగం అభివృద్ధికి అవసరమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంలో ఏపీ చాంబర్స్ చేస్తున్న కృషి కీలకమన్నారు. పారిశ్రామికవేత్తలకు అవసరమైన సహకారం, మౌలిక వసతులు, పెట్టుబడులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం, పరిశ్రమల రంగం పరస్పర సమన్వయంతో ముందుకు సాగాల్సిన అవసరం ఉందన్నారు.

**ఎన్టీఆర్ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు**

ఎన్టీఆర్ జిల్లాలో ఎంఎస్ఎంఈ పార్కు ఏర్పాటు చేయడానికి అవసరమైన భూమి కేటాయింపునకు తన వంతు సహకారం అందిస్తానని ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించడం ద్వారా స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరగడంతో పాటు యువతకు కొత్త అవకాశాలు అందుబాటులోకి వస్తాయని అన్నారు.

**ఆధ్యాత్మిక, సాంస్కృతికు ప్రాధాన్యత**

విజయవాడ నగర అభివృద్ధి, పర్యాటక రంగానికి మరింత ప్రాచుర్యం కల్పించే దిశగా నిర్వహిస్తున్న విజయవాడ ఉత్సవ్‌ను ఘనంగా విజయవంతం చేయాలని ఎంపీ కేశినేని చిన్ని పిలుపునిచ్చారు. వాణిజ్య, పారిశ్రామిక, సాంస్కృతిక, పర్యాటక రంగాలకు చెందిన అన్ని వర్గాలు ఉత్సవంలో చురుకుగా పాల్గొని తమ వంతు భాగస్వామ్యం అందించాలని కోరారు. విజయవాడ ఉత్సవ్‌ను కేవలం ఒక కార్యక్రమంగా కాకుండా నగరానికి చెందిన ప్రతి ఒక్కరి ఉత్సవంగా భావించి విజయవంతం చేయాలని అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో రీజినల్ స్పిరిచువల్ టూరిజం డెవలప్‌మెంట్‌కు ముఖ్యమంత్రి చంద్రబాబు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని ఎంపీ తెలిపారు.

# రూ.65 లక్షల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ



వినుకొండ (చైతన్యరథం): వినుకొండ పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పలు సంక్షేమ, అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద రూ.25 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న సిమెంట్ (సి.సి) రోడ్డు నిర్మాణానికి ఆయన భూమిపూజ చేశారు. అనంతరం మున్సిపాలిటీ పరిధిలో రూ.40లక్షల వ్యయంతో ఏర్పాటు చేయనున్న మూడు స్వాగత తోరణాల (ఆర్చ్) నిర్మాణంలో భాగంగా, లయోలా స్కూల్ వద్ద మొదటి ఆర్చి నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా జీవీ ఆంజనేయులు మాట్లాడుతూ... పట్టణాన్ని అన్ని రంగాల్లో సుందరంగా, సమగ్రంగా అభివృద్ధి చేయడమే తమ ప్రభుత్వ ధ్యేయమని తెలిపారు. ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు ప్రత్యేక నిధులు కేటాయిస్తున్నామని, చేపట్టిన పనులన్నీ నిర్ణీత కాలపరిమితిలోగా, నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

**కొత్తలూరులో విలేజ్ హెల్త్ క్లినిక్, సీసీ రోడ్ ప్రారంభంలో జీవీ**

గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. శావల్యాపురం మండలం కొత్తలూరు గ్రామంలో రూ. 36 లక్షలతో నిర్మించిన 'విలేజ్ హెల్త్ క్లినిక్' భవనంతో పాటు రూ.20 లక్షల వ్యయంతో పూర్తి చేసిన సీసీ రోడ్లను ఆయన శనివారం ప్రారంభించారు. ప్రజలకు స్థానికంగానే ఉచిత నాణ్యమైన వైద్య సేవలు, ఉచిత మందులు అందించాలనే ఉద్దేశంతో హెల్త్ క్లినిక్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. రాకపోకల సమస్యలను పరిష్కరించేందుకు సీసీ రోడ్లను నిర్మించామని, నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు.

# ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త రావాలి

**● యువతకు పిలుపునిచ్చిన ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ ఛైర్మన్ మన్నవ మోహనకృష్ణ**



గుంటూరు (చైతన్యరథం): గుంటూరులోని శ్రీ కన్వెన్షన్‌లో వన్ ఫ్యామిలీ- వన్ ఎంట్రప్రెన్యూర్ నినాదంతో నిర్వహించిన ఎంఎస్ఎంఈ గ్రోత్ వర్క్‌షాప్ కార్యక్రమంలో కేంద్రమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్‌తో కలిసి ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మన్నవ మోహనకృష్ణ మాట్లాడుతూ... ప్రతి కుటుంబం నుంచి ఒక పారిశ్రామికవేత్త ఎదగాలనే లక్ష్యంతో యువతను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. యువతలో ఉన్న ప్రతిభను వ్యాపార అవకాశాలుగా మలిచి, స్వయం ఉపాధితో పాటు మరికొంతమందికి ఉపాధి కల్పించే స్థాయికి ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు విజన్‌కు అనుగుణంగా రాష్ట్రంలో పెట్టుబడులు, పరిశ్రమలు, ఉపాధి అవకాశాలను పెంచేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఎంఎస్ఎంఈ రంగం బలోపేతం ద్వారా పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లోనూ స్థానికంగా వ్యాపార, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని తెలిపారు. టెక్నాలజీ ఆధారిత వ్యాపారాలు, స్టార్టప్‌లు, డిజిటల్ సేవలకు ఏపీటీఎస్ ద్వారా ప్రోత్సాహం అందిస్తూ యువతకు కొత్త అవకాశాలు కల్పిస్తున్నామని మన్నవ మోహనకృష్ణ పేర్కొన్నారు. ముఖ్యంగా సైబర్ సెక్యూరిటీ రంగంలో యువతకు ఆరు నెలల శిక్షణతో పాటు ఇంటర్న్‌షిప్ అవకాశాలు కల్పించే కార్యక్రమాలు వారికి భవిష్యత్ ఉపాధి అవకాశాలకు ఉపయోగపడతాయని తెలిపారు.

# గురువుల జోలికి వస్తే శిక్ష తప్పదు

**●వైసీపీ నాయకులకు టీడీపీ నేత తాళ్ళ వెంకటేష్ యాదవ్ హెచ్చరిక**



గుంటూరు (చైతన్యరథం): డీఎస్సీ ఉపాధ్యాయుల విషయంలో వైసీపీ నాయకులు, కార్యకర్తలు వ్యవహరించిన తీరు గర్హనీయమని, గురువుల జోలికి వస్తే శిక్ష తప్పదని టీడీపీ నేత తాళ్ళ వెంకటేష్ యాదవ్ హెచ్చరించారు. ఉపాధ్యాయులంటే రాజకీయ ప్రత్యర్థులు కాదని, పిల్లలకు విద్యాబుద్ధులు నేర్పించే గురువులపై చేయి చేసుకోవడం, అవమానించడం దుర్మార్గమని ఇటువంటి చర్యలకు పాల్పడిన ప్రతి ఒక్కరిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. చట్టాన్ని ఉల్లఘించిన పోలీసులపై పూర్తిస్థాయిలో విచారణ చేసి ఆధారాలతో సహా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. తప్పు చేసిన వారు ఎంతటి స్థాయి నాయకులైనా, ఏపార్టీకి చెందిన వారైనా శిక్ష అనుభవించాల్సిందేనన్నారు. విజయవాడలో ఉపాధ్యాయాలుపై చేసిన దాడిలో గుంటూరుకు చెందిన వైసీపీ నాయకులు సైతం ఉన్నారని రాజకీయంగా కూటమిని ఏదుర్కొనలేక అక్కసుతో దాడులకు పాల్పడ్డారని అన్నారు. గొడ్డలి పార్టీ నాయకుల ఆదేశాతో గంజాయి స్మగ్లర్లు, రౌడీషీటర్లు, సంఘ విద్రోహ శక్తులను రంగంలోకి దించి ఉపాధ్యాయులపై దాడి చేయించడం దారుణమన్నారు. దాడి చేసిన వారితో పాటు సూత్రధారులపై కఠిన చర్యలు తీసుకోవాలని తాళ్ళ వెంకటేష్ యాదవ్ కోరారు. మాజీ సీఎం జగన్ రాష్ట్రంలో కుట్రలు, కుతంత్రాలు పన్నుతున్నారని, ప్రజలు వాటిని గమనించాలన్నారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటాలో ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు క్రీడాకారులకు ఉద్యోగాలొస్తే ఆయనకు ఎందుకు అభ్యంతరమని ప్రశ్నించారు. గొడ్డలి పార్టీకి ప్రజలు, పోలీసు వ్యవస్థ, న్యాయ వ్యవస్థ పట్ల గౌరవం లేదని, రాష్ట్రంలో రౌడీలు, గుండాలతో దాడుల చేయించేందుకు జగన్ కుట్ర చేస్తున్నారని, వాటిని సమర్ధవంతంగా అడ్డుకుంటామని, ఇలాంటి దాడులకు భయపడేది లేదని తాళ్ళ వెంకటేష్ యాదవ్ స్పష్టం చేశారు.

# క్యాన్సర్ బాధిత మహిళకు టీడీపీ నేత రూ.50 వేల ఆర్థిక సహాయం



గుంటూరు (చైతన్యరథం): గుంటూరు నల్లచెరువు ప్రాంతానికి చెందిన కానుమోలు హారిక క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న విషయం తెలుసుకున్న జనచైతన్య గ్రూప్ అధినేత, తెలుగుదేశం పార్టీ యువ నాయకులు మాదల చైతన్య శనివారం ఆర్థిక చేయూత అందించారు. చికిత్స కోసం ఇబ్బందులు ఎదుర్కొంటున్న బాధిత మహిళకు తనవంతు సహాయంగా రూ.50 వేల ఆర్థిక సహాయాన్ని చంద్రమౌళి నగర్ లోని ఆయన కార్యాలయంలోఅందజేశారు. ఈ సందర్భంగా మాదల చైతన్య మాట్లాడుతూ అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చులు భారంగా మారుతున్నాయని, అలాంటి సమయంలో వారికి అండగా నిలవడం సామాజిక బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. క్యాన్సర్ బాధితులు ధైర్యంగా చికిత్స కొనసాగించాలని, అవసరమైన సమయంలో తనవంతు సహాయం అందించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటానని పేర్కొన్నారు. క్యాన్సర్ బాధిత మహిళ కుటుంబ సభ్యులు మాదల చైతన్యకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న తమకు అందించిన సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.

# వ్యక్తిగత ప్రయోజనాల కంటే... ప్రజా ప్రయోజనాలే మాకు ముఖ్యం : ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు



చిలకలూరిపేట (చైతన్యరథం): కన్నతల్లిలా అన్నివేళలా కార్యకర్తలకు అండగా నిలిచే తెలుగుదేశాన్ని కాదని, గతంలో జగన్ ప్రలోభాలకు ఆశపడి, వైసీపీలో చేరిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు మరలా తమ సొంత ఇంటికి రావడం సంతోషకరమని శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. తెలుగుదేశానికి ఎప్పటికీ ప్రజాప్రయోజనాలే ముఖ్యమని, కార్యకర్తలు, నాయకులు ఈ వాస్తవాన్ని గ్రహించి మసలుకోవాలని ఆయన సూచించారు. చిలకలూరిపేట పట్టణం 21వ వార్డుకు చెందిన 20 కుటుంబాల వారు ఇదివరకు టీడీపీలో ఉండేవారు. గతంలో వైసీపీనేతల బెదిరింపులు, ప్రలోభాలకు లొంగిపోయి, ఆనాడు వారు గొడ్డలిపార్టీలో చేరారు. వారంతా తిరిగి శనివారం ప్రత్తిపాటి సమక్షంలో టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రత్తిపాటి.. వారందరికీ తెలుగుదేశం కండువాలు కప్పి, తిరిగి టీడీపీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి వారిని ఉద్దేశించి మాట్లాడారు.

**బడుగు, బలహీన వర్గాల ఉన్నతికి టీడీపీ కృషి**

జాతీయ రాజకీయాల్లో తెలుగుదేశం పార్టీకి ఒక ప్రత్యేక, విశిష్టమైన గుర్తింపు ఉందని, బడుగు బలహీన వర్గాలు, దళితుల రాజకీయ, సామాజిక, ఆర్థిక అభ్యున్నతికి టీడీపీ చేసిన కృషి మరే పార్టీ చేయలేదని ప్రత్తిపాటి పేర్కొన్నారు. ఉమ్మడి ఏపీ, విభజనానంతరం నవ్యాంధ్రప్రదేశ్ అభివృద్ధిలో సింహభాగం టీడీపీ ప్రభుత్వాల పాలనలోనే జరిగిందని, చంద్రబాబు నాయకత్వమంటేనే ప్రగతికి మారు పేరని ప్రత్తిపాటి వ్యాఖ్యానించారు. టీడీపీ నుంచి వైసీపీలోకి వెళ్లిన వారు తామేం కోల్పోయామో తెలుసుకున్నారని, నేరాలకు దగ్గరై... ప్రజలకు దూరమై మనశ్శాంతిగా, సంతోషంగా జీవించలేకే తిరిగి టీడీపీలోకి వస్తున్నారని ఆయన చెప్పారు. కొత్తవారైనా, పాతవారైనా పార్టీ క్రమశిక్షణకు కట్టుబడే ఉండాలని, కూటమిపార్టీలను సమన్వయం చేసుకుంటూ ప్రజాక్షేత్రంలో వైసీపీతో పోరాడాలని ప్రత్తిపాటి సూచించారు.

జోన్-4
(ఒంగోలు, నెల్లూరు, రాజంపేట, తిరుపతి, చిత్తూరు)
చైతన్యరథం

# స్థానిక ఎన్నికల్లో సమన్వయంతో పనిచేయాలి

## కూటమి శ్రేణులకు అగ్రనేతల పిలుపు



ఒంగోలు (చైతన్యరథం): ప్రకాశం జిల్లా తెలుగుదేశం, జనసేన, బీజేపీ చీణా కూటమి నాయకుల సమన్వయ కమిటీ సమావేశం ఒంగోలు రాంనగర్ 2వ లైన్‌లోని మాగుంట కార్యాలయంలో నిర్వహించారు. ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యంగా తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని నిర్ణయించారు. ఎన్నికల నేపథ్యంలో క్షేత్రస్థాయిలో పార్టీ శ్రేణులను సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగేందుకు అవసరమైన అంశాలపై నాయకులు విస్తృతంగా చర్చించారు. గ్రామస్థాయి నుంచి కూటమి నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం మరింత బలోపేతం చేయాలని, ఎన్నికల కార్యాచరణను పకడ్బందీగా రూపొందించుకుని ప్రతి నియోజకవర్గం, మండలం, గ్రామ స్థాయిలో సమన్వయంతో పనిచేయాలని సమావేశంలో చర్చించారు. కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడంతో పాటు, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ శ్రేణులను పూర్తి స్థాయిలో సన్నద్ధం చేయాలని నాయకులు సూచించారు. ఈ సమావేశంలో మార్కాపురం జిల్లా టీడీపీ స్థానిక ఎన్నికల ఇంచార్జ్, ఎమ్మెల్సీ బీటీ నాయుడు, ప్రకాశం జిల్లా ఇంచార్జ్ మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఒంగోలు పార్లమెంటు టీడీపీ అధ్యక్షుడు, కనిగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహరెడ్డి, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు, సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.ఎన్. విజయ్ కుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ఎర్రగొండపాలెం నియోజవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు దర్శి నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి, భారతీయ జనతా పార్టీ నాయకులు ప్రకాశం బీజేపీ జిల్లా అధ్యక్షులు సెగ్గం శ్రీనివాసులు, మార్కాపురం జిల్లా బీజేపీ అధ్యక్షులు పీవీ కృష్ణారెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు ఎన్. కల్యాణ చక్రవర్తి, జనసేన పార్టీ నాయకులు:, జనసేన ఎన్నికల కో-ఆర్డినేటర్ తమ్మిరెడ్డి శివశంకర్ జనసేన ఎన్నికల కమిటీ సభ్యులు, రాష్ట్ర ఎస్సీ మాల కార్పొరేషన్ చైర్మన్ పెద్దపూడి విజయ్ కుమార్, రాయపాటి అరుణ, వరికూటి నాగరాజు, ఇతర కూటమి నాయకులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు ఈ సమన్వయ సమావేశంలో పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సమష్టిగా పని చేయాలి

## చిత్తూరు జిల్లా కూటమి నేతలకు మంత్రి మండిపల్లి పిలుపు




చిత్తూరు (చైతన్యరథం): మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో చిత్తూరు జిల్లాలో కూటమి నేతలతో రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సమావేశమయ్యారు. ఎన్నికల్లో కూటమి నేతలు, కార్యకర్తలు సమన్వయంతో, ఐక్యంగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని మంత్రి పిలుపునిచ్చారు. క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే జగన్మోహన్, గాలి భాను ప్రకాష్, కె.మురళీమోహన్, జనసేన ఎమ్మెల్యే బాలరాజు, స్థానిక సంస్థల తెదేపా ఇన్చార్జి, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా తెదేపా అధ్యక్షుడు షణ్ముగం రెడ్డి, జోనల్ ఇంచార్జి దామచర్ల సత్య,, భాజాపా అధ్యక్షుడు జగదీశ్వర నాయుడు, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, ప్రధాన కార్యదర్శి సునీల్ చౌదరి, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నక్కా ఆనందబాబుకు ఘన స్వాగతం

## పాల్గొన్న కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి



కావలి (చైతన్యరథం): ఈ నెల 29వ తేదీన ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలం రామాపురం గ్రామంలో నిర్వహించనున్న పల్లె పండుగ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పాల్గొననున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.ఈ కార్యక్రమానికి సంబంధించి ఏర్పాట్ల పరిశీలనలో భాగంగా కావలి నియోజకవర్గ పల్లె పండుగ ప్రోగ్రాం పరిశీలకులు, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు కావలి తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి విచ్చేశారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి నక్కా ఆనందబాబుకు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. అనంతరం కావలి నియోజకవర్గానికి చెందిన కూటమి నాయకులను ఆయనకు ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పరిచయం చేశారు.



# నెల్లూరు నగరానికి కొత్త సొబగులు

## 15 ప్రధాన కూడళ్లలో ఐలాండ్ల అభివృద్ధి రూ.5.26 కోట్లతో ఫౌంటైన్ పనులకు మంత్రి డాక్టర్ నారాయణ శంకుస్థాపన

నెల్లూరు (చైతన్యరథం): నగరంలోని ప్రధాన కూడళ్లను సుందరీకరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టింది. అందులో భాగంగా 15 ఐలాండ్లను రూ.5.26 కోట్లతో అభివృద్ధి చేయడంతో పాటు ఫౌంటెన్లు ఏర్పాటు చేయనున్నారు. ఈ పనులకు రాష్ట్ర పురపాలక పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ శంకుస్థాపన చేశారు. ఆయా కూడళ్లలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లర్పించారు.వెళ్ళిన ప్రతీ చోటా టీడీపీ నాయకులు, కార్యకర్తలు మంగళవాయిద్యాలతో మంత్రికి ఘనస్వాగతం పలికారు.వీఆర్సీ సెంటర్ అంబేద్కర్ విగ్రహం, ట్రంక్‌రోడ్డు గాంధీ విగ్రహం, ఏసీ సెంటర్ ఏసీ సుబ్బారెడ్డి విగ్రహం, ఆజాద్ సెంటర్ వివేకానంద విగ్రహం, నర్తకి సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం, కనకమహల్ సెంటర్ సుందరయ్య విగ్రహం,నక్కలోళ్ల సెంటర్ పట్టాభిరామిరెడ్డి విగ్రహం, బోసుబొమ్మ వద్ద సుభాష్‌చంద్రబోస్ విగ్రహం,వెంకటేశ్వరపురం జాకీర్‌హుస్సేన్ విగ్రహం, శెట్టిగుంట రోడ్డులో స్వచ్ఛభారత్ విగ్రహం, నవాబుపేట బీవీఎస్ స్కూల్ వద్ద ఇందిరాగాంధీ విగ్రహం, మినీబైపాస్‌లో పూలే, నేతాజీ విగ్రహాలు, యలమవారిదిన్నెలో అంబేద్కర్ విగ్రహం వద్ద పనులు చేపట్టనున్నారు.శంకుస్థాపన చేసిన 14 కూడళ్లలో ఫౌంటెన్ల పనులను త్వరలోనే పూర్తి చేస్తామని మంత్రి నారాయణ తెలిపారు. ఆత్మకూరు బస్టాండ్ సెంటర్‌లోని పొట్టి శ్రీరాములు విగ్రహం స్థలమార్పుపై ఆర్యవైశ్యులు కోరారని, అందరూ ఏకాభిప్రాయానికి వస్తే విగ్రహాన్ని మార్చి కూడలిని సుందరంగా తీర్చిదిద్దుతామని చెప్పారు. నేను శిలాఫలకాలకు ప్రాధాన్యత ఇవ్వనని,శంకుస్థాపన రోజే పనులు ప్రారంభిస్తామన్నారు. సిటీలో 17 పాఠశాలల ఆధునీకరణకు రంగం సిద్ధం చేశామని తెలిపారు. ఎనిమిది పాఠశాలల్లో పనులు కొనసాగుతున్నాయని, మూడు పాఠశాలలను అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేసి ప్రారంభించామని చెప్పారు. మరో మూడు పాఠశాలలకు శంకుస్థాపన చేయనున్నట్లు వెల్లడించారు. రోజుకు పది అభివృద్ధి పనులకు భూమిపూజ చేస్తామని తెలిపారు. 123 మున్సిపాలిటీల అభివృద్ధికి సీఎం రూ.50 వేల కోట్లు కేటాయించారని, రూ.23 వేల కోట్లతో పనులు ఇప్పటికే ప్రారంభమయ్యాయని చెప్పారు. ఎన్నికల్లో చెప్పిన దానికంటే ఎక్కువ అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. డిసెంబరు లోపు ఇంటింటికీ కుళాయి కనెక్షన్ అందించేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ నందన్,మేయర్ సుజాత,డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్,రాష్ట్ర వేర్ హౌస్ కార్పొరేషన్ డైరెక్టర్ కపిర శ్రీనివాసులు,టీడీపీ సిటీ అబ్జర్వర్ రాజు,మాజీ మున్సిపల్ చైర్పర్సన్ తాళ్ళపాక అనూరాధ,మాజీ జెడ్పిటిసి విజేతా రెడ్డి,మాజీ కార్పొరేటర్ ఆనం రంగమయూర్ రెడ్డి,డివిజన్ల టీడీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



# కూటమి అభ్యర్థుల గెలుపే ఏకైక లక్ష్యం

## కూటమి శ్రేణులకు నేతల పిలుపు



రాయచోటి (చైతన్యరథం): రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో టీడీపీ జనసేన బీజేపీ కూటమి అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో కృషి చేయాలని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్ బాబు పిలుపునిచ్చారు. రాయచోటి పట్టణంలోని స్టేట్ గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన కూటమి నాయకుల సమన్వయ సమావేశంలో మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన పలు కీలక అంశాలపై విస్తృతంగా చర్చించారు. ఈ సమావేశంలో జిల్లా ఇంచార్జ్ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి, జోనల్ కమిటీ చైర్మన్ దామచర్ల సత్య, రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు, టీటీడీ పాలకమండలి మాజీ సభ్యుడు సుగవాసి ప్రసాద్ బాబు, మండిపల్లి లక్ష్మి ప్రసాద్ రెడ్డి, నాగోతు రమేష్, తాతంశెట్టి నాగేంద్ర, అధికారి కృష్ణ, తంబళ్లపల్లి టీడీపీ ఇంచార్జి శంకర్ యాదవ్, పుంగనూరు టీడీపీ ఇంచార్జి మధుసూదన్ నాయుడు, దారం అనిత, నరేంద్ర, చల్లపల్లి నరసింహారెడ్డి తదితర టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఎన్నికల్లో సీట్ల సర్దుబాటు, అభ్యర్థుల ఎంపిక, స్థానిక పరిస్థితులు, మూడు పార్టీల మధ్య సమన్వయం, ఎన్నికల కార్యాచరణ తదితర అంశాలపై నాయకులు చర్చించారు. సీట్ల సర్దుబాటు విషయంలో మూడు పార్టీల నాయకులు పరస్పర అవగాహనతో వ్యవహరిస్తూ, స్థానికంగా కూటమి విజయానికి అనుకూలమైన నిర్ణయాలు తీసుకోవాలని నిర్ణయించారు. సీటు ఎవరికొచ్చిందనేది కాదు.. కూటమి అభ్యర్థి గెలుపే ముఖ్యం అనే లక్ష్యంతో పనిచేయాలని, ఒక పార్టీ అభ్యర్థికి కేటాయించిన సీటులో మిగిలిన రెండు పార్టీల నాయకులు, కార్యకర్తలు కూడా పూర్తి సహకారం అందించాలని సూచించారు. వార్డు స్థాయి నుంచి మున్సిపల్ స్థాయి వరకు టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు ఒకే టీమ్‌గా, ఒకే లక్ష్యంతో, సమన్వయంతో పనిచేస్తూ కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. వ్యక్తిగత అభిప్రాయాలు, చిన్నచిన్న విభేదాలను పక్కన పెట్టి కూటమి ప్రయోజనం, ప్రజల సంక్షేమం, అభ్యర్థుల గెలుపు ప్రధాన లక్ష్యాలుగా ముందుకు సాగాలని నాయకులు పేర్కొన్నారు. గౌరవ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి మరింత బలంగా తీసుకెళ్లాలని, కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను ప్రతి వార్డులోని ప్రజలకు వివరించాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల్లో బూత్ స్థాయి నుంచి వార్డు, మున్సిపల్ స్థాయి వరకు పటిష్టమైన సమన్వయంతో పనిచేస్తూ, ప్రతి ఓటును కూటమి అభ్యర్థి విజయానికి మలిచేలా కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు. టీడీపీ, జనసే, బీజేపీ మూడు పార్టీల నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంగా కృషి చేస్తే మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ఘన విజయం సాధించడం ఖాయమని ప్రసాద్ బాబు ధీమా వ్యక్తం చేశారు.



# అంగన్వాడీ కేంద్రాలు ఆహారశాలలు కాదు

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

రాప్తాడు (చైతన్యరథం): రామగిరి మండల కేంద్రంలోని అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించిన "సేవా సంకల్ప్ అభియాన్ ఆంగన్ కా ఉత్సవ్" కార్యక్రమంలో చిన్నారులు, తల్లులతో మమేకమై అంగన్వాడీ కేంద్రంలో అందుతున్న సేవలను ఎమ్మెల్యే పరిటాల సునీత పరిశీలించారు. పిల్లలకు అందుతున్న పోషకాహారం, విద్య, ఆరోగ్య సేవలను పరిశీలించారు. గర్భిణిలు, బాలింతలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై కూడా అవగాహన కల్పించారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం ఆహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా.. పిల్లల ఆరోగ్యం, పోషణ, ప్రాథమిక విద్య, మానసిక శారీరక అభివృద్ధికి పునాది వేసే కేంద్రాలు. అర్హులైన ప్రతి తల్లి, ప్రతి చిన్నారికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా అధికారులు, అంగన్వాడీ సిబ్బంది కృషి చేయాలని ఈ సందర్భంగా సూచించారు. "మన అంగన్వాడీ మన బాధ్యత.. మన పిల్లల ఆరోగ్యం మనందరి బాధ్యత" అనే సందేశంతో ప్రతి కుటుంబం అంగన్వాడీ కేంద్రాల సేవల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

# ఆపదలో పేదలకు అండగా సీఎం చంద్రబాబు

## మంత్రాలయం టీడీపీ ఇన్చార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి

మంత్రాలయం (చైతన్యరథం): టీడీపీ కార్యాలయంలో 20వ విడత ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంత్రాలయం టీడీపీ ఇంచార్జి ఎన్ రాఘవేంద్ర రెడ్డి నియోజకవర్గంలోని 135 మంది లబ్ధిదారులకు మొత్తం రూ.51,24,316 విలువైన చెక్కులను అందజేశారు. మంత్రాలయం మండలం: 31 మందికి రూ.14,60,006 లక్షల రూపాయలు, కోసిగి మండలం: 51 మందికి రూ.15,36,369 లక్షల రూపాయలు, కౌతాళం మండలం: 30 మందికి రూ.10,98,303 లక్షల రూపాయలు, పెద్దకడుబూరు మండలం: 23 మందికి రూ.10,29,638 లక్షల రూపాయలు ఇప్పటివరకు 20 విడతల్లో మొత్తం 706 మంది లబ్ధిదారులకు రూ.3,47,82,664 కోట్ల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను అందజేశామని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల కోసం నిరంతరం పనిచేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, మంత్రి నారా లోకేష్



చొరవతో సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేస్తామని రాఘవేంద్ర రెడ్డి తెలిపారు. అనారోగ్యం, ఆపదలతో ఇబ్బందులు పడుతున్న పేద ప్రజలకు అండగా నిలుస్తూ, వారికి ప్రభుత్వం అందించే సహాయాన్ని చేరువ చేసేందుకు తన వంతు కృషి కొనసాగిస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల కూటమి నాయకులు, మండలాల అధ్యక్షులు, క్లస్టర్ ఇంచార్జిలు గ్రామ అధ్యక్షులు, యూనిట్, బూత్ ఇన్చార్జులు, టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సమష్టిగా పని చేయాలి

మడకశిర (చైతన్యరథం): ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గ కూటమి కార్యకర్తలతో ప్రత్యేక సమావేశం జరిగింది. స్థానిక ఎమ్మెల్యే ఎంఎస్ రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించి, కార్యకర్తలతో భవిష్యత్తు కార్యాచరణపై చర్చించారు. ఈ సమావేశంలో నాయకులు మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమం, అభివృద్ధి కార్యక్రమాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లడంలో కార్యకర్తల పాత్ర కీలకమని పేర్కొన్నారు. అందరూ సమన్వయంతో కలిసికట్టుగా పనిచేసి నియోజకవర్గ అభివృద్ధికి



పాటుపడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీనివాస్ మూర్తి, మార్కెట్ కమిటీ చైర్మన్ గురుమూర్తి, కుంచిటి వక్కలిగ కార్పొరేషన్ చైర్మన్ లక్ష్మీనారాయణ, అలాగే అన్ని మండలాల కన్వీనర్లు, సింగల్ విండో అధ్యక్షులు, క్లస్టర్, కో-క్లస్టర్ నాయకులు పెద్ద సంఖ్యలో కూటమి కుటుంబ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అన్నదాతకు అవసరమైనన్ని ట్రాన్స్‌ఫార్మర్లు అందజేస్తాం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత వెల్లడి

రైతులకు అవసరం మేర విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు రాజకీయాలకు అతీతంగా అందజేస్తామని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తెలిపారు. చెన్నేకొత్తపల్లి మండలం, నాగసముద్రం గేట్ విద్యుత్ సబ్ స్టేషన్ ఆవరణలో శనివారం విద్యుత్ శాఖ సిజిఎం సంపత్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే పరిటాల సునీత రైతులకు విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్లు అందజేశారు. మొత్తం 25 మంది రైతులకు ఈ ట్రాన్స్ ఫార్మర్లు అందాయి. రామగిరి మండల రైతులకు 20 ట్రాన్స్ ఫార్మర్లు పంపిణీ చేశామని, ఒకటి రెండు రోజుల్లో కనగానపల్లి మండల రైతులకు కూడా 25 ట్రాన్స్ఫార్మర్లు పంపిణీ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ అధికారులు, స్థానిక తెలుగుదేశం పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత మాట్లాడుతూ నియోజకవర్గంలో రైతులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా చూస్తామని, విద్యుత్ సమస్యల పరిష్కారంలో ఎలాంటి రాజకీయాలకు తావులేదని స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇప్పటికే అన్ని ప్రాంతాల్లో రైతులకు ట్రాన్స్ ఫార్మర్లు అందజేసినట్లు తెలిపారు. విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ మన అనంతపురం జిల్లా వాసి కావడం సంతోషకరమని, జిల్లా పరిస్థితులపై పూర్తి అవగాహన ఉన్న ఆయన ఎప్పుడు అడిగినా ట్రాన్స్ఫార్మర్ల మంజూరుపై సానుకూలంగా స్పందిస్తున్నారన్నారు. నియోజకవర్గానికి ప్రస్తుతం 300 ట్రాన్స్ఫార్మర్లు అవసరమని, అలాగే వేపకుంట, ఆలమూరు, దాదులూరు, న్యామద్దల వంటి ప్రాంతాలలో నాలుగు కొత్త విద్యుత్ సబ్ స్టేషన్లను మంజూరు చేయాలని ఈ సందర్భంగా సీజీఎంను కోరారు. కాంట్రాక్టర్ల ద్వారా విద్యుత్ స్తంభాలు నాటినప్పటికీ లైనింగ్ పనులు సరిగా జరగడం లేదన్నారు. దీనిపై విద్యుత్ శాఖ సీజీఎం సంపత్ కుమార్ గారు స్పందిస్తూ.. ఎమ్మెల్యే సునీత విజ్ఞప్తి మేరకు రాబోయే డిసెంబర్ నెల లోపు నియోజకవర్గానికి 300 విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లను అందజేస్తామని హామీ ఇచ్చారు.

### సబ్సిడీతో ఉలవల పంపిణీ

చెన్నేకొత్తపల్లి మండల కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో రైతులకు ఎమ్మెల్యే సునీత 80 శాతం సబ్సిడీతో ఉలవలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, టీడీపీ నాయకులు, రైతులు పాల్గొన్నారు. మండలంలోని 10 రైతు భరోసా కేంద్రాల ద్వారా మొత్తం 150 క్వింటాళ్ల సబ్సిడీ ఉలవలను రైతులకు అందజేశారు. ఒక్కొక్క రైతుకు 10 కేజీల చొప్పున ఈ పంపిణీ జరిగింది. 10 కేజీల ఉలవల అసలు ధర 740 రూపాయలు కాగా, ప్రభుత్వం 592 రూపాయలను సబ్సిడీగా భరిస్తోంది. దీంతో రైతులు కేవలం 148 రూపాయలు మాత్రమే చెల్లించి ఈ విత్తనాలను పొందుతున్నారు. రైతులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

### మెడికల్ పీజీలో జాతీయ స్థాయి ర్యాంకర్ నవీన్‌కు ఎమ్మెల్యే అభినందనలు

రామగిరి మండలం పేరూరు గ్రామానికి చెందిన బెస్త జనార్దన్ కుమారుడు బెస్త నవీన్ మెడికల్ పీజీ ప్రవేశ పరీక్షలో జాతీయ స్థాయిలో 9వేల ర్యాంక్ సాధించి.. ఉచిత మెడికల్ పీజీ సీటును కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటాపురంలోని నివాసంలో ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మను నవీన్‌ను, ఆయన కుటుంబ సభ్యులు కలిశారు. నవీన్ తో పాటు వారి తల్లిదండ్రులకు శాలువా కప్పి ఘనంగా అభినందించారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులు జాతీయ స్థాయిలో ఇలాంటి ప్రతిభ కనబరచడం గర్వకారణమని ఆమె అభినందించారు.

# చిచ్చర పిడుగులు

## అమెరికాలో తెలుగు బాలుడి సంచలనం



**'సాట్'లో ఆశ్రిత్ తాళ్లూరి అసాధారణ ప్రతిభ**

**14 ఏళ్లకే 1600/1600 స్కోరు**

**మూడు ప్రాక్టీస్ టెస్టుల్లోనూ ఫుల్ మార్కులు**

**ఫుల్టన్ కౌంటీ (జార్జియా):** అమెరికా ఉన్నత విద్యలో అత్యంత కీలకమైన 'స్కాలస్టిక్ అసెస్మెంట్ టెస్ట్' (SAT) పరీక్షలో భారతీయ మూలాలున్న 14 ఏళ్ల తెలుగు బాలుడు ఆశ్రిత్ తాళ్లూరి అసాధారణ అద్భుత ప్రతిభ కనబరిచాడు. జార్జియా రాష్ట్రంలోని ఫుల్టన్ కౌంటీకి చెందిన ఆశ్రిత్ ఫైనల్ ఎగ్జామ్‌కు ముందు రాసిన మూడు ప్రాక్టీస్ టెస్టుల్లోనూ వరుసగా 1600 మార్కులు సాధించడం విశేషం. యూట్యూబ్ వీడియోలు, ట్యూషన్ల సహాయంతో పాటు, రైటింగ్, రీడింగ్ విభాగాల్లో ఒత్తిడికి లోనుకాకుండా ప్రశాంతంగా పరీక్ష పూర్తి చేశాడు. ఫలితాలు వెలువడి ఫుల్ స్కోర్ వచ్చిందని తెలియడంతో అతడి కుటుంబ సభ్యుల ఆనందానికి హద్దులు లేకుండా పోయాయి. ఆశ్రిత్ మిడిల్ స్కూల్లో ఉన్నప్పుడే 14.5 హైస్కూల్ క్రెడిట్లను పూర్తి చేశాడు. హార్వర్డ్, రైస్ విశ్వవిద్యాలయాలు నిర్వహించిన కాలేజీ స్థాయి సమ్మర్ ప్రోగ్రాంల్లోనూ పాల్గొని తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నాడు. ప్రస్తుతం 'ఇన్నోవేషన్ అకాడమీ'లో 9వ తరగతి చదువుతున్న ఆశ్రిత్ 'డ్యూయల్ ఎన్‌రోల్‌మెంట్' ద్వారా పాఠశాల చదువుతో పాటే రెండు కాలేజీ స్థాయి కోర్సులను కూడా అభ్యసిస్తున్నాడు. ఖాళీ సమయంలో ఇతర విద్యార్థుల కోసం SAT ప్రాక్టీస్ పేపర్లు రూపొందిస్తూ పరీక్షల్లో అనుసరించాల్సిన వ్యూహాలపై సూచనలు అందిస్తున్నాడు. చెస్ ఆడటం, విమానయాన రంగంపై ఆసక్తి పెంచుకోవడమే కాకుండా మెట్రో అట్లాంటా ప్రాంతంలో జరిగే 'హ్యాకథాన్'లలోనూ ఉత్సాహంగా పాల్గొంటున్నాడు. భవిష్యత్తులో నరాల వైద్య నిపుణుడు (న్యూరో సర్జన్)గా స్థిరపడడమే తన లక్ష్యమని ఆశ్రిత్ తెలిపాడు.

## ఒమన్ క్రికెట్ టీమ్‌లో మనోడు

**అండర్-14 విభాగంలో రాణిస్తున్న తెలుగు కుర్రాడు కొండేటి పార్థు ఎంపిక**

**సీబీఎస్ఈ జాతీయ జట్టులో చోటు**



**సిరిసిల్ల:** లక్ష్యానికి శ్రమ తోడైతే సాధించలేనిదేమీ లేదని తెలంగాణ రాష్ట్రం సిరిసిల్ల జిల్లాకు చెందిన ఒక బాలుడు నిరూపించాడు. క్రికెట్‌పై ఉన్న మక్కువ, కఠిన శ్రమతో అండర్-14 సీబీఎస్ఈ ఒమన్ జాతీయ క్రికెట్ జట్టుకు ఎంపికయ్యాడు. 14 ఏళ్ల వయసులోనే విదేశీ గడ్డపై క్రికెట్ మైదానంలో ప్రాక్టీస్‌నే నమ్ముకుని చిచ్చరపిడుగులా రాణిస్తున్నాడు. రాజన్న సిరిసిల్ల జిల్లా ఎల్లారెడ్డిపేట మండలం నారాయణపూర్‌కు చెందిన ప్రవాస దంపతులు కొండేటి దేవేందర్-సంజన పెద్ద కుమారుడే పార్థు. దేవేందర్ కుటుంబం 2022 నుంచి ఒమన్‌లోని వాడికబీర్ ప్రాంతంలో నివసిస్తోంది. పార్థు అక్కడ ఇండియన్ స్కూల్ ఆఫ్ వాడికబీర్‌లో 7వ తరగతి చదువుతున్నాడు. 3వ తరగతి నుంచే క్రికెట్ ప్రాక్టీస్ మొదలుపెట్టిన పార్థు మొదట పాఠశాల జట్టులో ప్రధాన బౌలర్‌గా సేవలందించి క్రమంగా ఒమన్ అండర్-14 సీబీఎస్ఈ జట్టుకు ఎంపికయ్యాడు.

తమిళనాడులోని మధురై వేదికగా అక్టోబరు 24 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న జాతీయ స్థాయి టోర్నమెంట్‌లో పార్థు ఒమన్ జట్టుకు ప్రాతినిధ్యం వహించనున్నాడు. ఈ టోర్నీ కోసం ఒమన్ జట్టు అక్టోబరు 22న భారత్‌కు చేరుకోనుంది. ఈ పోటీల్లో భారతదేశంలోని 8 జోన్ల జట్లతో పాటు గల్ఫ్ కో-ఆపరేషన్ కౌన్సిల్ దేశాలకు చెందిన కొన్ని జట్లు పాల్గొంటున్నాయి. ఇన్నాళ్ల కృషి ఫలించి నేషనల్ టీమ్‌కు ఎంపికవ్వడం సంతోషంగా ఉందని, జాతీయ టోర్నీలో అత్యుత్తమ బౌలింగ్ ప్రదర్శన ఇవ్వడమే తన లక్ష్యమని పార్థు వెల్లడించాడు. ఉదయం, సాయంత్రం వేళల్లో గంటల కొద్దీ చేసిన సాధనే తన కుమారుడిని ఈ స్థాయికి చేర్చిందని తండ్రి దేవేందర్ ఆనందం వ్యక్తం చేశారు.



**ఉపాధి కోసం విదేశాలకు వెళ్లిన వారికి సువర్ణావకాశం**

**అంబేడ్కర్ ఓపెన్ వర్సిటీ ఆన్‌లైన్ డిగ్రీ, పీజీ కోర్సులు**

**దరఖాస్తులకు అక్టోబరు 15 వరకు గడువు**

## ప్రవాసులకూ దూర విద్య

**హైదరాబాద్:** ఆర్థిక పరిస్థితులు, ఇతర కారణాలతో చదువులను మధ్యలోనే వదిలేసి విదేశాలకు వెళ్లినవారు ఇకపై ఆయా దేశాల నుంచే ఉన్నత విద్య పూర్తి చేయవచ్చు. హైదరాబాద్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో ఆన్‌లైన్‌లో డిగ్రీ, పీజీ కోర్సులు అందుబాటులోకి వచ్చాయి. గల్ఫ్‌తో పాటు ఇతర దేశాలకు వెళ్లి వివిధ వృత్తుల్లో స్థిరపడిన వారిలో కొందరు విద్యార్హత లేక ఉద్యోగాలకు దూరమయ్యేవారు. ఈ నేపథ్యంలో ఓపెన్ యూనివర్సిటీ 2026-27 నుంచే ఆన్‌లైన్ కోర్సులు ప్రారంభిస్తోంది.

ఆంగ్లంలో సాధారణ పరిజ్ఞానం, కనీస విద్యార్హతతో పలువురు వివిధ దేశాలకు వెళ్తున్నారు. ఇటీవలి కాలంలో గల్ఫ్ దేశాల్లోని కంపెనీలు విద్యార్హతలపై దృష్టి సారించాయి. డిగ్రీ ఉన్న వారికి మంచి జీతాలు చెల్లిస్తున్నాయి. గల్ఫ్ దేశాల్లో ఉభయ తెలుగు రాష్ట్రాలకు చెందిన 25 లక్షల మంది ఉంటారని అంచనా. వీరిలో చాలా మంది నిరక్షరాస్యులు. ఇటీవలి కాలంలో కనీస విద్యార్హత ఉన్నవారు ఓపెన్‌లో పదో తరగతి చదివిన, పాసైన వారు ఇంటర్ పూర్తి చేస్తున్నారు. డిగ్రీ పూర్తి చేయాలంటే మాత్రం ఇప్పటి వరకు భారత్‌కు రావాల్సి ఉండేది. స్టడీ సెంటర్లకు హాజరు కావడం, ప్రయాణ ఖర్చులు, ఉద్యోగానికి సెలవులు భారంగా మారేవి.

ఈ నేపథ్యంలో ప్రవాస భారతీయులకు ఆన్‌లైన్ కోర్సులు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని యూనివర్సిటీ అధికారులు, ప్రతినిధులు అభిప్రాయపడ్డారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ చైర్మన్ అంబాసిడర్ డాక్టర్ బీఎం వినోద్‌కుమార్, వైస్ చైర్మన్ మంద భీంరెడ్డిలతో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఘంటా చక్రపాణి, రిజిస్ట్రార్ డాక్టర్ ఎల్.విజయకృష్ణారెడ్డి, వివిధ విభాగాల అధిపతులు సమావేశమ య్యారు. డిజిటల్ విధానంలో విద్యను అందుబాటులోకి తీసుకు రావడం ద్వారా గల్ఫ్ సహా వివిధ దేశాల్లోని ప్రవాసులకు ఉన్నత విద్యా అవకాశాలను మరింత సులభతరం చేయవచ్చని నేతలు, అధికారులు చర్చించారు. అందువల్ల ప్రస్తుత విద్యా సంవత్సరం నుంచే బీకాం (తెలుగు, ఆంగ్ల మాధ్యమం), ఎంఏ (తెలుగు), ఎంకాం, ఎంబీఏ (ఆంగ్ల మాధ్యమం) కోర్సులను ఆన్‌లైన్ విధానంలో అందించేందుకు అంబేడ్కర్ వర్సిటీకి యూజీసీ అనుమతి ఇచ్చింది. ఆన్‌లైన్‌లో డిగ్రీ, పీజీ ప్రవేశాలకు అక్టోబరు 15 వరకు గడువు ఉంది. మరిన్ని వివరాలకు BRAOU అధికారిక వెబ్‌సైట్ చూడవచ్చు.

హెల్ప్‌లైన్ నెంబర్లు: 040-23680 333/555


టోల్‌ఫ్రీ నెంబరు: 1800 599 0101

## వైసీపీ సైకోల వికృత రూపం!

**అమెరికాలో తెలుగు మహిళల మానప్రాణాలతో ట్రోలింగ్**

**పాకిస్తాన్‌తో కలిసి దేశద్రోహానికీ వెనుకాడని వైనం**

**ఎన్ఆర్ఐల తీవ్ర నిరసన**



**అమరావతి/వాషింగ్టన్:** రాజకీయ కక్ష సాధింపులు విదేశాల్లో ఉన్న భారతీయుల పరువుతీసే స్థాయికి దిగజారాయి. అమెరికాలో నివసిస్తున్న తెలుగు మహిళల సాధారణ వీడియోలను పట్టుకుని, వాటికి అసభ్యకర శీర్షికలు తగిలించి సోషల్ మీడియాలో "ఫేక్ ప్రోపగండా" నడుపుతున్న వైసీపీ సైకో ట్రోలింగ్ బ్యాచ్ గుట్టును ఎన్ఆర్ఐలు సాక్ష్యాలతో సహా రట్టు చేశారు.

**కరోనా కాలం నాటి సరదా వీడియోపై మురికి రాతలు!**

2020లో కరోనా లాక్‌డౌన్ సమయంలో అమెరికాలోని తమ వీధిలో కొందరు తెలుగు మహిళలు సంప్రదాయ చీరకట్టులో ఆనందంగా డ్యాన్స్ చేస్తూ ఒక రీల్ చేసుకున్నారు. అయితే ఐదేళ్ల నాటి ఈ వీడియోను తవ్వి తీసి వైసీపీ సోషల్ మీడియా హ్యాండిల్స్, ఉత్తరాంధ్రానవ్ (UttarakhandNow), పాకిస్తాన్ నుంచి బోట్ అకౌంట్ల ద్వారా విపరీతంగా ప్రచారం చేశారు. "అమెరికాలో ఇండియన్లు రెడ్‌లైట్ ఏరియా నడుపుతున్నారు" అంటూ అత్యంత నీచమైన క్యాప్షన్లతో దేశ ప్రతిష్టను దిగజార్చేలా ప్రవర్తించారు.

**బూతు రాజకీయంపై ఎన్ఆర్ఐ మహిళ ఫైర్!**

ఈ మురికి ప్రచారంపై అమెరికాకు చెందిన @EDWISERLADY అనే మహిళా నెటిజన్ విరుచుకుపడ్డారు. చీరకట్టుపై నీచమైన ముద్రలా? "మహిళలు తమ ఇంటి ముందు సరదాగా నవ్వుతూ, డ్యాన్స్ చేయడానికి కూడా మీ పర్మిషన్ కావాలా? ఆనందంగా ఉంటే దానికి 'రెడ్‌లైట్ ఏరియా' అని ముద్ర వేస్తారా?" అని ప్రశ్నించారు.

**ఫ్యాక్ట్ లేదు.. కేవలం ఫాంటసీలు:** "పాత వీడియోలకు జుగుప్సాకరమైన క్యాప్షన్లు తగిలించి విషం చిమ్ముతున్నారు. మీరు ఎన్ని ఫేక్ అకౌంట్లు పెట్టి ఏడ్చినా మహిళల ఆనందాన్ని, భారతీయ సంస్కృతిని తగ్గించలేరు" అని ఎండగట్టారు.

**ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకోవాలి**

వివాదాస్పద జగన్ మాజీ పాడు సహాయకుడు, వైసీపీ పేటీఎం సోషల్ మీడియా హ్యాండిల్స్ ద్వారానే ఈ ఫేక్ వార్తలు వ్యాప్తి చెందుతున్నాయని నెటిజన్లు ఆరోపిస్తున్నారు. ఒక భారతీయుడి పరువును ఇంకో భారతీయుడే తీసేలా చేస్తున్న ఇలాంటి సైకో నెట్‌వర్క్‌లపై కేంద్ర విదేశాంగ శాఖ, భారత ఎంబసీ, ఏపీ ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఎన్ఆర్ఐ కమ్యూనిటీ డిమాండ్ చేస్తోంది.

# ఎస్ఐఆర్ ప్రక్రియ మరింత శులభతరం

## భారత ఎన్నికల సంఘం కీలక నిర్ణయం




ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియకు సంబంధించి కేంద్ర ఎన్నికల సంఘం కీలక నిర్ణయం తీసుకుంది. ఎస్ఐఆర్‌కు సంబంధించి నోటీసులు అందుకున్న ఓటర్లు ఇకపై తప్పనిసరిగా బూత్ లెవల్ అధికారులను స్వయంగా కలవాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. ఓటర్లకు మరింత సౌకర్యంగా ఉండేలా ప్రక్రియను సులభతరం చేస్తున్నట్లు తెలిపింది. నోటీసులు అందుకున్న ఓటర్ల ఇళ్లకే వెళ్లి అవసరమైన వివరాలు, పత్రాలను సేకరిస్తారని వెల్లడించింది. ఓటర్లు కార్యాలయాలు లేదా వద్దకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఇంటి వద్దే ప్రక్రియను పూర్తి చేసుకునే అవకాశం కల్పించింది.అంతేకాకుండా, ఓటర్లు సమర్పించే అవసరమైన డాక్యుమెంట్లను బీఎల్ఓలే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేస్తారని తెలిపింది.

దీంతో పత్రాల సమర్పణ, అప్‌లోడ్ విషయంలో ఓటర్లపై అదనపు భారం ఉండదని స్పష్టం చేసింది. ప్రక్రియలో భాగంగా ఓటర్ల వివరాల పరిశీలన, అర్హతకు సంబంధించిన పత్రాల ధ్రువీకరణ వంటి అంశాలను బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి చేపట్టనున్నారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు అందుబాటులో ఉన్న సంబంధిత పత్రాలను బీఎల్ఓలకు అందిస్తే సరిపోతుందని ఎన్నికల సంఘం పేర్కొంది. ఈ నిర్ణయం ద్వారా ప్రక్రియలో ఓటర్లకు ఎదురయ్యే ఇబ్బందులను తగ్గించడంతో పాటు, పత్రాల సమర్పణ ప్రక్రియను మరింత సులభతరం చేయాలని భావిస్తోంది.

# ప్రేమానందజీ ఆశ్రమంలో విషాదం



## నాలుగో అంతస్తు నుంచి పడి ఆయన శిష్యుడొకరు మృతి

ప్రసిద్ధ ఆధ్యాత్మిక వేత్త ప్రేమానంద్ జీ మహారాజ్‌కు చెందిన మథురలోని ఆశ్రమంలో ఈ ఉదయం తీవ్ర విషాదం చోటుచేసుకుంది. బృందావన్‌లోని 'గురుకృపా కుంజ్' ఆశ్రమం నాలుగో అంతస్తు నుంచి పడి ఆయన శిష్యుడొకరు మృతి చెందారు. ప్రాథమికంగా ఇది ఆత్మహత్యగా అనుమానిస్తున్నప్పటికీ, పోలీసులు అన్ని కోణాల్లో సమగ్ర విచారణ జరుపుతున్నారు. మృతుడిని మధ్యప్రదేశ్‌లోని జబల్‌పూర్‌కు చెందిన దీపక్ లోధిగా గుర్తించారు. ఆయన ఆశ్రమంలో 'రసిక్ దులారీ శరణ్' అనే పేరుతో ఉంటున్నారు.

శనివారం ఉదయం దాదాపు 10:30 గంటల ప్రాంతంలో ఈ ఘటన జరిగింది. నాలుగో అంతస్తు నుంచి కిందపడటంతో ఆయన తల, శరీరానికి తీవ్ర గాయాలయ్యాయి. తీవ్రంగా గాయపడిన ఆయనను ఆశ్రమ ప్రతినిధులు వెంటనే స్థానిక ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ ఆయన తుది శ్వాస విడిచారు. ఆసుపత్రికి తరలించిన అనంతరమే ఆశ్రమ వర్గాలు పోలీసులకు సమాచారం అందించాయి. ఘటనా స్థలానికి చేరుకున్న ఫోరెన్సిక్ బృందం ఆధారాలు సేకరించింది. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం భద్రపరిచారు. జబల్‌పూర్‌లో ఉన్న మృతుడి కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని, వారు ఆదివారం ఉదయానికి మథుర చేరుకున్న తర్వాత పోస్ట్‌మార్టం నిర్వహిస్తామని పోలీసులు తెలిపారు.

# ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో సక్సెస్

## పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు : స్థల కేటాయింపు పత్రాలందించిన కేంద్ర మంత్రి అమిత్ షా






ఉత్తర్ ప్రదేశ్ ఇంటర్నేషనల్ ట్రేడ్ షో 2026 వేదికగా యూపీ పారిశ్రామికాభివృద్ధికి కీలక అడుగు పడింది. యమునా ఎక్స్‌ప్రెస్‌వే ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ అథారిటీ పరిధిలో వివిధ రంగాలకు చెందిన ఐదు ప్రముఖ సంస్థలకు రూ. 469 కోట్ల అంచనా వ్యయంతో పారిశ్రామిక ప్రాజెక్టుల ఏర్పాటుకు స్థల కేటాయింపు పత్రాలను కేంద్ర హోం, సహకార శాఖ మంత్రి అమిత్ షా అందించారు. ఈ కేటాయింపుల ద్వారా ప్రాంతంలో మొత్తం 71,190 చదరపు మీటర్ల భూమిని కేటాయించారు. ఈ ఐదు ప్రాజెక్టులు అందుబాటులోకి రావడం ద్వారా దాదాపు 4,625 మందికి ప్రత్యక్షంగా ఉద్యోగావకాశాలు లభించనున్నాయి. కేవలం పెట్టుబడి ప్రతిపాదనల స్థాయిలోనే కాకుండా, వాటిని నేరుగా క్షేత్రస్థాయిలో అమలు చేయడానికి ఈ కార్యక్రమం బాటలు వేసింది. కేటాయింపు పత్రాల అందజేత అనంతరం పారిశ్రామికవేత్తలతో కేంద్ర హోం మంత్రి అమిత్ షా ముఖాముఖి మాట్లాడారు. ఉత్తర్ ప్రదేశ్‌లో పారిశ్రామిక రంగాన్ని వేగవంతం చేయడం, స్థానిక తయారీ శక్తిని పెంచడం, సరఫరా గొలుసును బలోపేతం చేయడంపై ఆయన చర్చించారు. ప్రతిపాదించిన ప్రాజెక్టులు త్వరగా ఉత్పత్తి దశకు చేరుకునేలా పనులు వేగవంతం చేయాలని ఈ సందర్భంగా పారిశ్రామికవేత్తలను అమిత్ షా కోరారు. భూమి పొందిన సంస్థల్లో సీ అండ్ ఆర్ టెక్స్‌టైల్స్, పర్ఫెక్ట్‌ప్యాక్ లిమిటెడ్, ఎక్స్‌పోర్ట్స్ ఇంటర్నేషనల్, సింప్లాస్ట్ ఇండియా, సాహు ఎక్స్‌పోర్ట్స్ ఉన్నాయి.

# తృణమూల్ నేత కుణాల్ ఘోష్ కారుపై కోడిగుడ్లతో దాడి



పశ్చిమ బెంగాల్‌లోని హుగ్లీ జిల్లా శ్రీరాంపూర్‌లో ఉద్రిక్తత నెలకొంది. మాజీ ముఖ్యమంత్రి మమత బెనర్జీ వర్గానికి చెందిన తృణమూల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే కుణాల్ ఘోష్ వాహనంపై గుర్తుతెలియని వ్యక్తులు కోడిగుడ్లు, రాళ్లతో దాడికి పాల్పడ్డారు. శ్రీరాంపూర్‌లో మమత బెనర్జీ నిర్వహించాల్సిన బహిరంగ సభకు వెళుతుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. కుణాల్ ఘోష్ వాహనాన్ని చుట్టుముట్టిన గుంపు 'కుణాల్ ఘోష్ గో బ్యాక్' అంటూ నినాదాలు చేశారు. ఆందోళనకారులు కోడిగుడ్లు, రాళ్లు రువ్వడంతో ఆయన ప్రయాణిస్తున్న కారు వెనుక అద్దం పూర్తిగా ధ్వంసమైంది.ఈ ఆకస్మిక దాడి, భద్రతా లోపం కారణంగా ఘోష్ తన శ్రీరాంపూర్ పర్యటనను రద్దు చేసుకుని తిరిగి కోల్‌కతాకు పయనమయ్యారు. రాష్ట్రంలో 'జంగల్ రాజ్' నడుస్తోందని ఘోష్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. దాడి జరిగిన సమయంలో అక్కడ ఒక్క పోలీసు కూడా లేకపోవడంపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనపై లాల్ బజార్ లేదా భవానీ భవన్‌లోని పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ దాడిని తీవ్రంగా ఖండించిన మాజీ సీఎం మమతా బెనర్జీ, రాష్ట్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ (బీజేపీ) పై విమర్శలు గుప్పించారు. 'బెంగాల్‌లో శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తూ అల్లర్లు సృష్టించవద్దు' అని ఆమె హెచ్చరించారు. ఈ ఘటనలో కుణాల్ ఘోష్‌కు గాయాలయ్యాయని, దాడి జరిగిన స్థలానికి తాను స్వయంగా వెళ్లి పరిస్థితిని పరిశీలిస్తానని చెప్పారు. ఏబీజే నాయకులు, కార్యకర్తలను బీజేపీ శ్రేణులు లక్ష్యంగా చేసుకుని దాడులకు పాల్పడుతున్నాయని ఆమె ఆరోపించారు.

# భారత సెమీ కండక్టర్ రంగానికి మహర్దశ



భారతదేశంలో సెమీకండక్టర్ తయారీ పర్యావరణ వ్యవస్థ వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, దీని నిజమైన విలువ, ఆర్థిక ప్రయోజనాలు రాబోయే 3 నుంచి 5 సంవత్సరాలలో దశలవారీగా లభిస్తాయని '360 వన్ క్యాపిటల్' రీసెర్చ్ నివేదిక తెలిపింది. ప్రాజెక్టుల ప్రారంభం, గ్లోబల్ కస్టమర్ల అనుమతులు, ఉత్పత్తి స్థిరత్వం సాధించడం వంటి ప్రక్రియల ద్వారా ఈ రంగం పురోగమిస్తుందని పేర్కొంది. భారతదేశంలో సెమీకండక్టర్ల డిమాండ్ 2025 నాటికి 56 బిలియన్ డాలర్లు (రూ. 4.6 లక్షల కోట్లు) ఉండగా, 2030 నాటికి ఇది 117 బిలియన్ డాలర్లకు (రూ. 9.7 లక్షల కోట్లు)చేరుతుందని అంచనా. ఇది ఏటా దాదాపు 16 శాతం వార్షిక వృద్ధి రేటును సూచిస్తుంది. 'ఇండియా సెమీకండక్టర్ మిషన్' (ఐఎస్ఎం 1.0) కింద ఆమోదించిన 12 ప్రాజెక్టుల ద్వారా 18 బిలియన్ డాలర్లకు పైగా పెట్టుబడులు వస్తున్నాయి.

## భవిష్యత్తులో భారీ లబ్ధి

భవిష్యత్తులో వచ్చే ఐఎస్ఎం 2.0' పథకం ద్వారా మరొక 35 బిలియన్ డాలర్లకు పైగా కొత్త పెట్టుబడులు వచ్చే అవకాశం ఉంది. ప్రత్యక్షంగా చిప్ ఫ్యాబ్‌లు, (అసెంబ్లీ, టెస్టింగ్) కేంద్రాల ద్వారా నేరుగా లాభాలు రావడానికి కొంత సమయం పడుతుంది. కానీ సమీప భవిష్యత్తులో నిర్మాణం, యుటిలిటీస్ (పవర్, వాటర్), ఎలక్ట్రానిక్స్ తయారీ, ఇంజనీరింగ్, ఆటోమేషన్, పరికరాల సపోర్ట్ వంటి అనుబంధ రంగాలకు భారీగా ఆదాయ అవకాశాలు లభిస్తాయి. ఈ రంగాన్ని స్వల్పకాలిక వ్యాపార కోణంలో కాకుండా 10 నుంచి 15 సంవత్సరాల సుదీర్ఘ దృక్పథంతో చూడాలని నివేదిక స్పష్టం చేసింది. 'ఇప్పుడు ప్లాంట్లు లేదా ఫ్యాక్టరీలు నిర్మించగలమా లేదా అనేది ప్రశ్న కాదు. ఆ ఫ్యాక్టరీలు నాణ్యమైన చిప్‌లను ఉత్పత్తి చేయగలవా, అంతర్జాతీయ కస్టమర్లను మెప్పించగలవా, భారీ స్థాయిలో వ్యాపారాన్ని నడపగలవా అనేదే అసలైన సవాలు.' అని పేర్కొంది.

# అణ్వాయుధాల తయారీలో సౌదీ?



అమెరికా: పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతున్న వేళ సౌదీ అరేబియా అణు కార్యక్రమంపై కీలక సమాచారం వెలుగులోకి వచ్చింది. భవిష్యత్తులో సౌదీ అరేబియా అణ్వాయుధాలను అభివృద్ధి చేసే అవకాశాన్ని తోసిపుచ్చలేమని అమెరికా నిఘా సంస్థలు అంచనా వేసినట్లు 'వాషింగ్టన్ పోస్ట్' వెల్లడించింది. అమెరికా కాంగ్రెస్‌కు అందించిన రహస్య పత్రాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించినట్లు సదరు పత్రిక తెలిపింది. సౌదీ తన అణు కార్యక్రమాన్ని కేవలం విద్యుత్ ఉత్పత్తి వంటి శాంతియుత అవసరాలకే పరిమితం చేస్తుందా? లేదా భవిష్యత్తులో అణ్వాయుధాల తయారీ దిశగా వెళ్లే అవకాశం ఉందా? అనే అంశాలపై అమెరికాలో చర్చ జరుగుతోంది. పౌర అవసరాల కోసం సౌదీకి యురేనియం ఇచ్చేందుకు ఆ దేశంతో 30 ఏళ్ల

### ❑ అమెరికా రహస్య నివేదికలో కీలక అంశాలు

కాలానికి ఇటీవల అమెరికా ఒప్పందం కుదుర్చుకుంది. ఈ ఒప్పందంపై అమెరికా చట్టసభ సభ్యులు కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. యురేనియంను శుద్ధి చేసే సాంకేతికతను సౌదీ అరేబియాకు అందిస్తే, భవిష్యత్తుల్లో ఆ దేశం అణ్వాయుధాల తయారీ దిశగా వెళ్లే అవకాశముందని అమెరికా చట్టసభ సభ్యులు కొందరు ఆందోళన వ్యక్తం చేశారు. అమెరికా విదేశాంగ శాఖ మాత్రం ఈ ఒప్పందాన్ని సమర్థించింది. సౌదీ అరేబియా అణ్వాయుధ కార్యక్రమానికి అమెరికా మద్దతు ఇవ్వదని స్పష్టం చేసింది. పౌర అణుశక్తి రంగంలో సహకారాన్ని పెంచుతూనే అణ్వస్త్ర వ్యాప్తి నిరోధానికి అవసరమైన రక్షణ చర్యలు ఉంటాయని పేర్కొంది.

# ట్రంప్‌నకు ఇరాన్ కీలక ప్రతిపాదన

### ఏడు రోజుల కాల్పుల విరమణకు రెడీ



ఇరాన్: అమెరికా-ఇరాన్ మధ్య కొన్ని నెలలుగా ఉద్రిక్తతలు కొనసాగుతున్నాయి. ఈ రెండు దేశాల మధ్య నెలకొన్న యుద్ధవాతావరణాన్ని ముగించేందుకు ఇరాన్ ముందు కొచ్చింది. ఈ మేరకు ఏడు రోజుల కాల్పుల విరమణ కోసం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు ప్రతిపాదన చేసింది. అయితే, ఈ ప్రతిపాదనను ట్రంప్ తిరస్కరించినట్లు తెలుస్తోంది. అమెరికా తమ డిమాండ్లకు అంగీకరిస్తే వ్యూహాత్మక జలమార్గమైన హర్మూజ్ జలసంధిని తిరిగి తెరుస్తామని టెహ్రాన్ ప్రతిపాదిం చింది. ఈ ఏడాది ఫిబ్రవరి 28న ఇరాన్, అమెరికా- ఇజ్రాయెల్ మధ్య ప్రారంభమైన పోరాటాన్ని ఏడు రోజుల్లోగా ముగిస్తామని ప్రకటించింది. ఈ మేరకు ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి శుక్రవారం ఐక్యరాజ్య సమితి వద్ద విలేకరులతో మాట్లాడారు. అమెరికా తమ షరతులను అంగీకరిస్తే ఏడు రోజుల్లో హర్మూజ్ జలసంధిని తిరిగి తెరిచి, సాధారణ నౌకా యానాన్ని పునరుద్ధరించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఇరాన్ బలవంతాన్ని, బెదిరింపులను, భయపెట్టే చర్యలను అంగీకరించదని, ఒత్తిడికి లొంగి తన సార్వభౌమ హక్కులను వదులుకోదని అరాఘ్చి స్పష్టం చేశారు. 'ఇప్పుడు నిర్ణయం అమెరికా చేతిలో ఉంది. హర్మూజ్ జలసంధిని తిరిగి తెరవాలనే చిత్తశుద్ధి అమెరికాకు ఉంటే, అందుకు అవసరమైనవన్నీ ఇప్పుడు సిద్ధంగా ఉన్నాయి' అని ఆయన పేర్కొన్నారు. అబ్బాస్ అరాఘ్చి మాట్లాడిన కొన్ని గంటల తర్వాత ట్రంప్ ఈ ప్రతిపాదనను తిరస్కరించినట్లు అంతర్జాతీయ వార్తా కథనాలు వెలువడ్డాయి. ఈ ప్రతిపాదన గత ఒప్పందాన్ని పోలి ఉండటం, ఇరాన్ తన హామీలను అమలు చేస్తుందా? అనే విషయంలో ట్రంప్‌నకు అనుమానాలు ఉన్నట్లు తెలుస్తోంది. కాగా, అమెరికా నౌకాదళ దిగ్బంధాన్ని ఎత్తివేయడం, ఇరాన్‌పై చమురు ఆంక్షలను సడలించడం, లెబనాన్‌ను కాల్పుల విరమణ పరిధిలోకి తీసుకురావడం, ఇరాన్ అణు కార్యక్రమంపై చర్చలను పునఃప్రారంభించడం వంటి ప్రతిపాదనలను అమెరికా ముందు ఇరాన్ ఉంచినట్లు తెలుస్తోంది.

# అఫ్ఘాన్‌పై పాక్ వైమానిక దాడులు



ఇస్లామాబాద్/కాబూల్: అఫ్ఘానిస్థాన్-పాకిస్థాన్ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు ఒక్కసారిగా ముదిరాయి. ద్యూరాండ్ లైన్ వెంబడి బలూచిస్తాన్‌లోని చమన్, గులిస్తాన్ సెక్టార్ల వద్ద పాక్ సైన్యం జరిపిన భారీ వైమానిక, డ్రోన్ దాడుల్లో కనీసం 17 మంది తాలిబాన్ సైనికులు మరణించారు. తాలిబాన్ సైనిక స్థావరాలు, బంకర్లు, లాజిస్టిక్ పోస్టులను లక్ష్యంగా చేసుకుని పాక్ దళాలు గురువారం ఈ ఆపరేషన్ నిర్వహించాయి. మరోవైపు పాక్ చేసిన ఆరోపణలను అఫ్ఘాన్‌లోని తాలిబాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. పాక్ దాడుల్లో నలుగురు అమాయక పౌరులు ప్రాణాలు కోల్పోయారని తాలిబాన్ ప్రతినిధి జబీహుల్లా ముజాహిద్ తెలిపారు. దీనికి పాక్ సైన్యం తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని, తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు.

### కాంగో కూలిన విమానం: 14 మంది మృతి



కాంగో: డెమొక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలో ఘోర విమాన ప్రమాదం జరిగింది. కిక్విట్ నుంచి రాజధాని కిన్షాసాకు వెళ్తున్న ఓ విమానం కేంజ్ ప్రాంతంలో కుప్పకూలడంతో ఈ ఘటన చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో 14 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో సైనిక న్యాయస్థానం అధిపతి లెఫ్టినెంట్ జనరల్ ముటోంబో కటలాయి టియెండె, సాయుధ దళాల ఆడిటర్ జనరల్ లెఫ్టినెంట్ జనరల్ బకుమి లికులియా ఉన్నట్లు స్థానిక మీడియా కథనాలు వెల్లడించాయి. అయితే.. విమానంలో సాంకేతిక లోపం తలతెత్తిందని, ఆ తర్వాతే కేంజ్ ప్రాంతంలో కుప్పకూలినట్లు తెలుస్తోంది. అయితే ప్రమాదానికి గల అసలు కారణాలు ఏమిటనే దానిపై స్పష్టత రాలేదు. ఈ ఘటనపై పూర్తి స్థాయి దర్యాప్తు అనంతరం మరిన్ని వివరాలు వెల్లడయ్యే అవకాశం ఉంది. కాగా.. ఈస్ట్ కాంగోలో సైన్యం పలు తిరుగుబాటు సమూహాలతో పోరాడుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ముఖ్యంగా రువాండా మద్దతుందని కాంగో ఆరోపిస్తున్న వీ23 తిరుగుబాటు దళాలతో అక్కడ ఘర్షణలు కొనసాగుతున్నాయి. ఇటీవలి కాలంలో తిరుగుబాటు దళాల దాడులు తీవ్రతరం కావడంతో ఈస్ట్ కాంగోలోని పలు ముఖ్య నగరాలు వారి ఆధీనంలోకి వెళ్లినట్లు సమాచారం.

## ఉగ్రవాదాన్ని ఆపకపోతే

# తీవ్ర పరిణామాలు

### ఐక్యరాజ్యసమితి వేదికగా పాక్‌కు భారత్ హెచ్చరిక



జెనీవా: ఐక్యరాజ్యసమితి సర్వసభ్య సమావేశం వేదికగా భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం జరిగింది. పాక్ ప్రధాని షెహబాజ్ షరీఫ్ ప్రసంగంలో కశ్మీర్ సహా 2025లో భారత్-పాక్ ఘర్షణ, సింధు జలాల ఒప్పందం తదితర అంశాలను ప్రస్తావించారు. బదులుగా భారత్ తన 'రైట్ టు రిప్లై' ద్వారా దీటుగా స్పందించింది. పాక్ ఉగ్రవాదానికి మద్దతిస్తోందని ఆరోపిస్తూనే.. ఆ పరిస్థితులు అలాగే కొనసాగిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించింది. ఈ విషయమై భారత రాయబారి పేటల్ గహ్లోత్ మాట్లాడు తూ షెహబాజ్ వ్యాఖ్యలు వింతగా ఉన్నాయన్నారు. ఉగ్రవాదంపై పాక్ వైఖరిని ప్రశ్నించిన ఆమె.. పగలు భద్రత గురించి మాట్లాడుతూనే, రాత్రివేళ ఉగ్రవాదాన్ని ప్రోత్సహి స్తోందని ఆరోపించారు. ఈ సందర్భంగా అల్‌ఖైదా మాజీ అధినేత ఒసామా బిన్‌లాడెన్ పాక్‌లోనే ఉన్నారన్న విషయాన్నీ ప్రస్తావించింది భారత్. 9/11 దాడుల సూత్రధారి పాక్‌లోని సైనిక అకాడమీకి సమీపంలో నివసించిన విషయాన్ని గుర్తుచేసింది. 'ఉగ్రవాదంపై మాకు ఆత్మరక్షణ హక్కు ఉంది. దానిని వినియోగిస్తాం. పాకిస్థాన్ నుంచి ఉగ్రవాదం కొనసాగితే పరిణామాలు తప్పవు' అని స్పష్టం చేసింది. 2025లో పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' అంశాన్ని కూడా భారత్ ప్రస్తావించింది. ఉగ్రవాదులకు ఎక్కడా దాక్కునేందుకు అవకాశముండదని గతంలోనే చూపామని చెప్పుకొచ్చింది. ఐరాసలో తన ప్రసంగంలో షెహబాజ్ షరీఫ్ కశ్మీర్ అంశాన్ని మరోసారి ప్రస్తావించారు. దక్షిణాసియాలో 2025 తరహా ఘర్షణలు పునరావృతం కాకూడదంటే కశ్మీర్ సమస్యకు న్యాయమైన, సముచితమైన పరిష్కారం అవసరమన్నారు. దీనిపై స్పందించిన భారత్.. జమ్మూకశ్మీర్ భారత్‌లోనే అంతర్భాగమని స్పష్టం చేసింది. పీఓకేలో మానవ హక్కుల పరిస్థితిపై దృష్టి సారించాలని కోరింది. అక్కడి ప్రజలను అడిగితే పాక్ ప్రభుత్వ చర్యలు, మానవ హక్కుల ఉల్లంఘనల గురించి తెలుస్తాయని భారత ప్రతినిధి వ్యాఖ్యానించారు. ఇక ప్రజాస్వామ్యం, మానవ హక్కులపై మాట్లాడిన భారత్.. పాక్‌లో సైన్యానిదే ప్రధాన పాత్ర అని, ప్రభుత్వాలు మారినా కీలక నిర్ణయాల విషయంలో ఆ ప్రభావం కొనసాగుతోందని ఆరోపించింది. ఆ దేశంలో మైనారిటీల పట్ల వ్యవహరిస్తున్న తీరును, అక్కడి దైవదూషణ చట్టాలను కూడా ప్రస్తావించింది.

సింధు జలాల ఒప్పందం అంశం ప్రస్తావనకు రాగా.. పహల్గామ్ ఉగ్రదాడి అనంతరం ఈ ఒప్పందాన్ని తాత్కాలికంగా నిలిపివేశామని భారత్ చెప్పింది. సరిహద్దు వెలుపల జరిగే ఉగ్రవాదానికి పాక్ మద్దతు ఉపసంహరిం చుకునే వరకూ ఈ నిర్ణయం అమల్లో ఉంటుందని మరోసారి స్పష్టం చేసింది. పాక్ తన విధానాలను ప్రపంచానికి వేరే విధంగా చూపేందుకు ప్రయత్నిస్తోందన్న భారత్.. తప్పుడు విషయాలను మళ్లీ మళ్లీ చేసినంత మాత్రాన అవి నిజాలుగా మారవని ఘాటుగా బదులిచ్చింది.

## హర్మూజ్ కాదు.. ట్రంప్ జలసంధి

### పేరు మారుస్తూ అమెరికా అధ్యక్షుడి పోస్ట్



అమెరికా: ఇరాన్‌తో కొనసాగుతున్న ఉద్రిక్తతల నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి సంచలన మ్యాప్‌ను షేర్ చేశారు. ప్రపంచంలో అత్యంత కీలకమైన సముద్ర మార్గాల్లో ఒకటైన హర్మూజ్ జలసంధి పేరును మార్చి దానికి 'ట్రంప్ జలసంధి' అని పేరు పెట్టారు. ఆ మ్యాప్‌ను తాజాగా సోషల్ మీడియాలో పోస్టు చేశారు. హర్మూజ్ జలసంధిని అమెరికా నియంత్రణలోకి తీసుకున్నట్లు పేర్కొంటూ, దాని పేరును 'ట్రంప్ స్ట్రెయిట్'గా మార్చాలా అని ప్రశ్నించారు. ట్రంప్ వ్యాఖ్యల అనంతరం అమెరికా అధ్యక్ష భవనం కూడా సోషల్ మీడియాలో 'ట్రంప్ స్ట్రెయిట్' అని పేరు పెట్టిన మ్యాప్‌ను పంచుకుంది. ఈ పేరుకు మంచి సౌండింగ్ ఉందంటూ వ్యాఖ్యానించింది. గతంలో కూడా హోర్ముజ్ జలసంధిపై అమెరికా నియంత్రణ గురించి ట్రంప్ వ్యాఖ్యలు చేశారు. ఆగస్టులో ఈ ప్రాంతాన్ని 'న్యూ యూఎస్ టెరిటరీ'గా చూపించే మ్యాప్‌ను కూడా ఆయన సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. ప్రస్తుతం అమెరికా, ఇరాన్ మధ్య హర్మూజ్ జలసంధి విషయంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇలాంటి తరుణంలో ట్రంప్ ఇలాంటి మ్యాప్‌ను షేర్ చేయడం ఉద్రిక్తతలను మరింత పెంచేలా కనిపిస్తోంది. ప్రపంచ ముడి చమురు రవాణాకు అత్యంత కీలకమైన ఈ జలసంధిపై నియంత్రణ కోసం ఇరాన్, అమెరికా పోటీ పడుతున్నాయి.

# భారత్ డబుల్ బొనాంజా

## ఆసియా క్రీడల్లో కబడ్డీ పురుషులు, మహిళల జట్లకు స్వర్ణాలు

ఆసియా క్రీడలు 2026లో కబడ్డీ జట్లు అదరగొట్టాయి. శనివారం భారత పురుషుల కబడ్డీ కూడా స్వర్ణ పతకం సాధించింది. డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా బరిలోకి టీమిండియా.. ఇరాన్‌పై 40–34 తేడాతో ఘన విజయం సాధించి టైటిల్‌ను నిలబెట్టుకుంది. ఈ గెలుపుతో ఆసియా క్రీడల చరిత్రలో కబడ్డీ జట్టు రికార్డు స్థాయిలో గోల్డ్ మెడల్స్ సాధించడం విశేషం. అంతకు ముందు మహిళా కబడ్డీ జట్టు కూడా ఇరాన్‌పై గెలిచి పసిడిని సాధించిన సంగతి తెలిసిందే. దీంతో ఒకేరోజు కబడ్డీలో భారత్ ఖాతాలో రెండు స్వర్ణ పతకాలు వచ్చి చేరాయి. పురుషుల ఫైనల్‌లో భారత్‌కు ఇరాన్ గట్టి పోటీ ఇచ్చింది. తొలి అర్ధభాగం ముగిసే సమయానికి భారత జట్టు 17–18తో వెనుకబడింది. ప్రతి పాయింట్ కోసం ఇరు జట్లు తీవ్రంగా పోరాడాయి. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా సాగింది. అయితే రెండో అర్ధభాగంలో కెప్టెన్ సునీల్ కుమార్ నేతృత్వంలోని భారత జట్టు గేర్ మార్చింది. డిఫెన్స్‌ను పటిష్టం చేయడంతో పాటు రైడింగ్‌లోనూ వేగం పెంచింది. వరుసగా పాయింట్లు సాధిస్తూ ఇరాన్‌పై ఒత్తిడి పెంచింది. చివరికి 40–34తో మ్యాచ్‌ను సొంతం చేసుకుని స్వర్ణ పతకాన్ని ముద్దాడింది.




**పట్టికలో పదో స్థానం..**

ఆసియా క్రీడలు 2026లో ఇప్పటివరకు నాలుగు స్వర్ణాలతో భారత్ పతకాల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. 11 రజతాలు, 13 కాంస్యాలతో కలిపి మొత్తంగా భారత్ 28 పతకాలను సొంతం చేసుకుంది.

**మహిళల కబడ్డీలో భారత్‌కు స్వర్ణం**

భారత మహిళల కబడ్డీ జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చింది. ఉత్కంఠభరితంగా సాగిన ఫైనల్లో ఇరాన్‌ను 37–34తో ఓడించి ఈ ఆసియా క్రీడల్లో భారత్‌కు మూడో పసిడిని అందించింది. కీలక సమయంలో ఒత్తిడిని అధిగమిస్తూ.. చివరి వరకు పోరాట పటిమను ప్రదర్శించిన భారత అమ్మాయిలు చిరస్మరణీయ విజయం సాధించారు. భారత్–ఇరాన్ మధ్య ఫైనల్ పోరు ఆరంభం నుంచే హోరాహోరీగా సాగింది. పాయింట్ల కోసం ఇరు జట్లు తీవ్రంగా పోటీపడ్డాయి. పలుమార్లు ఇరాన్ ఆధిక్యంలోకి వెళ్లడంతో భారత శిబిరంలో ఉత్కంఠ నెలకొంది. ఒకానొక దశలో ఇరాన్ మ్యాచ్‌ను తమ వైపు తిప్పుకునేలా కూడా కనిపించింది. అయితే.. భారత క్రీడాకారిణులు ఒత్తిడిని జయిస్తూ సమష్టిగా పోరాడారు. కీలక సమయాల్లో ఒక్కో పాయింట్ సాధిస్తూ ఆధిక్యంలోకి దూసుకెళ్లారు. అదే సమయంలో.. మ్యాచ్ ముగింపు దశలో అవతలి టీమ్ చేసిన కొన్ని పొరపాట్లు కూడా భారత్‌కు కలిసొచ్చాయి. ముఖ్యంగా ప్రత్యర్థి రైడర్లిద్దరూ ఒకేసారి కోర్టులోకి ప్రవేశించడం అవతలి టీమ్‌కు ప్రతికూలంగా మారింది. చివరి విజిల్ మోగే సమయానికి స్కోరు 37–34తో భారత్ వైపు నిలిచింది. దీంతో ఈ సీజన్లో మూడో స్వర్ణం భారత్ ఖాతాలో చేరింది.




# క్వార్టర్ ఫైనల్‌లో అఫ్గానిస్థాన్‌తో ఢీ

ఆసియా క్రీడలు 2026 పురుషుల క్రికెట్‌లో టీమిండియా క్వార్టర్ ఫైనల్ ప్రత్యర్థి ఖరారైంది. డిఫెండింగ్ ఛాంపియన్స్‌గా బరిలోకి దిగనున్న టీమిండియా.. సోమవారం అఫ్గానిస్థాన్‌తో తలపడనుంది. శనివారం వర్షం కారణంగా జపాన్–నేపాల్ గ్రూప్–ఎ మ్యాచ్ రద్దు అయింది. దీంతో ఆతిథ్య దేశం జపాన్ టోర్నీ నుంచి నిష్క్రమించింది. టాప్ 2లో ఉన్న నేపాల్, అఫ్గాన్ తదుపరి దశకు అర్హత సాధించాయి. నేపాల్ తొలుత 15 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 149 పరుగులు చేసింది. సుందీప్ జోరా, లోకేశ్ బామ్ అద్భుతంగా బ్యాటింగ్ చేసి అర్ధసెంచరీలు సాధించారు. అయితే నేపాల్ ఇన్నింగ్స్ పూర్తయిన తర్వాత



జపాన్ ఛేదన ప్రారంభించే సమయానికి భారీ వర్షం కురిసింది. ఎంతసేపటికీ వర్షం తగ్గకపోవడంతో ఒక్క బంతి కూడా పడకుండానే మ్యాచ్‌ను రద్దు చేశారు. దీంతో జపాన్ లక్ష్యాన్ని ఛేదించే అవకాశం లేకుండానే టోర్నీ నుంచి నిష్క్రమించాల్సి వచ్చింది. జపాన్ నిష్క్రమణతో ఆసియా క్రీడల పురుషుల క్రికెట్ క్వార్టర్‌ఫైనల్ లైనప్ ఖరారైంది. పోటీలో భారత్, పాకిస్థాన్, బంగ్లాదేశ్, శ్రీలంక, నేపాల్, అఫ్గానిస్థాన్ జట్లు నిలిచాయి. సెప్టెంబర్ 28న భారత్ మ్యాచ్ జరగనుంది.

## గిల్ ఫిట్‌గా ఉన్నాడు

వెస్టిండీస్‌తో తొలి వన్డేకు ముందు టీమిండియాకు ఊరట లభించింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్ ఫిట్‌గా ఉన్నాడని బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ స్పష్టం చేశాడు.



శుక్రవారం ప్రాక్టీస్ సమయంలో పేసర్ మహ్మద్ సిరాజ్ వేసిన బంతి గిల్ కుడి మోచేతికి బలంగా తగిలింది. మైదానంలోనే దాదాపు 20 నిమిషాల పాటు చికిత్స తీసుకున్న గిల్.. ఆ తర్వాత నెట్స్‌లో త్రోడౌన్స్ ఎదుర్కొన్నాడు. దీంతో వెస్టిండీస్‌తో ఆదివారం జరగనున్న తొలి వన్డేకు గిల్ అందుబాటులో ఉంటాడా? లేదా? అన్న గందరగోళంగా మారింది. ఈ క్రమంలో బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ ఈ విషయంపై క్లారిటీ ఇచ్చాడు. 'గిల్ బాగానే ఉన్నాడు. మ్యాచ్ ఆడేందుకు సిద్ధంగా ఉన్నాడు' అని వెల్లడించాడు. ఇక జట్టులో చోటు కోసం నెలకొన్న తీవ్ర పోటీపై కూడా కోటక్ స్పందించాడు. ప్రతిభావంతుడైన ఓపెనర్ యశస్వి జైస్వాల్‌కు వరుసగా తుది జట్టులో చోటు దక్కకపోవడంపై ప్రశ్నించగా.. జట్టులో ఉన్న పోటీ కారణంగానే అతడు బెంచ్‌కే పరిమితమవుతున్నాడని వివరించాడు. 'జట్టులో చాలామంది ఆటగాళ్లు బాగా ఆడుతున్నారు. అందుకే పోటీ తీవ్రంగా ఉంది. జైస్వాల్ ఎంతటి ప్రతిభావంతుడో మనందరికీ తెలుసు. అవకాశం వచ్చిన ప్రతిసారీ తనను తాను నిరూపించుకున్నాడు. యశస్వి నైపుణ్యం, ప్రాక్టీస్, మానసిక స్థితిపై మేం ఎప్పటికప్పుడు దృష్టి పెడుతున్నాం. గౌతమ్ గంభీర్ కూడా అతడితో మాట్లాడుతుంటాడని తెలిపారు.



## అదరగొట్టిన భారత్

### ఫుట్‌బాల్‌లో 1-1తో పనామాతో మ్యాచ్ డ్రా

బెంగళూరు: పనామాతో జరిగిన అంతర్జాతీయ స్నేహపూర్వక ఫుట్‌బాల్ మ్యాచ్‌లో భారత జట్టు అద్భుత ప్రదర్శన కనబర్చి 1–1తో డ్రాగా ముగించింది. భారత్ తరపున రియాన్ విలియమ్స్ (41వ), పనామా నుంచి ఒమర్ వలెన్సియా (68వ) గోల్ సాధించారు. ప్రపంచ ర్యాంకింగ్స్‌లో భారత్ 138వ స్థానంలో, పనామా 44వ స్థానంలో ఉన్నాయి. వాస్తవానికి ఈ మ్యాచ్‌లో పనామా స్పష్టమైన ఫేవరెట్‌గానే బరిలోకి దిగింది. కానీ ఆరంభం నుంచే భారత ప్లేయర్లు దూసుకెళ్లారు. దాదాపు 70 నిమిషాల పాటు ఆటను తమ ఆధీనంలోనే ఉంచుకుని పదేపదే ప్రత్యర్థి గోల్‌పోస్ట్‌పై దాడులకు దిగారు. ఈక్రమంలో ప్రథమార్ధంలోనే రియాన్ విలియమ్స్ గోల్‌తో భారత్ 1–0 ఆధిక్యంలో నిలిచింది. ఆకాశ్ మిశ్రా అందించిన పాస్‌ను రియాన్ నేరుగా పోస్ట్‌లోకి పంపాడు. అయితే 68వ నిమిషంలో ఒమర్ వాలెన్సియా పనామాకు గోల్ అందించాడు.




## షాట్‌పుట్‌లో భారత్‌కు రజతం

భారత స్టార్ షాట్‌పుటర్ తజిందర్ పాల్ సింగ్ తూర్ ఆసియా క్రీడల్లో మరో పతకం సాధించాడు. శనివారం జరిగిన పురుషుల ఫైనల్‌లో 20.64 మీటర్ల అత్యుత్తమ త్రో వేసి రజత పతకాన్ని కైవసం చేసుకున్నాడు. దీంతో ఆసియా క్రీడల్లో వరుసగా మూడోసారి పతకం అందుకుని రికార్డు నెలకొల్పాడు. అయితే 2018 జకార్తా, 2022 హాంగ్‌జౌ ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకాలు సాధించిన తజిందర్.. ఈసారి మాత్రం రజతంతో సరిపెట్టుకున్నాడు. ఫైనల్లో తజిందర్ తొలి ప్రయత్నంలో 20.06 మీటర్లు విసిరాడు. ఆ తర్వాత 20.26 మీటర్లు, 19.77 మీటర్లు, 19.71 మీటర్లతో వరుసగా ప్రయత్నాలు చేశాడు. ఐదో ప్రయత్నంలో ఏకంగా 20.64 మీటర్లు విసిరి రెండో స్థానానికి చేరుకున్నాడు. ఆరో ప్రయత్నంలో ఫౌల్ కావడంతో మరోసారి మెరుగైన త్రో నమోదు చేయలేకపోయాడు. ఇరాన్‌కు చెందిన మహ్మద్ రెజా తైబీసే 20.81 మీటర్ల త్రోతో స్వర్ణ పతకాన్ని గెలుచుకున్నాడు. రెండో ప్రయత్నంలోనే ఈ దూరాన్ని నమోదు చేసిన అతడు ఆసియా క్రీడల రికార్డును కూడా బద్దలు కొట్టాడు. అయితే ఆ రికార్డు భారత అథ్లెట్ తజిందర్ సింగ్ పేరిటే ఉండటం గమనార్హం. 2018 ఆసియా క్రీడల్లో అతడు 20.75 మీటర్ల దూరం విసిరి రికార్డు నెలకొల్పాడు. ఇప్పుడు 20.81 మీటర్ల త్రోతో తైబీసే ఆ రికార్డును అధిగమించాడు. సౌదీ అరేబియాకు చెందిన మహ్మద్ టోలు 20.48 మీటర్ల అత్యుత్తమ త్రోతో కాంస్య పతకాన్ని సాధించాడు.

**త్రుటిలో చేజారిన స్వర్ణం..**

వరుసగా రెండుసార్లు స్వర్ణం సాధించి.. డిఫెండింగ్ ఛాంపియన్‌గా బరిలోకి దిగిన తజిందర్‌పై భారీ అంచనాలే ఉన్నాయి. ఈసారి కూడా స్వర్ణ పతకం సాధించి ఉంటే అథ్లెటిక్స్‌లో వరుసగా మూడు ఆసియా క్రీడల పసిడి పతకాలు సాధించిన తొలి భారతీయుడిగా తజిందర్ చరిత్ర సృష్టించేవాడు. రజతం దక్కడంతో ఆ ఘనతకు ఒక్క అడుగు దూరంలో నిలిచిపోయాడు.

## ఇదే నా చివరి ప్రపంచ కప్

### రిటైర్‌మెంట్ కన్ఫామ్ చేసిన కోహ్లీ!

భారత స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీ తన అంతర్జాతీయ కెరీర్ చివరి దశకు చేరిందనే సంకేతాలు ఇచ్చేశాడు. టెస్టు, టీ20 ఫార్మాట్లకు వీడ్కోలు పలికిన కోహ్లీ.. వన్డేల్లోనే కొనసాగుతోన్న సంగతి తెలిసిందే. దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియా వేదికలుగా జరగనున్న 2027 వన్డే ప్రపంచ కప్ తన చివరి ఐసీసీ టోర్నీ అని స్పష్టం చేశాడు. ఈసారి ఎలాగైనా కప్ కొట్టడమే తన ప్రధాన లక్ష్యమని వెల్లడించాడు. ఆదివారం వెస్టిండీస్‌తో జరగనున్న తొలి వన్డేకు ముందు కోహ్లీ ఈ కీలక వ్యాఖ్యలు చేశాడు. '2027 వన్డే ప్రపంచ కప్.. భారత్ తరపున నేను ఆడబోయే చివరి ఐసీసీ టోర్నీ ఇదే. మైదానంలో నా శక్తినంతా ధారపోసి ఆడుతా. ఎలాగైనా ఈ ప్రపంచ కప్ గెలిచి తీరాల్సిందే. అందుకోసం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉన్నా' అని కోహ్లీ వెల్లడించాడు. 2027 ప్రపంచకప్ అక్టోబర్, నవంబర్ నెలల్లో దక్షిణాఫ్రికా, జింబాబ్వే, నమీబియాలో జరగనుంది. ఇది కోహ్లీకి నాలుగో వన్డే ప్రపంచకప్ కానుంది. ఛాంపియన్స్ ట్రోఫీ–2025 తర్వాత వన్డేల్లో కోహ్లీ అద్భుతంగా రాణిస్తున్నాడు. ఇప్పటి వరకు 12 వన్డేల్లో 76 సగటుతో 760 పరుగులు చేశాడు. ఇందులో మూడు సెంచరీలు, ఐదు అర్ధసెంచరీలు ఉన్నాయి. 2025 ఆరంభం నుంచి చూస్తే 64.68 సగటుతో 1,035 పరుగులు చేశాడు. ఇక గత 10 వన్డేల్లో మూడు శతకాలు సహా ఏడు హాఫ్ సెంచరీలు బాదాడు.



చైతన్య రథం
సినిమా
ఆదివారం 27 సెప్టెంబర్ 2026 X

# అక్టోబర్ 2న 'ప్రేమనే ఊరిలో'



చందు శ్రీనివాస్, సురేష్ కొండేటి, మమత దేవేంద్ర ఎం సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'ప్రేమనే ఊరిలో'. ఈ సినిమాకి మనోజ్ కుమార్ కథ, కథనం, దర్శకత్వం వహించారు. శ్రీరామ్, రమిక శివ, తపస్విని పూనాచ, రంగాయణ రఘు తదితరులు కీలక పాత్రల్లో నటించారు. 'కేజీఎఫ్, కాంతారా' వంటి చిత్రాలకు డైలాగ్స్ అందించిన హనుమాన్ చౌదరి ఈ చిత్రానికి సంభాషణలు రాయగా ప్రముఖ గేయ రచయిత రాంబాబు గోసాల పాటలను రచించారు. సునద్ గౌతమ్ సంగీతం అందిస్తుండగా, రాజ్‌కాంత్ ఎస్.కె సినిమాటోగ్రఫీ, హర్షిత్ ప్రభు ఎడిటింగ్ బాధ్యతలు నిర్వహించారు. సెప్టెంబర్ 25న కన్నడలో విడుదలైన ఈ చిత్రానికి అనూహ్య స్పందన లభించగా గాంధీ జయంతి సందర్భంగా అక్టోబర్ 2వ తేదీన తెలుగులో విడుదల చేస్తున్నట్టు నిర్మాతలు తెలిపారు. కర్ణాటకలో హౌస్ ఫుల్ అవుతున్న ఈ ప్రేమ కథ చిత్రాన్ని తెలుగు ప్రేక్షకులు కూడా అదేవిధంగా ఆదరిస్తారని మేకర్స్ చెబుతున్నారు. ఇప్పటికే ఈ చిత్రం నుండి విడుదలైన పాటలకు, ట్రైలర్ కు మంచి స్పందన రావడంతో ఈ చిత్రం మంచి విజయం సాధిస్తుందనే ఆశాభావాన్ని వారు వ్యక్తం చేస్తున్నారు.

# 'రణబాలి'కి ట్రోలింగ్ భయం



న్యాచురల్ స్టార్ నాని నటించిన ది ప్యారడైజ్ చిత్రం భారీ అంచనాల నడుమ విడుదలై బాక్సాఫీస్ వద్ద తీవ్రస్థాయిలో నెగెటివ్ ట్రోల్స్‌ను ఎదుర్కొన్న సంగతి తెలిసిందే. ప్యారడైజ్ ఫలితం తర్వాత ఇప్పుడు అందరి దృష్టి యంగ్ సెన్సేషన్ విజయ్ దేవరకొండ నటిస్తున్న రణబాలి చిత్రంపై పడింది. గత కొన్నేళ్లుగా సరైన సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న విజయ్ దేవరకొండకు ఈ సినిమా అత్యంత కీలకంగా మారింది. పైగా రష్మిక మందన్నతో వివాహం తర్వాత వారిద్దరూ కలిసి నటిస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకులు మరియు అభిమానుల్లో ఈ ప్రాజెక్ట్‌పై ప్రత్యేకమైన ఆసక్తి నెలకొంది. టాక్సీవాలా వంటి సూపర్‌హిట్ తరువాత విజయ్ దేవరకొండ - దర్శకుడు రాహుల్ సాంకృత్యన్ కాంబినేషన్‌లో వస్తున్న చిత్రం కావడంతో రణబాలిపై టాలీవుడ్‌లో భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ సినిమా నుంచి విడుదలైన టీజర్, సాంగ్స్ ఆడియన్స్‌ను విశేషంగా ఆకట్టుకుని పాజిటివ్ వైబ్‌ను క్రియేట్ చేశాయి. అయితే అక్టోబర్ 16న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న ఈ సినిమాపై ప్యారడైజ్ ప్రభావం పడుతుందేమోనన్న ఆందోళన అభిమానుల్లో కనిపిస్తోంది. ఒకవేళ ఏమాత్రం తేడా కొట్టి రణబాలికి కూడా మిశ్రమ స్పందన వస్తే, నానికంటే ఎక్కువ స్థాయిలో విజయ్ దేవరకొండ ట్రోలింగ్‌కు గురయ్యే ప్రమాదం ఉందనే చర్చ నెట్టింట సాగుతోంది. అయితే దర్శకుడు రాహుల్ సాంకృత్యన్‌కు కథ, కథనాలపై ప్రత్యేకమైన పట్టు ఉంది. ఆయన గతంలో తీసిన టాక్సీవాలా, శ్యామ్ సింగరాయ్ చిత్రాలే దీనికి నిదర్శనం. వైవిధ్యమైన కాన్సెప్ట్‌లతో విమర్శకుల ప్రశంసలు అందుకోవడమే కాకుండా, బాక్సాఫీస్ వద్ద విజయాలు సాధించడంలో రాహుల్ ముందే ఉంటాడు. టీజర్‌కు వచ్చిన అద్భుతమైన స్పందన చూస్తుంటే, కథనం విషయంలో రాహుల్ మరోసారి మేజిక్ చేయడం ఖాయమని సినీ విశ్లేషకులు భావిస్తున్నారు. ప్యారడైజ్ ఇచ్చిన షాక్ నుంచి టాలీవుడ్ కోలుకోవాలంటే రణబాలి హిట్ కొట్టడం చాలా అవసరంగా మారింది. పెళ్లి తర్వాత రష్మిక లక్కీ హ్యాండ్, రాహుల్ సాంకృత్యన్ విజన్, విజయ్ దేవరకొండ ఇంటెన్స్ పెర్ఫార్మెన్స్ కలిసి రణబాలిని ఎలాంటి విజయ తీరాలకు చేరుస్తాయో చూడాలి. మాస్ హీరో ఇమేజ్ కోసం విజయ్ కూడా నానిలా రక్తపాతాన్ని మాత్రమే ఎంచుకున్నాడా.. లేక కథతో మెప్పిస్తాడా అనేది చూడాలి.



# సిగ్మాలో కేథరిన్ ఐటమ్ సాంగ్!

బెల్లంకొండ సాయి శ్రీనివాస్ 'జయ జానకీ నాయక'లో ఐటమ్ సాంగ్‌లో నర్తించిన కేథరిన్ థ్రెసా ఇప్పుడు మరోసారి ఐటమ్ గర్ల్ అవతారమెత్తింది. తమిళనాడు ముఖ్యమంత్రి విజయ్ తనయుడు జేసన్ సంజయ్ తెరకెక్కించిన 'సిగ్మా' సినిమాలో కేథరిన్ ఐటమ్ సాంగ్‌లో నర్తించింది. సందీప్ కిషన్, ఫరియా అబ్దుల్లా జంటగా నటిస్తున్న 'సిగ్మా'లో రాజు సుందరం, సంపత్ రాజ్, శివ పండిట్, అన్బుధాసన్, యోగ్ జపీ కీలక పాత్రలు పోషిస్తున్నారు. లైకా ప్రొడక్షన్స్ పతాకంపై ఈ సినిమాను సుభాస్కరన్ నిర్మిస్తున్నారు. 'సూళ్ళూరి సులోచన.. స్వర్గాల అంచుల్ని చూపించనా...' అంటూ సాగే ఈ ఐటమ్ సాగ్‌ను కృష్ణ చైతన్య రాయగా, తమన్ స్వరపర్చా రు. శ్రుతీ రంజనీ పాడారు. కళ్యాణ్ కొరియోగ్రఫీ అందించారు. 'సిగ్మా' సినిమా తమిళ, తెలుగు భాషల్లో అక్టోబర్ 2న విడుదల కాబోతోంది.



# 'కల్కి 2898 ఏడీ' రెగ్యులర్ షూటింగ్ అప్డేట్

రెబల్ స్టార్ ప్రభాస్ హీరోగా నాగ్ అశ్విన్ తెరకెక్కించిన 'కల్కి 2898 ఏడీ' ఎంతటి సంచలనం సృష్టించిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. సైన్స్ ఫిక్షన్, మైథాలజీ, ఫ్యూచరిస్టిక్ వరల్డ్‌ను కలిపి దర్శకుడు నాగ్ అశ్విన్ సృష్టించిన కొత్త ప్రపంచం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. భారీ విజయాన్ని అందుకు న్న ఈ చిత్రానికి రెండు నేషనల్ అవార్డులు కూడా దక్కాయి. దీంతో ఇప్పుడు అందరి దృష్టి 'కల్కి' సీక్వెల్‌పైనే ఉంది. ఈ నేపథ్యంలో సీక్వెల్‌కు సంబంధించిన కీలక అప్‌డేట్ బయటకు వచ్చింది. ప్రభాస్, అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్ ప్రధాన పాత్రల్లో కొనసాగనున్న ఈ చిత్రానికి రెగ్యులర్ షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభం కానున్నట్లు మేకర్స్ తెలిపారు. ఇప్పటికి 10 శాతం చిత్రీకరణ కూడా పూర్తయిందని ఇటీవల దర్శకుడు చెప్పారు. తొలి భాగంతో పోలిస్తే సీక్వెల్‌ను మరింత భారీ స్థాయిలో తెరకెక్కించేందుకు నాగ్ అశ్విన్ ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తోంది. ప్రభాస్ పాత్ర చుట్టూ సాగే కథనం ప్రేక్షకుల్లో మరింత ఆసక్తిని పెంచేలా ఉంటుందని సినీ వర్గాల్లో చర్చ జరుగుతోంది. తొలి భాగంలో కనిపించిన ఫ్యూచరిస్టిక్ ప్రపంచాన్ని మరింత గ్రాండ్‌గా చూపించేందుకు భారీ సెట్స్, అత్యాధునిక సాంకేతికతను ఉపయోగించనున్నారని సమాచారం. ప్రభాస్‌తో పాటు అమితాబ్ బచ్చన్, కమల్‌హాసన్ కూడా కీలకమైన షెడ్యూల్స్‌లో పాల్గొననున్నారు. వచ్చే నెల నుంచి ప్రధాన నటీనటుల షూటింగ్ ప్రారంభించేలా టీమ్ ప్లాన్ చేస్తున్నట్లు తెలుస్తోంది. వరుస షెడ్యూల్స్‌తో చిత్రీకరణ కొనసాగించి.. 2027 మధ్య నాటికి మొత్తం ప్రొడక్షన్ పనులను పూర్తి చేయాలని నాగ్ అశ్విన్ లక్ష్యంగా పెట్టుకున్నట్లు సమాచారం.


# 'సంచారి' టైటిల్ వివాదం

## చంద్ర సిద్ధార్థ టైటిల్‌తో తమిళ్ డబ్బింగ్


ప్రస్తుతం టాలీవుడ్‌లో 'సంచారి' టైటిల్ చుట్టూ ఆసక్తికర వివాదం చెలరేగింది. యువ మలయాళ కథానాయకుడు నివిన్ పౌలీ, తమిళ నటుడు సూరి, తెలుగు అమ్మాయి అంజలి ప్రధాన పాత్రల్లో రూపొందిన తమిళ రొమాంటిక్ సైకలాజికల్ థ్రిల్లర్ 'యెళు కాదల్ యెళు మలై'. తెలుగులో 'సంచారి' పేరుతో డబ్ చేసి, అక్టోబర్ 1న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు. అయితే, ఆల్రెడీ తెలుగు దర్శకుడు చంద్ర సిద్ధార్థ రిజిస్టర్ చేయించిన టైటిల్‌ను ఆయన అనుమతి లేకుండా అనౌన్స్ చేయడంతో ఫిల్మోత్సవ్ బ్యానర్ ఆశ్చర్యపోయింది. ప్రస్తుతం ఈ టైటిల్ కాంట్రవర్సీ సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. మానవ సంబంధాలకు పెద్దపీట వేస్తూ తెలుగు ప్రేక్షకులకు 'ఆ నలుగురు', 'మధుమాసం', 'అందరి బంధువయా', 'ఆటగదరా శివా' వంటి భావోద్వేగభరిత సినిమాలను అందించిన విలక్షణ దర్శకుడు చంద్ర సిద్ధార్థ. ఫిల్మోత్సవ్ పతాకంపై 'సంచారి' టైటిల్‌ను కొన్ని నెలల ముందే రిజిస్టర్ చేయించుకున్నారు. తాను తీయబోయే కొత్త సినిమా కోసం ఆ టైటిల్ హక్కులు తీసుకున్నా రు. తమ బ్యానర్ రిజిస్టర్ చేయించిన టైటిల్‌ను డబ్బింగ్ సినిమా వాళ్ళు అనౌన్స్ చేయడంతో షాక్ తిన్నారు. ఈ అంశంపై ఛాంబర్ పెద్దలను ఆశ్రయించి ఫిర్యాదు చేయడానికి సిద్ధమవుతున్నారు.

**ఆసక్తి రేకెత్తిస్తున్న చంద్ర సిద్ధార్థ 'సంచారి' స్టోరీ లైన్!**

గుండెపోటుకు గురైన ఓ ఈ కామర్స్ కుబేరుడు, తనకు కొన్ని నెలల ఆయుష్షు మాత్రమే ఉందని తెలుసుకుంటాడు. దాంతో తన కుటుంబానికి దూరంగా వెళ్లి 'సంచారి' పేరుతో రాయల సీమలో అడుగు పెడతాడు. అక్కడ ఐదుగురు అపరిచితులకు సాయం చేసే క్రమంలో... వారి జీవితాల్లో ఎదురైన విషాదాలన్నీ తన సొంత సంస్థ తీసుకున్న నిర్ణయాల వల్ల ఏర్పడ్డాయని గ్రహిస్తాడు. ఆ తర్వాత ఏమైందనేది సినిమా. చంద్ర సిద్ధార్థ దర్శకత్వం వహించబోయే తమ సినిమా కథకు 'సంచారి' టైటిల్ పర్ఫెక్ట్‌గా సరిపోతుందని ఫిల్మోత్సవ్ సంస్థ చెబుతోంది. మరి ఆ టైటిల్ అనౌన్స్ చేసే ముందు తమిళ్ డబ్బింగ్ సినిమా టీమ్, ఇక్కడ ఛాంబర్ లేదా ఫిల్మ్ బాడీలను సంప్రదించిందా? లేదా? ఒకవేళ ఫిల్మ్ ఛాంబర్ జోక్యం చేసుకుని చెబితే టైటిల్ మారుతుందా? అనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.




# రెట్రో లుక్‌లో సెగలు రేపుతోన్న ఆలియా



బాలీవుడ్ లెజెండరీ డైరెక్టర్ సంజయ్ లీలా భన్సాలీ దర్శకత్వంలో తెరకెక్కుతోన్న మోస్ట్ అవైటెడ్ భారీ ప్రాజెక్ట్ 'లవ్ అండ్ వార్'. రణబీర్ కపూర్, ఆలియా భట్, విక్కీ కౌశల్ ప్రధాన పాత్రల్లో నటిస్తోన్న ఈ పాన్ ఇండియా చిత్రంపై దేశవ్యాప్తంగా భారీ అంచనాలు నెలకొన్నాయి. నిన్నటికి నిన్న రణబీర్ కపూర్ ఇంటెన్స్ వింటేజ్ లుక్‌ను విడుదల చేసి సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించిన మేకర్స్, తాజాగా కథానాయిక ఆలియా భట్ ఫస్ట్ లుక్ పోస్టర్‌ను అధికారికంగా విడుదల చేశారు. తన గత పీరియాడిక్ చిత్రాలకు భిన్నంగా, భన్సాలీ ఈ సినిమాలో ఆవిష్కరిస్తోన్న సరికొత్త ప్రపంచాన్ని ప్రతిబింబించేలా ఈ లుక్ రూపుదిద్దుకుంది. తాజాగా విడుదలైన ఈ పోస్టర్‌లో ఆలియా భట్ మునుపెన్నడూ చూడని గ్లామరస్, బోల్డ్ అవతార్‌లో దర్శనమి చ్చింది. రెడ్ కలర్ థై-హై స్లిట్ స్కర్ట్, ప్రత్యేకమైన క్యాబరే స్టైల్ హెడ్‌పీస్ ధరించి, కుర్చీలో కూర్చుని ఉన్న ఆలియా లుక్ అభిమా నులను ఆకట్టుకుంటోంది. ఆమె ఆహార్యం, చూపులు, స్టైలింగ్ అంతా 1960-70ల నాటి క్లాసిక్ రెట్రో మూడ్‌ను గుర్తుచేస్తున్నాయి. "ఆగ్ భీ.. దిలోంకీ జాన్ భీ" అంటూ మేకర్స్ క్యాప్షన్ జోడించి విడుదల చేసిన ఈ పోస్టర్ నెట్టింట క్షణాల్లో వైరల్‌గా మారింది. 'గంగూబాయి కతియావాడి'తో జాతీయ ఉత్తమ నటి అవార్డును అందుకున్న ఆలియా, భన్సాలీతో కలిసి చేస్తున్న ఈ రెండో ప్రాజెక్ట్‌లో పూర్తిగా డిఫరెంట్ షేడ్‌తో కనిపించనుందని ఈ పోస్టర్ స్పష్టం చేస్తోంది.

ఈ చిత్రంలో రణబీర్ కపూర్, విక్కీ కౌశల్ ఇద్దరూ ఇండియన్ ఎయిర్‌ఫోర్స్ అధికారుల పాత్రల్లో కనిపించనున్నట్లు వార్తలు వస్తుండగా, యుద్ధం నేపథ్యం నడుమ సాగే ఒక గాఢమైన ప్రేమ త్రికోణపు కథాంశంతో ఈ సినిమా తెరకెక్కుతోంది. భన్సాలీ మార్క్ గ్రాండ్‌నెస్, భారీ బడ్జెట్‌తో నిర్మితమవుతున్న 'లవ్ అండ్ వార్' చిత్రాన్ని 2027 జనవరి 21న హిందీతో పాటు తెలుగు, తమిళ భాషల్లో ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేయనున్నారు. స్టార్ తారాగణం, భన్సాలీ టేకింగ్ కలగలిసిన ఈ సినిమా వెండితెరపై సరికొత్త విజువల్ వండర్‌గా నిలుస్తుందని మేకర్స్ ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.